

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో రాహుల్‌ను కలిసిన సీఎం రేవంత్ బృందం


# మెట్రో ఈవినింగ్స్

ఎడిటర్ : దేవరకొండ కాళిదాస్

రూ.6/-

Estd : 1998, RNI No.68319/98

గోల్కొండ TV

ఆదివారం,
హైదరాబాద్
నవంబర్ 16 2025
పేజీలు : 8+4
సంపుటి: 28,సంచిక:142

Published from Hyderabad http://epaper.metroevenings.com Metro Evenings Telugu Daily

ఆదివారం, తేది:16-11-2025 శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,కార్తీక మాసం,దక్షిణాయణం-శరదృతువు,శుక్లపక్షం,ద్వాదశి,హస్త, ఉత్తర, ప.10-33 మొ 12-15వ


# 17న స్థానిక నిర్ణయం

## పార్టీ పరంగానే రిజర్వేషన్లు క్యాబినెట్‌లో చర్చించే అవకాశాలు



హైదరాబాద్ (మెట్రో న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఈనెల 17న జరగునన్న తెలంగాణ కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ఒకవైపు కోర్టు ఆదేశాలు... మరోవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విక్టరీ... వెరసి లోకల్ బాడీ ఎలక్షన్లకు వెళ్లాలనే రేవంత్ రెడ్డి సర్కారు భావిస్తున్నట్టుగా విశ్వసనీయంగా తెలుస్తోంది.

సోమవారం జరగబోయే మంత్రి మండలి సమావేశంలో ఇదే ప్రధాన ఎజెండాగా ఉండనుంది. కోర్టు అభ్యంతరాలను దృష్టిలో పెట్టుకొని... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో ఎలా ముందుకెళ్లాలనే దానిపై కేబినెట్‌లో క్షుణ్ణంగా చర్చించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఎప్పుడు నిర్వహించేది ఈనెల 24వ తేదీలోపు చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించడం తెల్సిందే.

జూబ్లీ హిల్స్ బైపోల్ ఫలితం సహజంగానే కాంగ్రెస్ నాయకుల్లో, పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని కలిగించింది. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానంలో ఘన విజయం సాధించడంతో... గులాబీ పార్టీ కుదేలైపోయిందని... ఇదే అదనుగా స్థానిక సమరానికి శంఖారావం పూరించాల్సిందేనని ప్రజాప్రతినిధులు, మంత్రులు భావిస్తున్నారు. సీఎం, డిప్యూటీ సీఎం కూడా పార్టీకి అనుకూలమైన వాతావరణం కనిపిస్తోందన్న భావనతో ఉన్నారు. మొదట సర్పంచ్ ఎన్నికలు పూర్తిచేసుకొని... తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జిల్లా పరిషత్ ఎన్నికలకు ముహూర్తం ఫిక్స్ చేయాలని సూచిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా స్థానిక సమరానికి సుముఖంగానే ఉండటంతో... ఈ కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకుంటారని సమాచారం.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు తమకెలాంటి అభ్యంతరాలు లేవని హైకోర్టు ఇదివరకే స్పష్టం చేసింది. కేవలం 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన జీఓ9 పైనే స్టే విధించామని పేర్కొంది. ఈ నేపథ్యంలో బీసీలకు పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల ఖరారు కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాలుగానే మారింది.

# హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

## దర్యాప్తు చేపట్టిన సైబర్ క్రైమ్ పోలీసులు



హైదరాబాద్ (మెట్రో న్యూస్): తెలంగాణ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురవడం తీవ్ర కలకలం రేపింది. కొందరు వినియోగదారులు ఆర్డర్ కాపీలు, కేసుల వివరాల కోసం సైట్‌ను యాక్సెస్ చేయగా, అది అకస్మాత్తుగా ఆగిపోయింది. ఆ వెంటనే హైకోర్టు వెబ్‌సైట్ స్థానంలో ఓ బెట్టింగ్ సైట్ ప్రత్యక్షమవడంతో సిబ్బంది, న్యాయవాదులు షాక్‌కు గురయ్యారు.విషయాన్ని గుర్తించిన వెంటనే హైకోర్టు రిజిస్ట్రార్ సిబ్బంది హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ హ్యాకింగ్ వెనుక ఎవరున్నారు? హ్యాకర్లు సర్వర్‌లోకి ఎలా యాక్సెస్ సంపాదించారు? సర్వర్ భద్రతలో ఏమైనా లోపాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## రాహుల్, ఖర్గేలను కలిసిన సీఎం రేవంత్, నవీన్‌యాదవ్

హైదరాబాద్ (మెట్రో న్యూస్): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఢిల్లీ వెళ్ళిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ హీరో నవీన్ యాదవ్‌ను రాహుల్ గాంధీకి పరిచయం చేశారు. అనంతరం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కూడా ముఖ్యమంత్రి బృందం కలుసుకుంది. జూబ్లీ హిల్స్ కొత్త ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలు అభినందించారు.



# 200కోట్లతో గెలిచారు

హైదరాబాద్ (మెట్రో న్యూస్):జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో అధికార దుర్వినియోగం, రాజకీయ కూటములే కాంగ్రెస్ గెలుపుకు కారణం అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఆరోపించారు. శనివారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఘన విజయంగా చూపించుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం మాత్రమే అన్నారు. ఉప ఎన్నికల్లో అధికార పార్టీ గెలవడం సర్వసాధారణం, దీన్ని ప్రజల ఆమోదంగా చెప్పుకోవడం అవివేకమన్నారు. ఈ ఉప ఎన్నిక రేవంత్ రెడ్డికి జీవన్మరణ సమస్యగా మారడంతో, సీఎంతో మొదలుకొని 15 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కార్యకర్తలు, పోలీస్ వ్యవస్థ, డీజీపీ వరకు మొత్తం యంత్రాంగాన్ని మోహరించారన్నారు.

# కేసీఆర్ ముందు అందరూ బచ్చాలే

## హరీశ్ రావు మోసాలు ఆపాలి రామన్న జనంలో తిరగాలి



మెదక్ (మెట్రో న్యూస్): జనంబాట పేరిట తెలంగాణలోని జిల్లాలలో పర్యటిస్తున్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత... పార్టీ కీలక నాయకులపై మరోసారి ఫైర్ అయ్యారు. కేసీఆర్ కళ్లకు గంతలు కట్టి... పార్టీని అధోగతి పాలు చేశారని మండిపడ్డారు. మాజీ మంత్రి హరీశ్‌రావు పార్టీని మోసం చేయడం ఇకనైనా మానాలని అన్నారు. తన అన్న కేటీ రామారావు సోషల్ మీడియాను వదిలిపెట్టి... జనంలోకి రావాలన్నారు. జనంబాటలో భాగంగా మెదక్ జిల్లాలో పర్యటిస్తున్న కవిత... శనివారం ప్రెస్‌మీట్‌లో



# గెలుపోటములు సహజం

## మాగంటి సునీత కుటుంబానికి ధైర్యం చెప్పిన కేటీఆర్

హైదరాబాద్ (మెట్రో న్యూస్): రాజకీయాల్లో గెలుపోటములు సహజమని జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కుటుంబ సభ్యులకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందన్నారు. మాగంటి సునీత గోపీనాథ్ నివాసానికి వెళ్లిన కేటీఆర్.. వారి కుటుంబ సభ్యులను కలిశారు.

# లొంగిపోయిన కీలక నేత ఆజాద్?



ములుగు (మెట్రోన్యూస్): మావోయిస్టు పార్టీకి తెలంగాణలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ కీలక నేత, భద్రాద్రి కొత్తగూడెం ఏరియా కమిటీ కార్యదర్శి ఆజాద్ అలియాస్ సాంబయ్య పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆయనతో పాటు మరికొంతమంది కేడర్ కూడా జనజీవన స్రవంతిలో కలిసినట్లు సమాచారం. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మావోయిస్టులకు ఓ పిలుపునిచ్చారు. చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పౌర సమాజంలో కలిసిపోవాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలోనే ఆజాద్ లొంగుబాటు నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ విషయాన్ని పోలీసులు ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు.ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన సాంబయ్య, 1995లో అజ్ఞాతంలోకి వెళ్లారు. గతంలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కూడా పనిచేశారు.




## రాహుల్ ప్రత్యర్థిగా ఉంటే

# మోదీ అజేయుడు



ఢిల్లీ (మెట్రోన్యూస్): ఈ దశాబ్దం మోదీదే అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తరచూ చెబుతున్నారు. ఏ ఉద్దేశంతో ఆయన అలా అంటున్నారో కానీ ఈ దశాబ్దంలో మోదీని ఏ విషయంలోనూ ఓడించేవారే కనిపించడం లేదు. బీహార్ ఎన్నికలే తాజా ఉదాహరణ. సాధారణంగా ఓ ప్రభుత్వం పదేళ్లు ఉంటే ప్రజలు అసంతృప్తితో తర్వాత ఎన్నికల్లో అడ్రస్ లేకుండా ఓడించేంత అసంతృప్తి పెంచుకుంటున్నారు. కానీ మోదీ విషయంలో.. బీజేపీ విషయంలో అలాంటిదేమీ ఉండటం లేదు. రాష్ట్రాల్లో కేంద్రంలో నిరాటంకంగా బీజేపీ పాలిత ప్రభుత్వాలు ఏర్పడుతూనే ఉన్నాయి. అలా సాధ్యం కాని చోట మిత్రపక్షాలతో కలిసిపోయి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆయన వ్యూహాల ముందు ఎవరూ నిలబడలేకపోతున్నారు. మోదీ ప్రధానమంత్రి అభ్యర్థిగా దేశ ప్రజల ముందు ప్రొజెక్ట్ అయ్యే నాటికి కాంగ్రెస్ నాయకత్వం నిర్వీర్యం అయిపోయింది. మన్మోహన్ సింగ్ పదేళు ప్రధానిగా ఉన్నా ఆయనను కాంగ్రెస్ ను బలపరచలేదు.

# పేలుడు కుట్ర కాదు

ఢిల్లీ (మెట్రోన్యూస్): జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన భారీ పేలుడుతీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘోర దుర్ఘటనలో ఇప్పటి వరకు తొమ్మిది మంది మరణించగా.. 29 మంది గాయపడ్డారు. భారీ పేలుడు కారణంగా ఈ ఘటన వెనుక ఉగ్ర కుట్ర ఉండవచ్చు అనే ఊహాగానాలు వ్యాపించాయి. అయితే ఈ ఊహాగానాలను జమ్మూ కాశ్మీర్ డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) నలిన్ ప్రభావత్ పూర్తిగా తోసిపుచ్చారు. డీజీపీ నలిన్ ప్రభావత్ మీడియాతో మాట్లాడుతూ.. "ఈ పేలుడు ఉగ్రవాదులు చేసిన దాడి కాదు. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగింది" అని స్పష్టం చేశారు.

మెట్రో ఈవినింగ్స్
హైదరాబాద్,
ఆదివారం,
నవంబర్ 16, 2025



# జమ్మూ కాశ్మీర్‌లో భారీ పేలుడు..

## 7గురు మృతి, 20మందికిపైగా తీవ్ర గాయాలు

ఢిల్లీ (మెట్రోన్యూస్): : జమ్మూ కాశ్మీర్‌లోని నౌగాం పోలీస్ స్టేషన్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందగా, 20మందికిపైగా మంది గాయపడ్డారు. ఇటీవల ఫరీదాబాద్‌లో పట్టుకున్న పేలుడు పదార్థాల నుంచి నమూనాలు సేకరిస్తున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. స్టేషన్ వద్ద మంటలు చెలరేగి, సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.జమ్మూ కాశ్మీర్‌లో పేలుడు కలకలం రేపింది. నౌగాం పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం రాత్రి 11.22 గంటలకు భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు చనిపోగా.. 20మందికి పైగా గాయపడ్డారు. చనిపోయినవారిలో పోలీసులతో పాటుగా ఫోరెన్సిక్ సిబ్బంది ఉన్నారని చెబుతున్నారు. ఇటీవల ఫరీదాబాద్‌లో పట్టుకున్న పేలుడు పదార్థాల నుంచి నమూనాలు సేకరిస్తున్న సమయంలో ఈ పేలుడు జరిగిందని తెలుస్తోంది. ఈ భారీ పేలుడుతో స్టేషన్ వద్ద మంటలు చెలరేగి, దట్టమైన పొగ ఆ చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించింది. వెంటనే ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రెస్క్యూ సిబ్బంది బయటకు తీసేందుకు సహాయక చర్యలు చేపట్టారు. పేలుడు ధాటికి దాదాపు 300 మీటర్ల దూరంలో శరీర భాగాలు పడ్డాయంటే పేలుడు తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ పేలుడు దెబ్బకు పోలీస్ స్టేషన్ పార్కింగ్‌లో ఉన్న వాహనాలకు కూడా ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి.ఈ పేలుడు వల్ల పోలీస్ స్టేషన్ భవనం ధ్వంసమైంది. పేలుడు జరిగిన ప్రాంతం నుంచి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. చనిపోయిన వారిని ఇంకా గుర్తించలేదని, వారిని శ్రీనగర్‌లోని పోలీస్ కంట్రోల్ రూమ్‌కు తరలించామని చెప్పారు. ఈ ఘటనలో 24 మంది పోలీసులు, ముగ్గురు పౌరులు శ్రీనగర్‌లోని వివిధ పోలీస్ స్టేషన్లలో చికిత్స పొందుతున్నారని అధికారులు వెల్లడించారు. చిన్న చిన్న పేలుళ్లు వరుసగా సంభవించడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడిందని అధికారులు పేర్కొన్నారు. పేలుడుకు గల కారణాలపై అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. జమ్మూ కాశ్మీర్ పోలీసులు ఈ పేలుడు ఘటనపై అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

# వైభవంగా ప్రజాపాలన ద్వితీయ వార్షికోత్సవం

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ అధికారులతో సీఎం సమీక్ష

హైదరాబాద్ (మెట్రో న్యూస్): ప్రజాపాలన ప్రభుత్వం కొలువుదీరి రెండో సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ద్వితీయ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. శుక్రవారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష జరిపారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వానికి రెండేళ్లు నిండిన సందర్భంగా%‌%డిసెంబర్ 8, 9 తేదీలలో హైదరాబాద్ నగరంలో రెండు రోజులపాటు నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై చర్చించారు.
డిసెంబర్ 9న తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించుకోబోతున్నట్టు చెప్పారు. తెలంగాణ భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ రూపొందించుకోబోతున్నాం అన్నారు. పాలసీ ఆధారంగానే భవిష్యత్ నిర్ణయాలను తీసుకునేందుకు వీలుంటుందని, పాలసీ డాక్యుమెంట్‌తో పెట్టుబడిదారులకు ఒక స్పష్టత వస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ నెలాఖరులోగా శాఖల వారీగా పాలసీ డాక్యుమెంట్ సిద్ధం చేయాలని, గ్లోబల్ సమ్మిట్ కు వివిధ దేశాల ప్రతినిధులను ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు.



# ఉగ్ర లింకు..నలుగురు డాక్టర్ల రిజిస్ట్రేషన్ రద్దు

ఢిల్లీ (మెట్రోన్యూస్): ఎర్రకోట సమీపంలో సూసైడ్ బాంబింగ్ నిందితుడు డాక్టర్ ఉమర్-ఉన్-నబీ అలియాస్ ఉమర్ మహ్మద్‌కు చెందిన పుల్వామాలోని అతని ఇంటిని భద్రతా బలగాలు బాంబులతో పేల్చేశాయి. ఇదే కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకున్నది. ఉగ్రవాద మాడ్యూల్‌తో సంబంధం ఉన్న నలుగురు డాక్టర్లపై నేషనల్ మెడికల్ కౌన్సిల్ చర్యలు తీసుకున్నది. వారి రిజిస్ట్రేషన్లను రద్దు చేసింది. దేశంలో ఎక్కడా వైద్య వృత్తిని నిర్వహించకుండా ఎన్‌ఎంసీ నిషేధం విధించింది. ఉగ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం కింద ఎఫ్ఐఆర్‌లు నమోదవడం, జమ్ముకశ్మీర్ పోలీసుల నుంచి అందిన సమాచారం, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సమర్పించిన నివేదికలను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నది.
డాక్టర్ ముజాఫర్ అహ్మద్, డాక్టర్ అదీల్ అహ్మద్ రాదర్, డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ షాహీన్ సయీద్‌ల ఇండియన్ మెడికల్ రిజిస్ట్రీ నేషనల్ మెడికల్ రిజిస్ట్రీ లోని రిజిస్ట్రేషన్‌ను వచ్చేలా రద్దు చేసినట్లు ప్రకటించింది. ఇది వెంటనే అమలులోకి వస్తుందని తెలిపింది. వీరికి ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడుతో సంబంధం కలిగి ఉన్నట్లు ఎన్‌ఎంసీ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో ఎన్‌ఎంసీ ఆదేశాల మేరకు ఆయా రాష్ట్రాల మెడికల్ కౌన్సిళ్లు ఈ నలుగురు డాక్టర్ల పేర్లను ఇండియన్, నేషనల్ మెడికల్ రిజిస్టర్లను తొలగించాయి.



# సొంత రాష్ట్రంలో పారని పీకే పాచికలు



## ప్రభావం చూపించని ప్రశాంత్ కిషోర్ ఖాతా తెరవడానికి అష్టకష్టాలు

బీహార్ (మెట్రోన్యూస్): బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఎదురులేకుండా నిలిచింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తారుమారు చేస్తూ విజయ ఢంకా మోగించింది. ప్రతిపక్షాల ఎత్తులను చిత్తు చేసింది. ఎన్నికల ముందు నుంచే ఎన్డీఏ, మహాకూటమి మధ్య హోరాహోరీ పోటీ ఉంటుందని అందరూ భావించారు. అయితే ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలో జన్‌సురాజ్ పార్టీ కూడా బిహార్ ఎన్నికల్లో గణనీయమైన మార్పుకు కారణం అవుతుందని అంచనాలు వెలవడ్డాయి. అయితే తాజాగా వెల్లడైన ఫలితాల్లో.. ఈ అంచనాల తారుమారు అయ్యాయి. జన్‌సురాజ్ పార్టీ ఖాతా తెరవడానికే అష్టకష్టాలు పడింది.

# బిహార్‌లో ఎన్నికల్లో ఓవైసీ హవా..

హైదరాబాద్ (మెట్రోన్యూస్): బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అద్భుత విజయం సాధించింది. అయితే ఎంఐఎం పార్టీ ఐదు సీట్లు గెలిచి సత్తా చాటింది. ముస్లింలు అధికంగా ఉన్న సీమాంచల్ ప్రాంతంలో ఎంఐఎం ప్రభావం చూపించింది. 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన సీట్లనే.. ఇప్పుడు కూడా గెలిచింది. దీంతో తమ కంచుకోటలను కాపాడుకున్నట్లు అయింది. కాగా, కాంగ్రెస్ కంటే మెరుగైన ప్రదర్శనతో రాజకీయ వర్గాల్లో ఎంఐఎం చర్చనీయాంశమైంది. ఎన్నికల ఫలితాలపై తీర్పు స్పందించిన అసదుద్దీన్ ఓవైసీ.. బీహార్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సీమాంచల్ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.

# జూబ్లీహిల్స్ బైపోల్‌లో 'కారు' బేజారు..

## ఓటమికి 8 ముఖ్య కారణాలు..!?

హైదరాబాద్ (మెట్రోన్యూస్): హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. బీఆర్ఎస్ అభ్యర్థిపై 24 వేలకు పైగా ఓట్లతో నవీన్ యాదవ్ గెలుపొందారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు ఫలించగా.. బీఆర్ఎస్ పార్టీ అంతర్గత వైఫల్యాలు, కేసీఆర్ ప్రచారానికి దూరంగా ఉండటం, అభ్యర్థికి సంబంధించిన వివాదాలు ఓటమికి కారణమయ్యాయి. బీఆర్ఎస్ ఓటమికి ముఖ్య కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..
హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. హస్తం పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్ .. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24 వేలకు పైగా ఓట్లతో విజయం సాధించారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మంగా తీసుకొని వ్యూహాలు రచించి సక్సెస్ అయ్యారు. అయితే ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన బీఆర్ఎస్ పార్టీకి దెబ్బ దెబ్బ మీద పడుతోంది. 2024 కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లోనూ ఆ పార్టీ పరాజయం పాలు కాగా.. ములిగే నక్కమీద తాటిపండు చందంగా తాజా ఎన్నికల్లోనూ గులాబీ పార్టీ కారుకు పంక్చరైంది.
బీఆర్ఎస్ ఓటమికి కారణాలు ఇవేనా..?
అయితే బీఆర్ఎస్ పార్టీ చేజేతుల జూబ్లీహిల్స్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఎదురైన పరాజయం కేవలం ఒక స్థానం కోల్పోవడం మాత్రమే కాదని.. అంతకుమించి పార్టీ అంతర్గత, వ్యూహాత్మక వైఫల్యాలను ఎత్తిచూపిందని చెబుతున్నారు. ఆ పార్టీ వ్యూహాలు రచించటంలో పూర్తిగా ఫెయిల్ అయిందని అందుకే ఘోర పరాభవాన్ని చవి చూడాల్సి వచ్చిందని అంటున్నారు.ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ రేవంత్ ఈ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. స్వయంగా రోడ్ షోలు, ప్రెస్ మీట్లు, మీట్ ది ప్రెస్ వంటి కార్యక్రమాలను నిర్వహించి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. సర్వే ఫలితాల ఆధారంగా ఎప్పటికప్పుడు వ్యూహాలను మార్చారు. కానీ బీఆర్ఎస్ ప్రచారంలో వెనకబడిందనే చెప్పాలి. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జనంలోకి రాకపోవడం పార్టీకి తీవ్ర వ్యతిరేకతను తెచ్చిపెట్టింది. ఆయన పూర్తిగా ఫాంహౌస్‌కే పరిమితం కావటం మైనస్ అయింది.
బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు సానుభూతి ఓట్లు సాధించాలని పార్టీ భావించినా.. మాగంటి గోపీనాథ్ మొదటి భార్య, మాగంటి తల్లి జోక్యం వల్ల ఆ ఓట్లు పడలేదు. మాగంటి సునీతది లీగల్ పెళ్లి కాదనే అంశం, వారసత్వ గొడవలు, కేటీఆర్, సునీతలే తన కొడుకు మరణానికి విలన్లు అని మాగంటి తల్లి ముద్ర వేయడం వంటి అంశాలు సానుభూతి ఓటును బీఆర్ఎస్ పార్టీకి దూరం చేశాయి.కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను 'రౌడీ' అని పదే పదే ప్రచారం చేయటం కూడా ఆ పార్టీకి మైనస్ అయింది. జూబ్లీహిల్స్ ప్రాంతంలో నవీన్ యాదవ్ ఓ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి గత కొన్నేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. అలాంటి నవీన్ యాదవ్‌పై రౌడీ ముద్ర వేయటం బుమారాంగ్ అయింది. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీలోకి రౌడీ షీటర్‌గా పేరున్న ఒక మైనారిటీ నాయకుడిని చేర్చుకోవడం వల్ల ఆ ప్రచారానికి విలువ లేకుండా పోయింది.గతంలో బీఆర్ఎస్‌కు ఎంఐఎం పార్టీ మద్దతు ఉండేది. ఈ ఉపఎన్నికలో ఆ పార్టీ పోటీ చేయకపోవడం కాంగ్రెస్‌కు లాభించింది. మైనారిటీ ఓట్లు కాంగ్రెస్ వైపు ఏకపక్షంగా మళ్లడానికి మజ్లిస్ వైఖరి పరోక్షంగా దోహదపడింది. దానికి తోడు సరైన సమయంలో అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వటంతో మైనార్టీ ఓట్లు హస్తం పార్టీ వైపు మళ్లాయి.ట్రబుల్ షూటర్‌గా పేరున్న హరీష్ రావు కీలక సమయంలో ప్రచారానికి దూరమయ్యాడు. ప్రచారం పీక్స్‌లో ఉన్న సమయంలో తన తండ్రి చనిపోవటం వల్ల కొన్నిరోజులు ఇంట్లోనే ఉండాల్సి వచ్చింది. కేసీఆర్ రాకపోవడం, కవిత లేకపోవడం, హరీష్ రావు పూర్తి స్థాయిలో అందుబాటులో లేకపోవడంతో కేటీఆర్ ఒక్కడిపైనే ప్రచార భారం పడింది.




# బీజేపీ, జేడీయూ కంటే టాప్‌లో ఆర్జేడీ.



బీహార్ (మెట్రోన్యూస్): బిహార్‌లో అత్యధిక సీట్లు సాధించి ఎన్డీఏ కూటమి అధికారాన్ని నిలబెట్టుకుంది. అయితే బిహార్ ఎన్నికల్లో ప్రతిపక్ష ఆర్జేడీ పార్టీకి అత్యధికంగా ఓట్ల శాతం దక్కింది. బీజేపీ, జేడీయూ పార్టీల కంటే.. ఆర్జేడీకే ఎక్కువ ఓట్లు పడటం గమనార్హం. తేజస్వీ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ.. గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లను సాధించుకున్నప్పటికీ.. సీట్లు మాత్రం భారీగా కోల్పోయింది. దీంతో ఇది 2010 తర్వాత ఆ పార్టీకి అత్యంత దారుణమైన ఓటమిగా నిలిచింది. మహాఘట్‌బంధన్‌లోని కాంగ్రెస్, వామపక్షాల ఓటింగ్ శాతం కూడా దారుణంగా పడిపోవడంతో.. ఈ కూటమికి 2010 నాటి ఫలితాలే రిపీట్ అయినట్లు స్పష్టమవుతోంది.
బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆసక్తికరమైన, విచిత్రమైన లెక్కలు వెలువరిస్తున్నాయి. బీజేపీ, జేడీయూ నేతృత్వంలోని అధికార ఎన్డీఏ కూటమి.. రికార్డు స్థాయిలో 200కు పైగా సీట్లు సాధించి.. ఘన విజయంతో తిరిగి అధికారాన్ని చేజిక్కించుకుంది. అదే సమయంలో బిహార్‌లో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన.. రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) పార్టీ మాత్రం గతంతో పోల్చితే.. సీట్ల సంఖ్యలో భారీగా నష్టపోయింది. అయినప్పటికీ.. రాష్ట్రంలోనే గెలిచిన బీజేపీ, జేడీయూ కంటే అత్యధికంగా ఓట్ల శాతాన్ని నమోదు చేసిన పార్టీగా రికార్డుల్లోకి ఎక్కింది. దీంతో ఓట్ల శాతం వచ్చినా.. అవి సీట్లు గెలుచుకునేంత స్థాయిలో రాకపోవడంతో.. ఆ పార్టీ చీఫ్ తేజస్వీ యాదవ్‌కు బిగ్ షాక్ తగిలినట్లయింది.

# నవీన్ మెజార్టీ@24,729

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్

# విజయదుందుభి

- బీఆర్ఎస్‌కు షాకిచ్చిన ఓటర్లు
- డిపాజిట్ కోసం బీజేపీ పాట్లు



హైదరాబాద్ (మెట్రో న్యూస్): జూబ్లీ హిల్స్ కాంగ్రెస్ పార్టీ హస్తగతమైంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ... ఈ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గ్రాండ్ విక్టరీ సాధించారు. మొత్తం 10 రౌండ్లలోనూ ఆధిక్యత చాటి ... 25 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. బీఆర్ఎస్ సిట్టింగ్ సీటును కోల్పోగా... బీజేపీ ఊహించినట్టుగానే డిపాజిట్ కోసం ఆపసోపాలు పడింది. కమలం పార్టీ అభ్యర్థి లంకెల దీపక్ రెడ్డి కౌంటింగ్ కేంద్రం నుంచి మధ్యలోనే లేచి వెళ్లిపోయారు. అధికార పక్షం అభ్యర్థి గెలిస్తేనే నియోజకవర్గం అభివృద్ధి సాధిస్తుందన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మంత్రుల ప్రచారానికి జూబ్లీ ప్రజలు జైకొట్టారు. ఓటు అడిగేందుకు కూడా ఇష్టపడని కేసీఆర్ పార్టీని ఓటర్లు తిరస్కరించారు.

కౌంటింగ్ కేంద్రమైన యూసుఫ్‌గూడ ఇండోర్ స్టేడియంలో... మొదట పోస్టల్ బ్యాలెట్లను లెక్కించారు. అందులోనూ కాంగ్రెస్‌కు స్వల్ప ఆధిక్యత లభించింది. పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్‌కు 39, బీఆర్ఎస్‌కు 36, బీజేపీకి 10 ఓట్లు పోలయ్యాయి. తొలి రౌండ్ పోలైన ఓట్ల సరళి చూశాక... బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు ఉంటుందన్న అభిప్రాయం నెలకొంది. నవీన్‌కు 8911 ఓట్లు, సునీతకు 8864 ఓట్లు వచ్చాయి. అంటే కేవలం 47 ఓట్ల లీడ్ రావడం గమనార్హం. అయితే రెండో రౌండ్లో నవీన్ యాదవ్‌కు వెయ్యి ఓట్ల లీడ్ వచ్చింది. ఆ తర్వాత నవీన్ వెనుదిరిగి చూడలేదు. మూడో రౌండ్ తర్వాత లీడ్ అయిదు వేలు... అయిదో రౌండ్ తర్వాత 10 వేలు దాటడంతో... బీఆర్ఎస్ ఆశలు అడుగంటాయి. నవీన్ లీడ్ ఎంత సాధిస్తారన్న దానిపైనే చర్చ జరిగింది. ఓటింగ్ సరళిని బట్టి... మైనారిటీలు, బీసీలు, కమ్మ సామాజిక వర్గం ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారని విశ్లేషణలు వస్తున్నాయి.

## కాంగ్రెస్ తెలంగాణ లో పది ఏళ్ళు అధికారం పక్కా: చన గాని దయాకర్

హైదరాబాద్ (మెట్రో న్యూస్): తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారం పక్కా పదేళ్లని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్ తెలిపారు.శనివారం గాంధీ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.జూబ్లీ హిల్స్ గెలుపు ప్రజా పాలన కు 5 స్టార్ రేటింగ్ లాంటిదని రానున్న రోజుల్లో యువతకు అధిష్టానం పెద్దపీట వేస్తుందని అన్నారు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పట్ల నమ్మకం పెరిగిందనికాంగ్రెస్ పాలన తెలంగాణ ప్రజలకు నచ్చిందని ఆయన పేర్కొన్నారు.గద్దర్, అందెశ్రీ లాంటి త్యాగాలను ప్రజా ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు.75 ఏళ్ల రాష్ట్రంలో ఉద్యమ కారుల పాడే మోసిన సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర లో ఉంటారని అన్నారు.%ఖు=% డ్రామా కానీ రికార్డింగ్ , డీజే ప్రచారంను జూబ్లీహిల్స్ ప్రజలు చెంప చెల్లుమనిపించారని తెలిపారు.%దీ=ా% నేతలు ఆహంకార పూరిత మాటలు బంద్ చేయాలన్నారుస్థానిక సంస్థల ఎన్నికల్లో, కానీ రానున్న ఎన్నికల్లో ఇవే పలితాలు పునరావృతం అవుతాయని దయాకర్ తెలిపారు. బీహార్ ఎన్నికలకు, తెలంగాణ లో జరిగిన ఎన్నికలకు చాలా తేడా ఉందన్నారు బీజేపీ పార్టీ తెలంగాణ లో 100 ఏండ్లు అయినా డిపాజిట్ రాని పార్టీ గానే ఉంటదన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విజన్ ప్రజలకు అర్థం అయిందని జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక పలితాలతో బస్తీ ప్రజలకు అభివృద్ధి తో విముక్తి ఉ ంటదన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే బీసీ లకు గౌరవం పెరిగిందని తెలిపారు

## రేవంత్ పాలనకు ధీటురాయి

### –మహేష్ గౌడ్

హైదరాబాద్ (మెట్రో న్యూస్): జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించినందుకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేత్రుత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు తమ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకు తోడ్పా డ్డయాన్ని ఆయన తెలిపారు. కాంగ్రెస్ గెలుపు కోసం పార్టీలోని అన్ని శ్రేణులు కృషి చేశాయని చెప్పారు. రేవంత్ పాలనకు జూబ్లీహిల్స్ ఫలితం గీటు రాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# బీహార్‌లో ఎన్డీయే

## బంపర్ మెజార్టీ

బీహార్ (మెట్రోన్యూస్): బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అధికార బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభంజనం సృష్టిస్తోంది. ఉదయం ప్రారంభమైన ఓట్ల లెక్కింపులో సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి స్పష్టమైన ఆధిక్యంతో దూసుకుపోతోంది. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ సారథ్యంలోని మహాఘటబంధన్‌పై భారీ ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ ప్రభుత్వ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తోంది.తాజా సమాచారం ప్రకారం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 122 మ్యాజిక్ ఫిగర్‌ను ఎన్డీఏ కూటమి ఇప్పటికే దాటేసింది. ప్రస్తుతం ఎన్డీఏ 162 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుండగా, మహాఘటబంధన్ కేవలం 77 స్థానాలకే పరిమితమైంది. తొలిసారి ఎన్నికల బరిలో దిగిన ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ 'జన్ సురాజ్' పార్టీ రెండు స్థానాల్లో ఆధిక్యంలో ఉండి అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.



# ఇది పక్కా కేటీఆర్ ఓటమి

## ఫ్లాప్ షో



హైదరాబాద్ (మెట్రో న్యూస్): జూబ్లీహిల్స్ బైపోల్ ఎన్నికల్లో కేటీఆర్ ఫ్లాప్ షో..! బీఆర్ఎస్ ఓటమికి కర్త-కర్మ-క్రియా అన్నీ ఆయనే! అభ్యర్థి ఎంపిక నుంచి పార్టీ ప్రచారం వరకు అంతా తానై వ్యవహరించిన గులాబీ పార్టీ యువరాజుకు హైదరాబాద్ మహానగర ప్రజలు భలే షాక్ ఇచ్చారు. గ్రేటర్‌కు సంబంధించి...ఇదివరకే కంటోన్మెంట్ ఉప ఎన్నికలో పరాభవం ఎదుర్కొన్న బీఆర్ఎస్‌కు... తాజాగా జూబ్లీలోనూ చావుదెబ్బ తప్పలేదు. కేటీఆర్ రోడ్ షోలు,కార్నర్ మీటింగులు, సామాజిక ఆత్మీయ సమ్మేళనాలు... జనం స్పందన బ్రహ్మండంగా కనిపించినా... అవేమీ ఓట్లుగా బద లాయింపు కాలేదని కౌంటింగ్ సరళిని బట్టి తెలుస్తుంది. అంటే డబ్బులు తీసుకొని కేటీఆర్ షోలకు విచ్చేసినవారిని చూసి... బీఆర్ఎస్‌దే విజయం అని అందరూ భ్రమ పడ్డారు. రౌడీ అభ్యర్థి అని దుష్ప్రచారం చేసినా... బుల్డోజరు సర్కారు రెండేళ్ల పాలనపై రిఫరెండం అని మొరపెట్టుకున్నా...బీఆర్ఎస్‌కు ఓట్లు పడలేదు. చివరకు ఆడబిడ్డను గెలిపించాలన్న సెంటిమెంటు కూడా పనిచేయ లేదు.జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక విష యంలో బీఆర్ఎస్ పార్టీ సన్నద్ధ తపైనా భిన్నాభిప్రా యాలు న్నాయి. బలహీనమైన పార్టీ నిర్మాణం.కుటుంబంలో వివాదాలు..కవిత బహిష్కరణ పర్వం నుంచి గులాబీ పార్టీ పూర్తిగా తేరుకోలేదు.

## 'గూండాయిజంతో గెలిచారు'



హైదరాబాద్ (మెట్రో న్యూస్): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అడ్డదారిలో గెలిచిందని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. రిగ్గింగ్ చేసి గెలవడం గెలుపే కాదని, నైతికంగా బిఆర్ఎస్ గెలిచిందని ఆమె అన్నారు. కౌంటింగ్ సరళితో తొమ్మిదో రౌండ్లోనే కేంద్రం నుంచి వెళ్లిపోయిన సునీత మీడియాతో మాట్లాడారు.




## కౌంటింగ్ హాల్ నుంచి వెళ్లిపోయిన బీజేపీ దీపక్ రెడ్డి

### డిపాజిట్ గల్లంతు



హైదరాబాద్ (మెట్రోన్యూస్): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శిస్తోంది. రౌండ్ రౌండ్‌కూ ఆధిక్యాన్ని పెంచుకుంటూ ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం దిశగా దూసుకెళ్తున్నారు. మరోవైపు, బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ఫలితాల సరళిని గమనించి, ఏడో రౌండ్ కౌంటింగ్ జరుగుతుండగానే కేంద్రం నుంచి బయటకు వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉదయం ప్రారంభమైనప్పటి నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ప్రధాన పోటీ నెలకొంది.

**తెలంగాణ ప్రభుత్వం**

**టెండర్ నోటీస్**

ఫైల్ నెం. 861865/S6/2025. తేదీ.14.11.2025 (1) పని కోసం ప్రచురించబడింది అంటే, జహీరాబాద్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ వద్ద జనరల్ టాయిలెట్ బ్లాక్ నిర్మాణం. జహీరాబాద్ బీట్ మరియు సెక్షన్. జహీరాబాద్ రేంజ్. సంగారెడ్డి జిల్లా 2025-26లో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లో టెండర్ ID:643556 ద్వారా పని వివరాలను @www.tendr.telangana.gov.in కు లాగిన్ అవ్వడం ద్వారా చూడవచ్చు.

క్రమ.సంఖ్య:1, పనిపేరు: జహీరాబాద్ అర్బన్ ఫారెస్ట్ పార్క్, జహీరాబాద్ బీట్ అండ్ సెక్షన్, జహీరాబాద్ రేంజ్ వద్ద జనరల్ టాయిలెట్ బ్లాక్ నిర్మాణం.అంచనా వ్యయం:రూ.8,21,143/-
తేది:17.11.2025న 10.30 ఉ. నుంచి 03.12.2025, 3.30 మ. వరకు,
2. టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ మరియు బిడ్ డాక్యుమెంట్ సమర్పణ. తేది: 03.12.2025న 4.00 సా.
3. టెక్నికల్ బిడ్ ప్రారంభ తేదీ: ధర బిడ్ తేదీ 03.12.2025న 4.00 సా.
4 . ధర బిడ్ ప్రారంభ తేదీ:03.12.2025న 4.50 సా.
కార్యాలయ చిరునామా: జిల్లా అటవీ అధికారి, మల్కాపూర్ ఎక్స్ రోడ్ సమీపంలోని సంగారెడ్డి. రాంచంద్ర రెడ్డి కాలనీ, సంగారెడ్డి - 502001 (సంప్రదింపు నంబర్. 9440810118)

RO.No.10708-PP/CL/ADVT/1/2025-26

సం/-
పరిపాలనా అధికారి
తేది:15.11.2025

# హైదరాబాద్‌లో ఇకనుంచి ట్రాఫిక్ ఉండదు

హైదరాబాద్ (మెట్రోన్యూస్): హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ గురించి మనం ప్రత్యేకంగా చదవాల్సిన అవసరంలేదు. మాట్లాడాల్సిన అవసం లేదు. అందులోను వర్షం పడిందంటే ఎప్పుడు ఇంటికి వెళతామో ఎవరికీ తెలియదు. అర్ధరాత్రికి లేదంటే తెల్లవారుజామున చేరుకుంటారు. మరోవైపు డ్రెయినేజీ సమస్య ఉంది. వర్షం కురిసినప్పుడు వర్షపునీరు, డ్రెయినేజీలు కవలపిల్లల్లా కలిసిపోతాయి. ఇటువంటి పరిస్థితిని అంచనా వేసుకుంటున్న కంపెనీలు హైదరాబాద్ రావడానికి ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నాయి. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నగరంలో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టడానికి సరికొత్త ప్రణాళిక రచించారు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం రోడ్డు, రైలు కనెక్టివిటీ పెంచుతారు. అలాగే ఎయిర్ కనెక్టివిటీ కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. స్కైవాక్ లు, మోనో రైలు లాంటివి తీసుక రాబోతోంది. పర్యాటకులు ఎక్కువగా సంచరించే ప్రాంతాలకు మెట్రోను పొడిగించడం, ఉద్యోగుల కార్యాలయాల వరకు స్కైవాక్ లను ఏర్పాటు చేయబోతున్నారు. అలాగే సైక్లింగ్ మార్గాలు కూడా సిద్ధమవుతున్నాయి. పీపీపీ పద్ధతిలో మోనో రైలు ప్రాజెక్టును తేబోతున్నారు. దీనివల్ల ఇంటి నుంచి కార్యాలయాలకు, కార్యాలయాల నుంచి ఇళ్లకు అనుసంధానం సులువుగా అవుతుంది. మోనో రైలును మెట్రోకు కలుపుతారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో హైదరాబాద్ నగర మోడల్ ను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలుండేలా తీర్చిదిద్దుతున్నారు. ఉద్యోగులకు భద్రత కల్పించడంతోపాటు సౌకర్యవంతమైన ఆధునిక ప్రయాణ పద్ధతిని అందుబాటులోకి తేబోతున్నారు. ఈ ప్రాజెక్టులన్నింటినీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో చేపడతారు. దాదాపుగా సిద్ధమైన

కృషితోనాస్తి దుర్భిక్షం
మెట్రో ఈవినింగ్స్
4, హైదరాబాద్ ఆదివారం నవంబర్ 16, 2025

# దేశంలో కింగ్ మేకర్లుగా మారుతున్న మహిళలు..

దేశంలో గత కొన్నేళ్లుగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్లు కీలకంగా మారుతున్నారు. మహిళల ఓటింగ్ శాతం పెరుగుతుండగా.. అధికారంలో ఎవరు ఉండాలి అనే డిసైడ్ చేసే కింగ్ మేకర్లుగా మారుతున్నారు. అందుకే అన్ని పార్టీలు తమ ఎన్నికల మేనిఫేస్టోలో.. మహిళా ఓటర్లను ఆకట్టుకునేలా కొత్త కొత్త హామీలను గుప్పిస్తున్నారు. గతంలో జరిగిన మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ఎన్నికలతోపాటు.. తాజాగా జరిగిన బిహార్ ఎన్నికల్లోనూ మహిళా ఓటర్లే గేమ్ ఛేంజర్లుగా మారినట్లు గణాంకాలు చూస్తే అర్థం అవుతోంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి రికార్డు స్థాయి విజయాన్ని దక్కించుకుంది. ఇప్పటివరకు అధికారంలో ఉన్న కూటమి.. తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్నికలకు వెళ్లినా.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు, బీజేపీ పెద్దల భారీ ప్రచారంతో.. బిహార్ ఓటర్లను తమవైపు తిప్పుకున్నారు. గత 20 ఏళ్లుగా బిహార్ సీఎంగా కొనసాగుతున్న నితీష్ కుమార్.. ప్రజావ్యతిరేకతను దాటుకుని మరీ విజయాన్ని సాధించడంలో సక్సెస్ అయ్యారు. ఈ 20 ఏళ్లలో ఆయన ఎన్ని కూటములు మారినా.. ప్రభుత్వాలను మధ్యలో కూల్చేసి.. తిరిగి సీఎంగా ఎన్నికైనా.. ఆయనకు ఉన్న ఛరిష్మా అలాగే కొనసాగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలోనే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్లు.. ఎన్డీఏ విజయంలో కీలక పాత్ర వహించారు.

అయితే మహిళల ఓట్లను ఆకర్షించడంలో నితీష్ కుమార్ సర్కార్ విజయం సాధించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ.. నితీష్ కుమార్ ప్రభుత్వం ఒక కీలక పథకాన్ని ప్రకటించింది. ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పేరుతో అర్హత ఉన్న మహిళలకు రూ.10 వేల చొప్పున అందించడం.. ఆయన గెలుపులో కీలకంగా మారిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. గతేడాది జరిగిన మధ్యప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఎన్డీఏ కూటమి అనుసరించిన ఈ ప్లాన్.. ఇప్పుడు

## //ఎడిటోరియల్//

బిహార్‌లోనూ గేమ్ ఛేంజర్‌గా నిలిచిందని పేర్కొంటున్నారు. దీనికితోడు నితీష్ కుమార్‌కు మహిళల్లో భారీగా ఫాలోయింగ్ ఉండటం కూడా కలిసొచ్చింది. ఇక ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన కింద బిహార్‌లో సుమారు 75 లక్షల మంది మహిళల అకౌంట్లలో రూ.10 వేల చొప్పున నితీష్ కుమార్ సర్కార్ జమ చేసింది. మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు తాత్కాలిక సాయంగా ఈ రూ.10 వేలను అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా.. ఈ డబ్బుతో మహిళలు స్వయం ఉపాధి సాధిస్తే.. రూ.2 లక్షల వరకు లోన్లు ఇస్తామని నితీష్ కుమార్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే ఈ ఎన్నికల్లో మహిళల ఓటింగ్ శాతం పెరిగేందుకు ఇదీ ఒక కారణమని చెబుతున్నారు. బిహార్‌లో మొత్తం 66.91 ఓటింగ్ శాతం నమోదు కాగా అందులో మహిళలే అధికంగా ఉండటం విశేషం. ఈ ఎన్నికల్లో 71.6 శాతం మహిళలు ఓటు వేశారు. అయితే బిహార్ మహిళలను తమ వైపు తిప్పుకునేందుకు తాము గెలిస్తే ఒక్కొక్కరికీ రూ.30 వేలు ఇస్తామని తేజస్వీ యాదవ్ కూడా ప్రకటించినప్పటికీ.. బిహార్ మహిళలు దాన్ని పట్టించుకోలేదు. అయితే ఈ మహిళలకు ఆర్థిక సాయం ఫార్ములా గతంలో మధ్యప్రదేశ్‌లో ఫుల్ సక్సెస్ అయింది. మధ్యప్రదేశ్ ఎన్నికల్లో అప్పటి శివరాజ్‌సింగ్ ప్రభుత్వంపై ఎన్నికలకు ముందు తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ.. లాడ్లీ బహన్ యోజన పేరుతో.. పేద మహిళల ఖాతాల్లో నెలకు రూ.1250 చొప్పున జమ చేశారు. ఇదే ఆ ఎన్నికల్లో బీజేపీ గెలుపులో కీలక పాత్ర వహించిందని తెలిపారు. ఆ తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లోనూ మధ్యప్రదేశ్‌లోని 29 స్థానాల్లోనూ బీజేపీ క్లీన్‌స్వీప్ చేయడానికి ఉపయోగపడింది. ఇక 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి మహారాష్ట్రలో షాక్ అయింది. మహారాష్ట్రలోని 48 ఎంపీ స్థానాలకు గానూ 30 స్థానాల్లో ఇండియా కూటమి గెలవగా.. ఎన్డీఏ కూటమి కేవలం 17 స్థానాలకే పరిమితమైంది. దీంతో అలర్ట్ అయిన ఎన్డీఏ.. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు లడ్కీ బహిన్ యోజన పేరుతో మహిళల ఖాతాల్లో రూ.1500 వేసింది.

## సరస్వతి కోవెల

పుస్తకం హస్తభూషణమే కాదు
మస్తిష్క వికాస సాధనం కూడా !

విజ్ఞాన సంపదల అమూల్య నిధి
జ్ఞాన కాంతులను వెదజల్లే పెన్నిధి !

నన్ను నాకు పరిచయం చేసిన నేస్తం
గుణ మచ్చలను చెరిపే అక్షర లేపనం !

విజ్ఞాన సుగంధాల్ని వితరణ చేసే..
సరస్వతి కొలువైన గుడి గ్రంధాలయం !

పుస్తకాన్ని నమ్మితే ఉజ్వల ఉన్నతి..
గ్రంధాన్ని చులకన చేస్తే అధోగతి !

భూమిని నమ్మితే దేహ దృఢత్వం..
పుస్తకాన్ని నమ్మితే మనో వికాసం !

విజయ తీరాలకు చేర్చే పుస్తకం..
ఓటమిని ఓడించే పదునైన ఆయుధం !

అజ్ఞాన చీకట్లను చిదిమే తీర్థ స్థలం..
వెలుగులు నింపే వేదిక గ్రంధాలయం !

పుస్తక పఠనం జీవనోపాధికి మార్గం..
గ్రంధ అధ్యయనం వ్యక్తిత్వ వికాస వరం !

– మధుపాళీ, 9949700037

# పర్యావరణ పరిరక్షణకు 'వ్యర్థాల రీసైక్లింగ్' తప్పనిసరి



## మెట్రో తెలంగాణ చావడి




వ్యర్థాలను మట్టిలో వదిలేయకుండా ఉపయోగించి నూతన ప్రయోజనకర వస్తువులను తయారు చేసే ప్రక్రియను రీసైక్లింగ్ (పునర్వినియోగ ప్రక్రియ) అని పిలుస్తాం. వ్యర్థాలు రేపటి సమాజ అనారోగ్య కారణాలు. వ్యర్థాలతో నేల తల్లి తల్లడిల్లుతున్నది. గరళ వ్యర్థాల కారణంగా వన్యప్రాణులు, జలచరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. నేలపై వ్యర్థాల కుప్పలను తగ్గించడం, కాలుష్యాన్ని తగ్గించడం, నీటి వనరుల రక్షణ, శక్తి ఆదా, హరితగృహ వాయువుల ఉద్గారకాలను తగ్గించడం, ఆర్థిక వెసులుబాటు, ఉద్యోగాల కల్పన, కొత్త ఉత్పత్తుల తయారీ లాంటి ప్రయోజనాలు కలిగిన రీసైక్లింగ్ ప్రక్రియను వ్యక్తి నుంచి మొదలై పౌర వ్యవస్థలు, సంస్థలు, ప్రభుత్వాల వరకు అందరూ నిరంతరం కృషి చేయాలి. ఒక టన్ను వ్యర్థ పేపర్‌ను రీసైక్లింగ్ చేయడం ద్వారా పరోక్షంగా వేల చెట్లు, 7,000 గ్యాలెన్ల నీరుకా సమానంగా ప్రయోజనం జరుగుతుందని తేలింది.

జాతీయ రీసైక్లింగ్ దినోత్సవం:

వ్యర్థాల రీసైక్లింగ్ ప్రక్రియ ప్రాధాన్యాన్ని గుర్తించి, ఆచరణలో పెట్టడానికి ప్రతి ఏట 15 నవంబర్ రోజు "జాతీయ రీసైక్లింగ్ దినోత్సవం (నేషనల్ రీసైక్లింగ్ డే)" పాటించడం అమెరికా నుంచి ప్రారంభానికి నేడు విశ్వవ్యాప్తం అవుతున్నది. ప్రస్తుత పౌర సమాజ ఆరోగ్య పరిరక్షణే కాకుండా భవిష్యత్తు తరాల మనుగడకు నేడే రీసైక్లింగ్ పునాదులు పడాలి. రీసైక్లింగ్ ఫలితంగా పర్యావరణం పరిరక్షణ, నేలపై వ్యర్థాల కుప్పలు తగ్గడం, ఆర్థిక అభివృద్ధి, ఉద్యోగాల కల్పన, శక్తి పొదుపు, పౌర సమాజ అభివృద్ధి, వన్యప్రాణుల రక్షణ, సహజ వనరుల సంరక్షణ, భూపాల వాయువుల కట్టడి లాంటి ప్రయోజనాలు కలిగిన రీసైక్లింగ్ ప్రక్రియ పట్ల ప్రజల్లో లోతైన అవగాహన కల్పించాలి. వ్యర్థాల నియంత్రణ సూత్రాలుగా రెడ్యూస్ (తగ్గించడం), రీయూజ్ (తిరిగి వాడడం), రీసైక్లింగ్ (నూతన వస్తువుల తయారీ), రెఫ్యూజ్ (తిరస్కరించడం), రీకవర్ (తిరిగి పొందడం), రోట్ (జీవవిచ్ఛిన్నం చేయడం), రీపర్పస్ (మరో పనికి వాడడం) లాంటి ప్రధాన అంశాలు పేర్కొనబడ్డాయి.

ప్లాస్టిక్ కాలుష్యం రానున్న రోజుల్లో ప్రమాదకరంగా మారనుంది. ప్లాస్టిక్ వ్యర్థాలు మట్టిలో జీవవిచ్ఛిన్నం కావడానికి వందల ఏండ్ల పట్టడం వల్ల ఈ వ్యర్థాలతో వన్యప్రాణులు, జల తరాల మనుగడ ప్రాణాంతకంగా మారింది. రీసైక్లింగ్ అనే ప్రక్రియ మన నిత్య మంత్రం కావాలి. వ్యర్థాలను తగ్గించడం ఇంటి నుంచే మొదలు కావాలి. నేటి వ్యర్థం రేపు మన ప్రాణాలను తీసే ప్రమాదం కూడా ఉందని తెలుసుకోవాలి. రీసైక్లింగ్ ప్రాధాన్యాలను గుర్తించిన విశ్వ పౌర సమాజం ప్రతి ఏట 18 మార్చి రోజు "ప్రపంచ రీసైక్లింగ్ దినం", 27 మార్చి రోజు "శూన్య వ్యర్థాల అంతర్జాతీయ దినం" కూడా పాటించడం జరుగుతుంది.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## మెట్రో ఇలవేల్పు

# కైలాస ఆకాశ దీప దర్శనం..



కార్తీక మాసం వచ్చిందంటేనే ఎక్కడలేని పవిత్రత, ఆధ్యాత్మికత. ఈ మాసంలో ఆలయాల్లోని ధ్వజస్తంభంపై వెలిగించే 'ఆకాశ దీపం' దర్శనం అత్యంత విశేషమైనది. పురాణాల ప్రకారం, ఈ దీపం శివకేశవుల తేజస్సును జగత్తుకు అందిస్తుంది. ముఖ్యంగా 'కైలాస ఆకాశ దీపం' దర్శనం చేస్తే కోటి పుణ్యాలు లభిస్తాయని జీవితంలోని పాపాలన్నీ తొలగిపోతాయని స్కంద పురాణం చెబుతోంది. ఆకాశంలో ధ్రువతార వైపు వెలిగించే ఈ పవిత్రమైన దీపం యొక్క అద్భుతమైన ప్రాముఖ్యత మరియు దాని వెనుక ఉన్న రహస్యాన్ని తెలుసుకుందాం.

కార్తీక మాసంలో దేవాలయాల్లో ధ్వజస్తంభానికి వేలాడదీసే ఆకాశ దీపాన్ని కైలాస దీపం అని కూడా వ్యవహరిస్తారు. ఈ మాసంలో పితృ దేవతలందరూ ఆకాశ మార్గాన తమ లోకాలకు ప్రయాణిస్తారని, వారికి దారి చూపడానికి ఈ దీపాన్ని వెలిగిస్తారని కార్తీక పురాణం చెబుతోంది. ఈ దీపం కేవలం వెలుగును మాత్రమే కాదు, శివ కేశవుల యొక్క తేజస్సును భూలోకానికి అందిస్తుంది.



ఈ ఆకాశ దీపాన్ని దర్శించుకున్నా, దీపంలో నూనె పోసినా, ఆరాధించినా అపారమైన పుణ్య ఫలం లభిస్తుంది. ముఖ్యంగా కార్తీక మాసంలో వచ్చే నాల్గవ సోమవారం నాడు కైలాసంలో ఆకాశ దీపం సంబరాలు జరుగుతాయని ఆ రోజున ఈ దీపాన్ని దర్శించుకుంటే కోటి పుణ్యాలతో పాటు, వెయ్యి అశ్వమేధ యజ్ఞాలు చేసినంత ఫలితం దక్కుతుందని పురాణాలు పేర్కొంటున్నాయి. కార్తీక మాసం లో ఆకాశ దీపం దర్శనం తో తెలియక చేసిన పాపాలు, అజ్ఞానం, అవివేకం తొలగిపోతాయని, పితృ దేవతలు కూడా సంతోషిస్తారని నమ్మకం. ఈ ఆకాశ దీపం వెలుగు మన జీవితాల్లోని అజ్ఞానపు చీకట్లను తొలగించి, జ్ఞానాన్ని, సానుకూలతను నింపి, శివకేశవుల అనుగ్రహాన్ని అందిస్తుంది. అందుకే ఈ పవిత్రమైన కార్తీక మాసంలో ఆకాశ దీప దర్శనాన్ని భక్తిశ్రద్ధలతో చేసుకుని, పుణ్యఫలాన్ని పొందుతారు.

# వినాయకుడు మానవ రూపంలో వెలసిన పవిత్ర క్షేత్రం..

హిందూ సంప్రదాయంలో వినాయకుడికి ప్రత్యేకమై స్థానం ఉంది. ఎటువంటి పూజ చేసినా ఎటువంటి వ్రతాలు చేసిన వినాయకుడికి మొదటి పూజ అందుతుంది. వినాయకుడు విఘ్నాలను తొలగించే దేవుడుగా భక్తుల మదిలో నిలిచిపోయాడు. ఇప్పటివరకు వినాయకుడు అంటే ఏనుగు తొండంతో కలిగిన ఆకారాలను మాత్రమే చూసి ఉంటాము. ఈనెల 27న వినాయక చవితి రానుంది ప్రతి పల్లెలో పట్టణాల్లో వీధుల్లో వినాయకుడి విగ్రహాలను పెట్టి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. మరి ఈ సందర్భంగా





మనం ఒక ప్రత్యేకమైన దేవాలయం గురించి తెలుసుకుందాం.. వినాయకుడు మానవ రూపంలో సాక్షాత్కరించిన పవిత్ర క్షేత్రం గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం..

వినాయకుడు సకల విఘ్నాన తొలగించే గణపతి, మానవ రూపంలో వెలిసిన పవిత్ర క్షేత్రం. తిరువూరు జిల్లాలోని తలతర్పణ పురిలో ఉన్న శ్రీ ముక్తేశ్వర్ ఆలయం ప్రాంగణంలో ఈ అనుపమానమైన నరముఖ గణపతి కొలువుదీరి ఉన్నాడు. ఈ ఆలయాన్ని నరముఖ గణపతి ఆలయం, వినాయకర్ ఆలయం అని పిలుస్తారు.

పురాణాల ప్రకారం పార్వతీదేవి స్నానం చేసినప్పుడు తన శరీరం పై ఉన్న మట్టితో ఒక బాలుడిని తయారు చేసి అతనికి ప్రాణం పోస్తుంది. ఈ బాలుడే ఆమెకు ద్వారపాలకుడిలా ఉంటాడు. ఆ తర్వాత శివుడు తిరిగి వచ్చినప్పుడు బాలుడు శివుని లోపలికి రానివ్వడు. దీనికి ఆగ్రహించిన శివుడు ఆ బాలుడు తల ఖండిస్తాడు. తర్వాత బాలుడు తన కుమారుడని తెలుసుకున్న శివుడు పార్వతీదేవి దుఃఖాన్ని తొలగించడానికి ఆమె కోరిక మేరకు ఏనుగు తలని ఆ బాలుడికి అతికించి తిరిగి ప్రాణం పోస్తాడు. అయితే శివుడు తల ఖండించక ముందు వినాయకుడు మానవ రూపంలోనే ఉన్నాడు. ఆ రూపానికి నిదర్శనంగా తిలతర్పణ పూరిలో ఈ ఆలయంలో పూజిస్తారు. ఈ ఆలయాన్ని దర్శిస్తే పితృ దోషాలు తొలగుతాయని, సంపదలు, సుఖం కలుగుతుందని భక్తుల నమ్మకం. ఈ ప్రత్యేకమైన ఆలయాన్ని దర్శించడం ఒక ఆధ్యాత్మిక అనుభూతిని ఇస్తుంది. ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా ఈ ఆలయంలో భక్తులతో కిటికీలాడుతుంది. గణపతి హోమం అభిషేకం వంటి ప్రత్యేక పూజలు భక్తులకు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని అందిస్తాయి. ఈ క్షేత్ర దర్శనం భక్తుల జీవితంలో మార్పులు తెస్తుందని భక్తులు నమ్ముతారు.




## 'ఐబొమ్మ'కు పోలీసుల చెక్
# నిర్వాహకుడి అరెస్ట్

హైదరాబాద్ (మెట్రోన్యూస్): గతంలో పోలీసులకే సవాల్ విసిరిన ఐబొమ్మ నిర్వాహకులు తెలుగు రాష్ట్రాల్లో సినీ ప్రియులకు సుపరిచితమైన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' కేసులో తెలంగాణ పోలీసులు కీలక పురోగతి సాధించారు. వెబ్‌సైట్ ప్రధాన నిర్వాహకుడిగా భావిస్తున్న ఇమ్మడి రవిని హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో అదుపులోకి తీసుకున్నారు. గతంలో పోలీసులకే సవాల్ విసిరిన ఐబొమ్మ నిర్వాహకుడు ఇప్పుడు అరెస్ట్ కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.వివరాల్లోకి వెళితే... కరేబియన్ దీవుల నుంచి ఈ వెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్న రవి, శుక్రవారం ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పక్కా ప్రణాళికతో నిఘా పెట్టి అతడిని అరెస్ట్ చేశారు. తెలుగు సినీ నిర్మాతల సంఘం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. విచారణలో భాగంగా రవికి చెందిన బ్యాంకు ఖాతాలో ఉన్న సుమారు రూ.3 కోట్లను ఫ్రీజ్ చేసినట్లు తెలుస్తోంది. గతంలో తమను పట్టుకోవాలని ప్రయత్నిస్తే, యూజర్ల డేటాను లీక్ చేస్తామంటూ ఐబొమ్మ నిర్వాహకులు పోలీసులకే బహిరంగంగా హెచ్చరికలు జారీ చేశారు. 'దమ్ముంటే పట్టుకోండి' అంటూ సవాల్ చేయడంతో ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. సినిమా పరిశ్రమ నష్టాలకు తాము కారణం కాదని, హీరోల భారీ పారితోషికాలే కారణమని ఐబొమ్మ గతంలో ఓ ప్రకటనలో ఆరోపించింది.భార్యతో విడిపోయి ఒంటరిగా ఉంటున్న రవి, ఐబొమ్మ ద్వారా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ను ఉచితంగా అందిస్తున్నాడు.



### హైదరాబాద్ సీపీకే
# సైబర్ నేరగాళ్ల టోపీ

**మోసగాళ్ల మాటలు నమ్మి రూ.20 వేలు పంపిన స్నేహితుడు**
**అలాంటి మెసేజ్‌లను నమ్మవద్దని ప్రజలకు సజ్జనార్ విజ్ఞప్తి**
**అనుమానాస్పద ఖాతాలను బ్లాక్ చేసి, 1930కి ఫిర్యాదు చేయాలని సూచన**
**నకిలీ ఖాతాలను తొలగించే పనిలో సైబర్ క్రైమ్ పోలీసులు**

హైదరాబాద్ (మెట్రోన్యూస్): సైబర్ నేరగాళ్లు సామాన్యులనే కాదు, ఉన్నతాధికారులను సైతం వదలడం లేదు. తాజాగా సీనియర్ ఐపీఎస్ అధికారి, హైదరాబాద్ సీపీ సజ్జనార్ పేరుతో సైబర్ కేటుగాళ్లు మోసాలకు పాల్పడ్డారు. ఆయన పేరుతో ఓ నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించి, ఆయన స్నేహితుడి నుంచి రూ.20,000 కాజేశారు. ఈ విషయాన్ని సజ్జనార్ స్వయంగా 'ఎక్స్' వేదికగా వెల్లడించి ప్రజలను అప్రమత్తం చేశారు.
తన పేరుతో ఫేక్ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించిన మోసగాళ్లు, అందులో నుంచి తన స్నేహితులకు సందేశాలు పంపారని సజ్జనార్ తెలిపారు. తాను ఆపదలో ఉన్నానని, అత్యవసరంగా డబ్బు కావాలని కోరగా.. అది నిజమేనని నమ్మిన ఓ స్నేహితుడు రూ.20,000 వారి ఖాతాకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. తన అధికారిక ఖాతా ( https://facebook.com/share/1DHPndApWj/) మినహా మిగిలినవన్నీ నకిలీవేనని ఆయన స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పలు కీలక సూచనలు చేశారు. తన పేరుతో గానీ, ఇతర ప్రముఖుల పేర్లతో గానీ ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు వస్తే స్పందించవద్దని కోరారు. డబ్బులు పంపాలని వచ్చే సందేశాలను అసలు నమ్మవద్దని, ఒకవేళ అలాంటివి వస్తే ముందుగా సంబంధిత వ్యక్తికి ఫోన్ చేసి నిర్ధారించుకోవాలని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు వస్తే వెంటనే బ్లాక్ చేసి, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మెటా సహకారంతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఈ నకిలీ ఖాతాలను తొలగించే పనిలో ఉన్నారని ఆయన వివరించారు.



## సూరారం నార్త్ సిటీ స్కూల్ లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

కుత్బుల్లాపూర్,,మెట్రో న్యూస్ ప్రతినిధి: సూరారం నార్త్ సిటీ స్కూల్ లో శుక్రవారం చిల్డ్రన్స్ డే వేడుకలు కరస్పాండెంట్ వెంకటేశం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ నరసింహారావు, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో హనుమాన్ యూత్ భవనంలో గదులు

మెట్రో న్యూస్ ప్రతినిధి, శేరిలింగంపల్లి:శేరిలింగంపల్లి డివిజన్ లోని బాపునగర్ లో రాగం సుజాత నాగేందర్ యాదవ్ తన సొంత ఖర్చులతో నిర్మించిన హనుమాన్ యూత్ భవనంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన రెండవ అంతస్తు గదిని ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్... అనంతరం ఏర్పాటుచేసినశ్రీ అయ్యప్ప స్వామి పూజలో పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థ ప్రసా దాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్



కుమార్ స్వామి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, ప్రభాకర్ స్వామి, రవీందర్, కృష్ణ, శంకర్ రాజ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

హైదరాబాద్ (మెట్రోన్యూస్): హైదరాబాద్‌లోని భోలక్‌పూర్ కృష్ణానగర్‌లో విషాదం చోటుచేసుకున్నది. భార్య తనపై పోలీసులకు ఫిర్యాదు చేసిందనే కారణంతో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కృష్ణానగర్‌కు చెందిన శ్రీనివాస్‌గౌడ్‌కు ఇద్దరు కుమారులు. పెద్ద కొడుకు 12 ఏళ్ల క్రితం మరణించాడు. చిన్న కుమారుడు విశాల్‌గౌడ్ (28) టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. 2023 డిసెంబర్‌లో మల్లాపూర్‌కు చెందిన నవ్య(25) అనే యువతిని వివాహం చేసుకున్నాడు. దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. అనేకసార్లు పెద్దల సమక్షంలో పంచాయితీ జరిగి.. ఒక్కటైనా కూడా మళ్లీ విభేదాలు తలెత్తాయి. ఈ ఏడాది మార్చిలో తల్లిగారి ఇంటికి వెళ్లిన నవ్య తిరిగి రాలేదు.



# దళారులను నమ్మి మోసపోకండి

### ముద్విన్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ వెంకటేష్ గుప్తా

మెట్రో న్యూస్ కడ్తాల్ : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతుకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సింగల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని వాటిని సద్వినియోగపరుచుకోవాలని డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. శనివారం ముద్విన్ గ్రామంలోని సింగల్ విండో కౌంటర్ వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తో కలిసి ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ, సింగల్ విండో వైస్ చైర్మన్ డి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు మద్దతు ధర రూ. 2369 పైసలు అందిస్తుందని తెలిపారు. కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తేమశాతం ఉంటేనే గిట్టుబాటు ధరలభ్యమవుతుందని తెలిపారు. వారికి గిట్టుబాటు ధరతో పాటు సన్న రకం వరి ధాన్యానికి రూ. 500 బోనస్ తో పాటు, ధాన్యం కొనుగోలు చేసిన 2 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, చేగూరి వెంకటేష్, బేరి వెంకటయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నాయకులు లచ్చి రామ్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, బిక్య నాయక్, శ్రీనివాస్, గోపాల్, మహేష్ యాదవ్, సురేందర్ రెడ్డి, రాజు, పొట్టి శ్రీను, మహేష్, ముత్యాలు, గోపాల్, జంగిలయ్య, జంగయ్య యాదవ్, జివిజి యువజన సంఘం అధ్యక్షుడు సతీష్, ప్రశాంత్, పవన్, నరసింహ, గోపాల్, సింగల్ విండో సీఈవో దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.



## వికారాబాద్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా చాపల శ్రీనివాస్

### మర్యాదపూర్వకంగా స్పీకర్ ను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్

వికారాబాద్, మెట్రో న్యూస్: వికారాబాద్ మార్కెట్ కమిటీకి ఎట్టకేలకు చైర్మన్,సభ్యులను నియమించారు. గత రెండు సంవత్సరాలుగా ఎప్పుడెప్పుడు ఎవరు మార్కెట్ కమిటీ చైర్మన్ అవుతారని ఆశావహులు, ఎదురు చూశారు దానికి తెరదించారు. నూతన మార్కెట్ కమిటీ చైర్మన్గా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చాపల శ్రీనివాసును నియమించగా, వైస్ చైర్మన్ గా మల్లేష్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా శనివారం తెలంగాణ శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ నిపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ ఎర్రవల్లి జాఫర్ తో కలిసి వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ పుష్పగుచ్ఛమిచ్చి కలిశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## జూబ్లీహిల్స్‌లో కారు బీభత్సం.. మద్యం మత్తులో విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన యువతి

హైదరాబాద్ (మెట్రోన్యూస్): హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఓ కారు బీభత్సం సృష్టించింది. అర్ధరాత్రి సమయంలో వేగంగా దూసుకొచ్చిన కారు.. అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. అనంతరం బోల్తాపడింది. దీంతో అందులో ఉన్న యువతి గాయపడింది. ప్రమాద సమయంలో ఎయిర్ బెలూన్లు ఓపెన్ కావడంతో బతికి బయటపడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలి

హైదరాబాద్ (మెట్రోన్యూస్): జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో జరిగిన సంఘటనల నేపథ్యంలో రహమత్ నగర్‌లో గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్త రాకేష్‌ను మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం కార్యకర్తపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు వచ్చి 24 గంటలు గడవకముందే కాంగ్రెస్ గూండాయిజానికి పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.తాము పదేళ్లు అధికారంలో ఉన్నామని, ఎన్నో ఉప ఎన్నికల్లో గెలిచామని కానీ, ఎప్పుడు కాంగ్రెస్ సభ్యులపై తాము దాడులు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. బీఅర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, తమ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. దొంగ ఓట్లు, గూండాగిరి, డబ్బులు పంచడం వల్లే కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు.



## పాఠశాల విద్యార్థులకు పాఠ సాధనాలు పంపిణీ చేసిన: మారబోయిన రవి యాదవ్

మెట్రో న్యూస్ ప్రతినిధి, శేరిలింగంపల్లి:బాలల దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గోపీనగర్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల మరియు నెహ్రూనగర్ ఉర్దూ స్కూల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, %వీ=% ఫౌండేషన్ ఫౌండర్ మారబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రవి యాదవ్ విద్యార్థులకు నోట్‌బుక్లు, పెన్సులు మరియు వాటర్ బాటిళ్లు పంపిణీ చేసి వారితో సంభాషించారు.రవి యాదవ్ మాట్లాడుతూ : విద్య మీకు వెలుగునిచ్చే దీపం. మీరు ఎంత బాగా చదివితే అంత మంచి భవిష్యత్తు మీ కోసం ఎదురుచూస్తుంది అన్నారు.చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనండి. క్రీడలు మీలో క్రమశిక్షణ, ధైర్యం,ఆత్మవిశ్వాసం పెంచుతాయి," అని సూచించారు.ప్రతి పిల్ల వజ్రం లాంటివాడు/వాళ్లే. మీ అందరి చిరునవ్వులోనే తెలంగాణ రేపటి భవిష్యత్తు దాగి ఉంది అని పేర్కొన్నారు. బాలలే ఒక సమాజపు భవిష్యత్తు. వారి విజ్ఞా, ఆరోగ్య, విద్యావకాశాలపై మనంఅంకితభావంతో పనిచేయాలి. వారి స్వర్ణ భవిష్యత్తు కోసం ప్రభుత్వం, సామాజిక సంస్థలు, నాయకులు కలిసి కృషి చేస్తే మన రాష్ట్రం ఆదర్శ రాష్ట్రంగా నిలుస్తుంది. ఇవే మా ప్రాధాన్యాలు" అని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనాలి. క్రీడలు మానసిక%-%శారీరక ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమైనవి అన్నారు.తెలంగాణ భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది. పెద్ద లక్ష్యాలు పెట్టుకుని వాటి కోసం కష్టపడండి అని విద్యార్థులను ఉత్సాహపరిచారు.



## ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్‌నే బురిడీ కొట్టించిన కేటుగాళ్లు

హైదరాబాద్ (మెట్రోన్యూస్): ఏమి కావాలన్నా చెల్లింపులన్నీ మొబైల్ ద్వారానే జరుగుతున్నాయి. కావాల్సిన వస్తువు ఇంటికే వచ్చేస్తోంది. అదే సమయంలో సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. సైబర్ కేటుగాళ్లు అమాయకులకు వల వేసి వారి ఖాతాల్లోని నగదును సునాయాసంగా కాజేస్తున్నారుప్రస్తుత డిజిటల్ యుగంలో అన్నీ మొబైల్ ఫోన్ ద్వారానే జరిగిపోతున్నాయి. ఏమి కావాలన్నా చెల్లింపులన్నీ మొబైల్ ద్వారానే జరుగుతున్నాయి. కావాల్సిన వస్తువు ఇంటికే వచ్చేస్తోంది. అదే సమయంలో సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. సైబర్ కేటుగాళ్లు అమాయకులకు వల వేసి వారి ఖాతాల్లోని నగదును సునాయాసంగా కాజేస్తున్నారు. తాజాగా సైబర్ కేటుగాళ్లు ఏకంగా ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్‌నే బురిడీ కొట్టించారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణాని కి కన్నాల లో భూమిని కేటాయించాలి

### బెల్లంపల్లి పట్టణ టిడిపి అధ్యక్షుడు మణిరాం సింగ్



మెట్రో న్యూస్, బెల్లంపల్లి:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూలుకు కన్నాల గ్రామంలోని సర్వే నంబర్ 60లో భూమి కేటాయించి నిర్మించేలా కృషి చేయాలని బెల్లంపల్లి టిడిపి పట్టణ అధ్యక్షుడు మని రామ్ సింగ్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్కు శాంతి ఖని,65,85,డిప్, మధ్యలో 25 ఎకరాల స్థలం కేటాయించినట్టుగా పుకార్లు షికార చేస్తున్నాయని దీన్ని ఆసరా తీసుకొని భూకబ్జాదారులు కూడా పెట్రేగిపోయి కబ్జాలకు పాల్పడుతున్నారనీ పేర్కొన్నారు. బెల్లంపల్లిలో ఎక్కడ ప్రభుత్వ భూములు లేనట్టు, సింగరేణి లీజు భూములు ప్రభుత్వాని
కి అప్పుజెప్పనట్టు, శాంతి ఖని గని అవసరాలు, భవిష్యత్తు విస్తరణ కోసం ప్రభుత్వానికి అప్పగించని సింగరేణి భూమిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్కు కు స్థలం కేటాయించడం విడ్డూరం అని వెల్లడించారు. భవిష్యత్తులో సింగరేణి శాంతిఖనిని ఓపెన్ కాస్ట్ గా లేదా లాంగ్ వాల్ ప్రోజెక్టు మైన్ గా మార్చే ప్రణాళికలు సిద్ధం చేస్తుండగా అటువంటి స్థలంలో ఇంటిగ్రేటెడ్ నిర్మాణానికి పూనుకోవటం దురదృష్టకరం అని తెలిపారు.ఇప్పటికే మున్సిపాలిటీ, రెవెన్యూ విభాగాల వైఫల్యంతో చిరు వ్యాపారస్తులు, చేపల మార్కెట్ కోసం సింగరేణి ఫంక్షన్ హాల్ ఆనుకొని ప్రజా ధనంతో కట్టిన షెడ్లను రోడ్డు విస్తరణ పేరుతో కూల్చేసిన సంఘటన బెల్లంపల్లి ప్రజల కండ్ల ముందు కదలాడుతూనే ఉన్నదనీ,అయినప్పటికీభవిష్య
త్తులో సింగరేణి విస్తరించాలనుకొనే పరిసరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు స్థలం కేటాయించడం అనాలోచితమైనదని నష్టదాయకమని పేర్కొన్నారు.
కన్నాల శివార్. సర్వే నంబర్ 60లో దాదాపు 50 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉంది. ఇప్పటికే ఈ స్థలంలో కబ్జా చేసి దర్జాగా అమ్ముకోవడమే కాకుండా కంచ నిర్మించుకొని సిమెంటు పోళ్ళు వేసి దర్జాగా అనుభవిస్తున్నారనీ దీనిపై రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ తో సహా అందరికీ ఫిర్యాదుచేసినా చెవిటి వాని ముందు శంఖం ఊది నట్టుగా దున్నపోతు మీద వాన పడిన
ట్టుగా వ్యవహరిస్తున్నారనీ ఎద్దేవా చేశారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పంచన చేరి కబ్జాలు పైరవీలు చేసి పబ్బం గడుపుకునే ఓ అనచర గణం ఈ అక్రమాలకు పాల్పడుతున్న
దనేది నేటికీ బహిరంగ రహస్యమే అన్నారు. బెల్లంపల్లి పట్టణ పరిసరా
ల్లోని ప్రభుత్వ భూములను ఆక్రమిస్తు
న్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవా
ల్సిన అవసరం అధికారులపై ఉందని గుర్తు చేశారు.అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు కన్నాల సర్వేనెంబర్ 60లో భూమి కేటాయించి అక్కడే నిర్మించ
డానికి చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా అధికార యంత్రాంగాన్ని , స్థానిక ఎం. ఎల్. ఎ ని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మనీ రామ్ సింగ్, సి.పి.ఐ .(ఎం.ల్ ) న్యూ డెమోక్రసీ నాయకులుఎండి చాంద్ పాషా, ఎస్జికేఎస్ కన్వీనర్ మహేందర్, రిటైర్డ్ ఎంప్లాయ్ శ్రీనివాస్,లక్ష్మణ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ రాజీనామా చేయాలి ..డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అవినీతి

### ... మూడు లక్షలిస్తే కేటాయింపు

### ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కు 50 వేలు డిమాండ్

### ..బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి



మెట్రో న్యూస్, బెల్లంపల్లి:డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో అవినీతి జరుగుతున్నదని మూడు లక్షలిస్తే ఇండ్లు ఇస్తామని బేరాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరుకు బాధ్యతగా వహిస్తూ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ రాజీనామా చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,సీనియర్ న్యాయ
వాది కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు.శనివారం రోజు బెల్లంపల్లిలోని బిజెపి కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలకు ఇవ్వాల్సిన డబుల్ బెడ్రూమ్ లను ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఆయన అనుచరులు అమ్ముకోవడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ నాయకులే స్వయంగా డబ్బులు డిమాండ్ చేస్తున్న వీడియోలు బయటకు వచ్చిన విషయం విధితమే అన్నారు. ఇంత నిర్లజ్జగా ఎమ్మెల్యే వినోద్,కాంగ్రెస్ నాయకులు వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. ఎమ్మెల్యే వినోద్ కు పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదన్నారు. ఆయన వెంటనే రాజీనామా చేయాల
ని కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. అదే విధంగా వారి పార్టీ పదవులను సైతం అమ్ముకుంటున్నారని, ఉన్నత స్థాయి నాయకులకు సైతం వాటాలు పోతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లలో కూడా అవినీతి జరుగుతున్నద
ని అన్నారు. యాభై వేల రూపాయలు ఇస్తేనే ప్రొసీడింగ్స్ ఇస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ నాయకులు,వారి బంధువులకు మాత్రమే ఇండ్లు మంజూరు చేస్తు న్నారని అన్నారు. అర్హులైన పేదలకు ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలో రోడ్డు వెడల్పు పేరుతో చిన్న వ్యాపారుల పొట్ట కొడుతున్నారని విమర్శించారు. అవసరం లేకున్నా దుకాణాలను తొలగిస్తామని బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అన్నారు.ఎమ్మెల్యే వినోద్, ఆయన పి.ఏ లు, కాంగ్రెస్ నాయకులు కొంత మంది అధికారులు కుమ్మ
క్కై అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. చిన్న వ్యాపారులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే వినో
ద్ కు సమస్యలు విన్నవించుకుందామంటే హైద్రాబాద్ లో ఉంటూ ప్రజల
కు అందుబాటులో ఉండడం లేదన్నారు. ఎమ్మెల్యే కు ఆ పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదన్నారు.ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి అని ఏమాజి డిమాండ్ చేశారు. అవినీతి వ్యవహారంలో జిల్లా కలెక్టర్ విచా
రణ చేపట్టాలని, అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు లక్కీ డ్రా పద్ధతిలో కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయ
కులు గోవర్ధన్, అజ్మీరా శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, నవీన్ కుమార్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో సొంత ఇంటి కల స్వప్నం ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ౨మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



రాజన్న సిరిసిల్ల, నవంబర్ - 15, (మెట్రో న్యూస్): తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంతో సొంత ఇంటి కల నెరవేరుతున్నదని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.

ఫిల్లర్ రూఫింగ్ తో ఖర్చు ఆదా

ఈ సందర్భంగా ఇల్లంతకుంటలో ఉన్న 40, ఓబులాపూర్ లో 24 ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేసి, ప్రొసీడింగ్స్ ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పంపిణీ చేశారు. హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ కలిసి ప్రారంభించారు. ఇంటిలో వాతావరణం చల్ల బరిచేందుకు, నిర్మాణ ఖర్చు తగ్గించేందుకు ఫిల్లర్ రూఫింగ్ విధానంలో పూర్తి చేయడాన్ని చూసి అభినందించారు.అనంతరం గ్రామంలో గన్నెపల్లి అనూష అనే లబ్ధిదారు ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకోగా, నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు. గృహ ప్రవేశం చేసి, లబ్ధిదారుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల స్వంత ఇంటి కల నెరవేరుతున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని వెల్లడించారు. నాలుగు విడతల్లో రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం మంజూరు చేస్తుందని వెల్లడించారు. వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు బాధ్యతలు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బందిని అభినందించారు. తుది దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసి, గృహ ప్రవేశానికి ఆహ్వానించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ ఫారూఖ్, ఎంపీడీఓ శశికళ, హౌసింగ్ డీఈ ఖాజా ముజఫర్ తదితరులు పాల్గొన్నారు.



# స్ఫూర్తి శిఖరం.. భగవాన్ బిర్సా !

జగిత్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 15 (మెట్రో న్యూస్) : స్ఫూర్తి శిఖరం, భగవాన్ బిర్సా! అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ )బి.ఎస్ లత ఆయనను అభివర్ణించారు. శనివారం ఆ మహనీయుని 150వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ )బి.ఎస్ లత ఘనంగా నివాళులు అర్పించారు. 25 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దోపిడీకి వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడిన గొప్ప యోధుడు బిర్సా ముండా. బ్రిటిష్ పాలకులు, స్థానిక భూస్వాములు గిరిజనుల భూములు ఆక్రమించి అనేక దురాగతాలకు పాల్పడుతున్న రోజుల్లో- భగవాన్ బిర్సా నాటి సామాజిక ఆర్థిక అన్యాయాన్ని ఎదిరించి నిలిచారని పేర్కొన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడారు. 'ధర్తీ ఆబా'(భూమికి తండ్రి)గా ప్రసిద్ధుడైన భగవాన్ బిర్సా 1890 దశకం చివరిలో 'ఉల్గలన్' పేరిట బ్రిటిష్ అరాచక శక్తులపై జరిగిన ఒక గొప్ప తిరుగుబాటుకు నాయకత్వం వహించారని స్మరించారు. భగవాన్ బిర్సా అడవిబిడ్డలు తమ భూమిని తామే సాగుచేసుకునే హక్కు కోసం, గిరిజన జాతుల ఆచారాలు, సాంఘిక విలువల గౌరవం తీసుకురావడం కోసం పోరాడినందుకు కేంద్ర ప్రభుత్వం అయన స్మారకంగా 2021 నవంబర్ 15 తారీఖు ను 'జన జాతీయ గౌరవ దివస్' భారత ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో ఇండక్షన్ ప్రోగ్రాం

- డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు, కౌన్సిలర్లు హాజరు కావాలి
- బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభ కార్యక్రమం
- ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.ఏకాంబరం




మెట్రో న్యూస్,బెల్లంపల్లి: బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో 2025-26విద్యాసంవత్సరంలో డిగ్రీ ప్రథమ,ద్వితీయ,తృతీయ సం. చదువుతున్న విద్యార్థులకు మరియు వారికి బోధించే కౌన్సిలర్లకు ఈనెల 16వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వ
హించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్,స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏకాంబరం తెలిపారు. స్టడీ సెంటర్లో కాంటాక్ట్ కం కౌన్సెలింగ్ క్లాసెస్ కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థులు,కౌన్సిలర్లు తప్పకుండా సకాలంలో హాజరై ప్రస్తుత విద్యా సంవత్సరంను విజయవంతం చేయాలని కోరారు.

## జోనల్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఏం. ఏం. సి.ఏ క్రీడాకారుల ఎంపిక



మెట్రో న్యూస్,బెల్లంపల్లి: బెల్లంపల్లిలోని మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీకిచెందిన క్రీడాకారులు జోనల్ రాష్ట్రస్థాయిపోటీలకు ఎంపికైనట్లు అకాడమీ బాధ్యులు అల్లం వెంకటేశ్వర్లు, జాడి శేఖర్ తెలిపారు.అండర్ 19 విభాగంలో తోట పున్నం చంద్రు,దుర్గం రోహిత్, గూమాల వినీల్ మహబూబ్ నగర్ లో జరిగే ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.అండర్ 17 విభాగంలో కొలిపాక హర్ష,రామ
టెంకి ప్రియతమ్ ఎంపికయ్యారని వీరు ఆదిలాబాద్ లో జరిగే ఎస్ జి ఎఫ్ జోనల్ పోటీలకు ఎంపికైనట్లు వెల్లడించారు. అండర్ 14 విభాగంలో సాన సాగ మోక్షిత్, చింత నిప్పుల భువన్, మాచల విహాన్ ఎంపిక ఎంపికయ్యారని ఆదిలాబాద్ లో జరిగే ఎస్ జి ఎఫ్ జోనల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.పోటీలకు ఎంపికైన క్రీడాకారులను కోచ్ గౌతమ్, ఎం ఎం సి ఏ సభ్యులు అభినందించారు.

## కరెంట్ షాక్ తో రైతు మృతి



ముస్తాబాద్ నవంబర్ 15(మెట్రో న్యూస్):ముస్తాబాద్ మండలం అవునూరు గ్రామానికి చెందిన బద్ది జయసింహా రెడ్డి(65) తండ్రి మల్లారెడ్డి శుక్రవారం రోజున ఉదయం 11 గంటలకు పొలం పనుల గురించి పొలం వద్దకు వెళ్లి పొలం పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడని మృతుని కుమారుడు బద్ది భానుచందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి విచారణ ప్రారంభించామని ముస్తాబాద్ ఎస్ఐ సిఎచ్. గణేష్ తెలిపారు.

## జూనియర్ కళాశాలలో ఆధార్ నమోదు కేంద్రం



కోరుట్ల, నవంబర్ 15 (మెట్రో న్యూస్) : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో (బాలుర) ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శనివారం ఇంటర్ విద్యా కమీషనర్ కృష్ణ ఆదిత్య, ఐ ఏ ఎస్ ఆదేశాలతో విద్యార్థిని విద్యార్థులకు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థుల ఆధార్ కార్డులో పొరపాట్లను సరిదిద్దడానికి, వారినిబ్బందులను తగ్గించడానికి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గౌసూర్ రెహ్మాన్ తెలిపి, ప్రారంభించారు. ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ గంగా ప్రసాద్, అధ్యాపకులు నటరాజన్, శ్రీనివాస్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధి పనులపై సమీక్ష: కలెక్టర్ కోయ శ్రీ హర్ష

# గడువులోగా పూర్తి చేయాలని ఆదేశం!

మెట్రో న్యూస్ పెద్దపల్లి బ్యూరో.. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పాఠశాలల పర్యవేక్షణ, ప్రభుత్వ బ్యాంక్ ఖాతాల నిర్వహణపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలలో అవసరమైన మౌలిక వసతుల పనుల కోసం ఇప్పటికే కలెక్టరేట్ నుంచి దాదాపు 30 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పనులన్నీ డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

ప్రతి జిల్లా అధికారికి రెండు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీకి కేటాయిస్తున్నామని తెలిపారు. అధికారులు కేటాయించిన పాఠశాలల్లో జరుగుతున్న పనులను పరిశీలించాలి. రాబోయే 5 సంవత్సరాలకు సంబంధించి పాఠశాలలో అవసరమైన అభివృద్ధి పనులు జరిగేలా చూడాలని ఆదేశించారు. పాఠశాల అవసరాలకు ఇంకా ఏమైనా పనులు చేపట్టాల్సి ఉంటే వెంటనే ప్రతిపాదనలు అందించాలని, అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే, జిల్లాలోని వివిధ శాఖలలో ఉపయోగించని బ్యాంకు ఖాతాలలో జమైన ఆర్.బి.ఐ



(%=దీ×%) నుంచి వెనక్కి తీసుకునేందుకు గాను కే.వై.సి (%ఖ్జ%) వివరాలు, రిక్వెస్ట్ లెటర్లను సంబంధిత శాఖలు అందించాలని కలెక్టర్ సూచించారు. నవంబర్ 22 నాటికి ప్రభుత్వ శాఖల పరిధిలో ఉపయోగించని బ్యాంకు ఖాతాల నుంచి ఆర్.బి.ఐ ఫ్రీజ్ చేసిన డబ్బులు వెనక్కి తీసుకునేందుకు కార్యచరణను పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కాస్మెటిక్ చార్జెస్ను పంపిణీ చేసిన సంక్షేమ అధికారి



మెట్రో న్యూస్, శ్రీరాంపూర్: పెద్దపెల్లి జిల్లా శ్రీరాంపూర్ మండలం ప్రభుత్వ ఎస్సి బాలుర వసతి గృహంలో విద్యార్థులకు సెప్టెంబర్ వరకు రావలసిన కాస్మెటిక్ చార్జీలను హాస్టల్ అకౌంట్లో ప్రభుత్వం జమ చేసినందున తహసిల్దార్ శ్రీరాంపూర్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున వసతి గృహ అధికారి సత్యనారాయణ విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగదీశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్ శంకర్, వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంటపై రైతులకు అవగాహన సదస్సు



ముత్తారం మెట్రో న్యూస్ ఆయిల్ ఫామ్ పంట సాగు విస్తీర్ణం పెంచడం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ ఉద్యాన సహకార శాఖ ఆధ్వర్యంలో శనివారం ముత్తారం మండల కేంద్రంలో రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక సహకార సంఘం ముత్తారం చైర్మన్ అల్లాడి యాదగిరి రావు మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తమ సొసైటీ పరిధిలోని గ్రామాల్లో ఈ రబి కాలనికి 100 ఎకరాల్లో పామాయిల్ పంట సాగు చేపడుతామని రైతులు కొత్తతరం పామాయిల్ పంటను సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చని తన సొసైటీ పరిధిలో ఉన్న రైతులు ముందుకు రావాలని ఆయిల్ పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పండించిన పంటను అమ్ముకోవడానికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని పంట ఆయిల్ పామ్ పంట ఇప్పటికే జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో 600 ఎకరాల సాగు ముత్తారం మండలంలో సాగు చేస్తున్నామని ముత్తారం మండలం లో2025-2026 సంవత్సరానికి గాను మరో 400 ఎకరాలకు పైగా పామాయిల్ పంట సాగు చేపట్టి వెయ్యి ఎకరాలను పూర్తి చేసుకుంటామని రానున్న రోజుల్లో అధిక మొత్తంలో ఈ పంటను రైతులు సాగు చేయాలని ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ అల్లాడి యాదగిరిరావు పేర్కొన్నారు మండల వ్యవసాయ అధికారి అనుష మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ లో అంతర పంటలుగా మొక్కజొన్న అపరాలు సాగు చేయవచ్చని ఒక ఎకరా వరి పండించే నీటితో నాలుగు ఎకరాల ఆయిల్ పామ్ పంటను పండించడం జరుగుతుందని అడవి జంతువులు కోతులు పక్షుల బెడద ఉండని పంట ఆయిల్ పామ్ పంట అని వివరించారు మండల ఉద్యాన విస్తరణాధికారి ఆళ్ల రాజశేఖర్ మాట్లాడుతూ ఉద్యానవన శాఖ నుండి రైతులకు 90 శాతం సబ్సిడీతో మొక్కలుఅందిస్తున్నామని 100% సబ్సిడీతో ఎస్సీ ఎస్టీ రైతులకు డ్రిప్పు పరికరాలు బీసీ సన్న చిన్న కారు రైతులకు 90% సబ్సిడీతో ఆయిల్ పామ్ పంటకు డ్రిప్పును అందిస్తున్నామని ఆయిల్ పామ్ పంట సాగు చేసే రైతులకు నాలుగు సంవత్సరాలు ఉద్యాన శాఖ నుండి ప్రతి సంవత్సరం ప్రోత్సాహం అందిస్తామని పండించిన పంట అమ్ముకోవడానికి 6 నుంచి 8 నెలల్లో ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ ప్రారంభమవుతుందని ప్రస్తుతానికి మార్కెట్లో టన్నుకు ఆయిల్ ఫామ్ గెల్ల ధర 19700 ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముత్తారం మండలవ్యవసాయ అధికారి అనుష వ్యవసాయ విస్తరణ అధికారులు హారిక శ్రీ లేక సప్న ప్రాథమిక సహకార సంఘం కార్యనిర్వాహక అధికారి ప్రసాద్ కంపెనీ ఫీల్డ్ స్టాఫ్ అజయ్ రంజిత్ ప్యాక్స్ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు ప్రజా ప్రతినిధులు రైతులు కంపెనీ స్టాప్ పాల్గొన్నారు

## అండర్ బ్రిడ్జి సమస్యలపై అధికారుల తక్షణ స్పందన!

## మురికి నీరు దారి మళ్లింపు, లైటింగ్ ఏర్పాటు... మున్సిపల్, రైల్వే అధికారులకు కృతజ్ఞతలు.

మెట్రో న్యూస్ రామగుండం.. రామగుండం అండర్ బ్రిడ్జి కింద నెలకొన్న తీవ్రమైన సమస్యలపై మున్సిపల్ మరియు రైల్వే అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించారు.

అండర్ బ్రిడ్జి కింద బయటి ఇళ్ల నుంచి వచ్చే మురికి డ్రైనేజీ నీరు నిలిచిపోవడం, అలాగే రాత్రివేళల్లో సరైన లైటింగ్ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు డివిజనల్ రైల్వే మెంబర్ అయిన అనమాస శ్రీనివాస్ సుమారు పది రోజుల క్రితం అధికారులకు మెమోరాండం సమర్పించారు.

ఆయన విజ్ఞప్తిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు మరియు రైల్వే అధికారులు వెంటనే సంయుక్తంగా చర్యలు చేపట్టారు. దీని ఫలితంగా, అండర్ బ్రిడ్జి వద్ద పేరుకుపోతున్న మురికి డ్రైనేజీ వాటర్ ను శాశ్వతంగా దారి మళ్లించడం జరిగింది. అంతేకాకుండా, ప్రజల రాకపోకల సౌకర్యార్థం లైటింగ్ సౌకర్యాన్ని (పవర్) కూడా కల్పించారు.

సమస్యను గుర్తించి వెంటనే స్పందించి పరిష్కరించిన మున్సిపల్ కమిషనర్, అధికారులకు మరియు రైల్వే అధికారులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. అధికారుల సత్వర స్పందన పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



# ముత్తారంలో వృద్ధుడు అనుమానాస్పద మృతి

**హత్యనా? లేక సాధారణ మరణమా?**
**మధ్యాహ్నం మూడు గంటలకు రాను అనంగా తండ్రిని తీసుకువెళ్లిన పెంచుకున్న కూతురు**
**తీసుకువెళ్లిన రోజే సాయంత్రంలోగా హార్ట్ ఎటాక్ తో మరణించాడని గ్రామంలో తెలిపిన కూతురు**
**రాత్రికి రాత్రే ముత్తారంకు తరలించి పొద్దుటిలోగా అంతక్రియలు పూర్తి చేసి చేతులు దులుపుకోవాలని చూసిన కూతురు**

**బంధువుల కంప్లైంట్ తో కథ అడ్డం తిరగడంతో గ్రామంలో నడిచిన ఐడ్రామా మధ్యలో మంథని కి తరలిన మృతదేహం**

ముత్తారం మెట్రో న్యూస్ముత్తారం మండల కేంద్రాలోనీ కుమ్మరి పల్లెకీ చెందిన వృద్ధుడి అనుమానాస్పద మరణం తీవ్ర చర్చనీయాంశంగా మారింది, కుమ్మరి పల్లెకు చెందిన సోన్నాయిల మదునయ్య ను శుక్రవారం రోజున మధ్యాహ్నం మూడు గంటల టైంలో పెంచుకున్న కూతురు ఆమె తమ్ముడు కలిసి తండ్రి రాను రాను అనంగా మధునయ్యను బలవంతంగా ఆటోలో మంథనికి తరలించారు సాయంత్రం ఏడు గంటల లోపు తండ్రికి హార్ట్ ఎటాక్ వచ్చి మరణించాడని ముత్తారానికి తరలించి పొద్దటిలోగా అంతక్రియలు పూర్తి చేయాలని తొందరపడగా ఆయన్ను బంధువుల్లో ఒకరు మంథనికి తీసుకెళ్లిన వెంటనే మరణం సంభవించినట్లు సమాచారం, అనంతరం మృతదేహాన్ని తిరిగి ముత్తారం గ్రామానికి తరలించడంతో అనుమానం వ్యక్తం చేశారు ఇది హత్యనా,లేక సాధారణ మరణమా అన్న అనుమానాలు పెరిగాయి, వృద్ధుడు ఏ పరిస్థితుల్లో మృతి చెందాడనే దానిపై గ్రామంలో ఉత్కంఠ నెలకొంది, మదునయ్య మృతదేహాన్ని మంథనికి ఎందుకు తీసుకెళ్లారు, అక్కడ ఏం జరిగింది, ఎవరి సమక్షంలో జరిగింది అన్న ప్రశ్నలు స్థానికుల్లో అనుమానాలను రేకెత్తిస్తున్నాయి, వృద్ధుడి మరణం వెనుక ఏమైనా అనుమానాస్పద పరిస్థితులు ఉన్నాయా అన్న దానిపై పలువురు సందేహాలు వ్యక్తం చేస్తుండగా, గ్రామస్థులు పూర్తి స్థాయిలో విచారణ చేయాలని కోరుతున్నారు, ఈ మరణం పై అనేక అనుమానాలు ఉన్నాయి కాబట్టి, అయోమయాలు చెలరేగిన నేపథ్యంలో మదునయ్య మరణానికి నిజమైన కారణం ఏమిటో పోలీసుల దర్యాప్తు వెలుగులోకి తేవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పారమిత వరల్డ్ స్కూల్‌లో డిజిటల్ లిటరసీ & ఆర్ట్ ఎగ్జిబిషన్



తిమ్మాపూర్, మెట్రో న్యూస్ బాలల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్‌లో డిజిటల్ లిటరసీ %ద% ఆర్ట్ ఎగ్జిబిషన్ అత్యంత విజయవంతంగా రెండు రోజులపాటు నిర్వహించారు. సుమారు 200 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులే తమ స్వతంత్ర ప్రతిభతో ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ మీడియా వంటి ఆధునిక అంశాలను విద్యార్థులు మోడల్స్, పోస్టర్లు రూపంలో ఆకర్షణీయంగా ఆవిష్కరించారు. అదేవిధంగా, విద్యార్థుల సృజనాత్మకత, కళాత్మక చాతుర్యాన్ని ప్రతిఫలించే వివిధ రకాల చిత్రాలు, చిత్రకళా కృతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తల్లిదండ్రులను, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాద్ రావు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రసూన, వి.యు.ఎం. ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, ఆర్ట్ టీచర్ చిరంజీవి చారి, కంప్యూటర్ ఉపాధ్యాయులు ఎ. సతీష్, ఉపాధ్యాయులు ,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కుక్క కరిచిన కేసుల్లో ప్రత్యేక పర్యవేక్షణ అవసరంలి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్, మెట్రో న్యూస్ కుక్క, కోతి కరిచిన వారికి చికిత్స పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శనివారం సందర్శించారు. చికిత్స కోసం వచ్చిన పలువురు వృద్ధులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు కావలసిన మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇస్తారని వారికి సూచించారు. వృద్ధురాలికి అవసరమైన మాత్రలను అందజేశారు. 40 సంవత్సరాలు దాటిన మహిళలకు విటమిన్, ఐరన్, కాల్షియం మాత్రలను పంపిణీ చేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. కుక్క, కోతి కరిచిన వారిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని, క్రమం తప్పకుండా చికిత్స అందిస్తూ కోర్సు పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ఆదేశించారు. చిన్నారుల నెలవారి టీకాలు, గర్భిణీల నాలుగు ఆరోగ్య పరీక్షలు 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు, ఇతర వైద్య సేవలను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విటమిన్ గార్డెన్లపై బయోసైన్స్ ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. పాఠశాలల్లో విటమిన్ గార్డెన్లను ఆకర్షణీయంగా ఏర్పాటు చేయడమే కాకుండా పండిస్తున్న కూరగాయలు, ఆకుకూరల్లో ఏ రకమైన విటమిన్లు, మినరల్స్ ఉన్నాయో విద్యార్థులకు తెలిసేలా ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. తీసుకునే ఆహార పదార్థాల ద్వారా శరీరానికి ఏ రకమైన విటమిన్లు అందుతాయో తెలియజేయడమే విటమిన్ గార్డెన్ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రతి పాఠశాలలో స్నేహిత బోర్డులు, విద్యార్థుల కెరియర్ చార్ట్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి ఉన్నారు.

## అడవి శ్రీరాంపూర్ లోని రామాలయంనీకీ అయ్యప్ప దేవాలయానికి విరాళం అందించిన ఎన్ఆర్ఐ దంపతులు

### దొడ్డ సమ్మయ్య శ్రీదేవి



ముత్తారం మెట్రో న్యూస్ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ సోదరుడు దొడ్డ సమ్మయ్య శ్రీదేవి దంపతులు శనివారం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయంనీకీ అయ్యప్ప స్వామి దేవాలయానికి ఎన్నారై సమ్మయ్య శ్రీదేవి దంపతులు విరాళం అందిస్తామని ముందుకు వచ్చి ఒక్క లక్ష యాభై వేల రూపాయలు విరాళం అందించినందుకు గ్రామంలోని ప్రజలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో సమ్మయ్య దంపతులకు శాలువా కప్పి సన్మానించారు ఈ సందర్భంగా సమ్మయ్య దంపతులు మాట్లాడుతూ అడవి శ్రీరాంపూర్ గ్రామంలో రామాలయం అయ్యప్ప దేవాలయం నిర్మించేందుకు కృషి చేస్తున్న గ్రామ ప్రజలకు వారి యొక్క శుభాభినందనలు తెలిపారు ఇలాంటి దేవాలయాలు కట్టడానికి ముందుకు వచ్చే గ్రామ ప్రజలకు మేము ఎల్లప్పుడూ ముందుండి మా వంతు సహాయ సహకారాలు చేస్తామని ఆ దంపతులు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతోపాటు పలువురు పాల్గొన్నారు

# జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## కమ్మ వనసమారాధనకు భారీ ఏర్పాట్లు



ఖమ్మంమెట్రో న్యూస్ నవంబర్ 15:ఖమ్మంలో ఆదివారం జరగనున్న కార్తీక మాస కమ్మ వనసమారాధనకు భారీ ఎత్తున ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈసారి కార్యక్రమం మరింత ఘనంగా, సమగ్రంగా నిర్వహించేందుకు కమ్మ మహాజన సంఘం ప్రత్యేక ప్రణాళికతో ముందుకొచ్చింది.వేదిక చుట్టుప్రక్కల 16 ఎకరాల్లో పూజా స్థలం, శివాలయం, సభావేదిక, సాంస్కృతిక కార్యక్రమాల వేదికలు, భోజనశాలలు, ఎన్టీఆర్ ఫోటో గ్యాలరీ, పిల్లలు%-%మహిళల కోసం ప్రత్యేక పోటీ ప్రాంగణాలు, కబడ్డీతో సహా పలు క్రీడల కోసం ప్రత్యేక మైదానాలు సిద్ధం చేశారు. వాహనాల రద్దీ దృష్ట్యా 45 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు.
వైరా రోడ్ నుంచి వచ్చే వాహనాలకు గొల్లగూడెం%-%కొత్తగూడెం రోడ్ ద్వారా ప్రత్యేక ఎంట్రీ మార్గం కల్పించారు. తోట ఎదురుగా కుడి వైపు పార్క్ చేసిన వాహనాలకు అశ్విని (ఆదిత్య) నర్సింగ్ స్కూల్ వెనుక నుంచి ఆర్టీసీ కాలనీ, మధురానగర్%-%1 మీదుగా గొల్లగూడెం రోడ్‌కు ఎగ్జిట్ మార్గం ఏర్పాటు చేశారు. తోట ఎడమవైపు పార్కింగ్ చేసిన వాహనాలు బృందావనం వెంచర్%-%ఎడ్గా వైపు నుంచి గొల్లగూడెం రోడ్‌కు వెళ్లేలా మార్గాలు ఏర్పాటు చేశారు. త్రీటౌన్, వన్‌టౌన్ ప్రాంతాలనుంచి వచ్చే వాహనాలకు అల్లిపురం రోడ్, చిన్న తోట ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ కల్పించారు.ఈ వనసమారాధనలో భక్తి కార్యక్రమాలు, దేవతారాధనలు, పిల్లల గేమ్స్, మహిళల పోటీలు, వంటల పోటీలు, ఫ్యాన్సీ డ్రస్, సాంస్కృతిక ప్రదర్శనలు, తెలుగు సంప్రదాయ కళలను ప్రతిబింబించే వినోద కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. అదనంగా, సినీ కళాకారుల సంగీత విభావరి, కబడ్డీతో సహా పలు క్రీడా పోటీలు కూడా నిర్వహించనున్నారు. సమాజంలో ఏకతా భావం, బంధుత్వం, పరస్పర అవగాహన పెంపొందించే వేదికగా కమ్మ వనసమారాధన రూపుదిద్దుకుంటోంది. కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో సభ్యులు, యువత, మహిళలు పాల్గొనే అవకాశం ఉంది.ఈ మహోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మేయర్ పునుకుల్ల నీరజ, వివిధ సంస్థల చైర్మన్లు, జిల్లా నాయకులు తదితరులు హాజరుకానున్నారు. కార్తీకమాస ఆధ్యాత్మికత, తెలుగు సంస్కృతి సారాన్ని ప్రతిబింబించేలా ఈ వనసమారాధన ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది.

### ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర



ఖమ్మం మెట్రో న్యూస్ నవంబర్ 15మానవ జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మధుమేహం - ఆరోగ్యకరమైన జీవన శైలిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మధుమేహం సైలెంట్ కిల్లర్ లాంటిదని, దీని నుంచి చిన్న, చిన్న జాగ్రత్తలు పాటించి మనల్ని, మన సన్నిహితులను కాపాడుకోవచ్చని అన్నారు. షుగర్ ను నిర్లక్ష్యం చేస్తే గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి తీవ్రమైన సమస్యలు వస్తాయని, షుగర్ శరీరంలో అన్ని అవయవాలను పాడు చేస్తుందని అన్నారు.ప్రతిరోజు కనీసం అరగంట సమయం నడకకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. షుగర్ నియంత్రణకు వైట్ రైస్ స్వీకరణ తగ్గించాలని, మన ఆహారంలో ఫ్రై ఐటెమ్స్ లేకుండా చూసుకోవాలని, మన పూర్వీకులు తినే రాగులు, జొన్నలు, చిరు ధాన్యాలు ఆహారంలో భాగం చేసుకోవాలని అన్నారు.
చిన్నపిల్లల్లో కూడా మధుమేహం వస్తుందని, పిల్లలు ఎక్కువగా ఫోన్ వాడకుండా ఔట్ డోర్ గేమ్స్ ఎక్కువ ఆడాలని అన్నారు.దైనందిన జీవితలో మనం చేసే స్వల్ప మార్పులతో మన ఆరోగ్యం బాగు పడుతుందని, భవిష్యత్తులో డయాలసిస్, గుండె సంబంధిత చికిత్సలు చేసుకోవాల్సిన అవసరం ఉండదని అన్నారు. ప్రజలు రెగ్యులర్ గా షుగర్, బీపి చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు మాట్లాడుతూ మధుమేహం వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 55 వేల 829 మంది షుగర్ పేషెంట్ లను గుర్తించి మందులు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నామని అన్నారు.డిప్యూటీ డీఎంహెచ్ఓ చందు నాయక్ మాట్లాడుతూలి మధుమేహం వచ్చిన 100 మందిలో 50 మంది నిర్ధారణ కాకపోవడం, తగిన జాగ్రత్తలు మందులు వాడకపోవడం వల్ల తీవ్రంగా ఆరోగ్యం దెబ్బతింటున్నారని అన్నారు. మన ఆహార అలవాట్లు మార్చుకొని షుగర్ వ్యాధి నియంత్రించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి మండలంలో మధుమేహం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజు ఉదయం కనీసం అరగంట సమయం వాకింగ్ చేయాలని, అన్నం తగ్గించాలని, చిరు ధాన్యాలు, కూరగాయలు ఎక్కువగా స్వీకరించాలని అన్నారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లో జిల్లా కలెక్టర్ వైద్య పరీక్షలు చేయించుకొని మహిళా మార్ట్ ద్వారా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసినఆరోగ్యకరమైన సహజసిద్ధమైన ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్ ను సందర్శించారు. అంతకుముందు ఎస్.ఆర్. గార్డెన్స్ నుండి కలెక్టరేట్ వరకు మధుమేహ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లు ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు.
ఉదయం డయాబెటిస్ రోగులకు కలెక్టరేట్ లో వైద్య పరీక్షలు చేసి సంబంధిత డాక్టర్లచే మధుమేహం రాకుండా, వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన నియంత్రణ జాగ్రత్తలపై పూర్తిగా అవగాహన కల్పించారు.
సమాచార శాఖ సాంస్కృతిక సారధి కళాకారులచే మధుమేహం, ఆరోగ్యకరమైన జీవన శైలిపై ఆట, పాటల ద్వారా వివరిస్తూ అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్, వైద్యాధికారులు డా. గణేష్, డా. సీతారాం, డా. వేణుగోపాల్, వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ఫ్యాకల్టీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణి

మధిర మెట్రో న్యూస్ నవంబర్ 15:ఖమ్మం జిల్లా మధిర మండల పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ జవ్వాజిమాజీ కేంద్ర మంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి గారి కృషితో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి సహకారంతో సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు నక్కులూరి స్వప్న-19500 వి వెంకటేశ్వర్లు-17500ఈరోజు మధిర శ్రీమతి రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో జవ్వాజి ఆనందరావు చెక్కులు ఇచ్చి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకి వైద్య ఖర్చులకోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి కృషితో పేద ప్రజలకు నిధులు మంజూరు చేయడం చాలా సంతోషకరమైన తెలిపినారు. ఈ చెక్కులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి మరియు మాజీ కేంద్ర మంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి గారికి, మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు పెద్దలు శ్రీ తుమ్మల నాగేశ్వరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.



ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకట రవి, మండల నాయకులు ఆవల గురుబ్రహ్మం, జల్లేపల్లి ప్రసాద్, బాధ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొని చెక్కులు పంపిణీ చేసినారు.

## సమయపాలన పాటించని అంగన్వాడి టీచర్లు

### అంగన్వాడీ కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కరువు




అన్నపురెడ్డిపల్లి (మెట్రో న్యూస్):అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం లో పలు గ్రామాలలో ఉన్న అంగన్వాడీ సెంటర్లలో అంగన్వాడీ టీచర్స్ సమయపాలన పాటించడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు టీచర్స్ ఉండాల్సి ఉండగా, వారు సమయానికి రాకుండా ఇష్టానుసారంగా వస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలాగైతే అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు చదువులు ఎలా కొనసాగుతాయని స్థానిక ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేఏసీలో

### పాల్వంచవాసులకు కీలక బాధ్యతలు

### జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్




కొత్తగూడెం ఆర్ సి (మెట్రో న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీలో పాల్వంచకు చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, రాజకీయ, ఇతర వర్గాలలో యాక్టివ్‌గా ఉన్న పలువురికి జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కీలక బాధ్యతలు అప్పగించినట్లు వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ తెలిపారు. శనివారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. జేఏసీ జిల్లా గౌరవాధ్యక్షులుగా భూక్య రమేష్ రాథోడ్, బానోత్ రాములు, ప్రధాన కార్యదర్శులుగా బానోత్ బాలు నాయక్, భూక్య చందు నాయక్, జేఏసీ కో కన్వీనర్లుగా గుగులోత్ భద్రు నాయక్, బానోత్ భరత్, భట్టు మంజుల, తేజావత్ రాములు నాయక్, శంకర్ సాధు, బానోత్ నాగేశ్వరరావు, బాబులాల్ నాయక్, సపావట్ బాలకృష్ణ భూక్య గిరి ప్రసాద్ , భూక్య శంకర్ , బాదావత్ నాగేశ్వరరావు , ఆంగోత్ బాలాజీ , జరుపుల పరమేష్ ,నియమించినట్లు తెలిపారు. బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో నిర్వహించే ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చైర్మన్

## నవభారత నిర్మాణం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్

### ఆయన బాటలో ప్రతి ఒక్కరు పయనించాలి

### యూనిటీ మార్చ్ పాదయాత్ర ప్రారంభించిన కలెక్టర్ జితేష్ పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(మెట్రో న్యూస్):నవభారత నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆయన అడుగుజాడలలో ప్రతి ఒక్కరు పయనించాలని అలాగే జన్జాతీయ గౌరవ దివస్, బిర్సా ముండ జయంతి జరుపుకోవడం కూడా గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు.
సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైల్వే స్టేషన్ ఆవరణంలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ ఖమ్మం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ హాజరై సర్దార్ వల్లభాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి ఐక్యత పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి ప్రతి పౌరుడు దేశీయ ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని దేశానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిచే ఐక్యత(ఆత్మ నిర్భర్భారత్) ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మేరా యువభారత్ ఖమ్మం జిల్లా అకౌంట్స్ అధికారి కె.భాను చందర్ మాట్లాడుతూ యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం మేరా యువ భారత్ ఆధ్వర్యంలో "యూనిటీ మార్చ్ 2025" అనేది సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించబడే ఒక కార్యక్రమం అని అన్నారు. ఈ మార్చ్, ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిని జరుపుకుంటూ దేశ ఐక్యతను చాటి చెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి.షేక్ అబ్దుల్ రెహ్మాన్, డి.వై.స్.ఓ పరంధామ రెడ్డి, ఎన్.సి.సి నయాబ్ సుబేదార్ లక్ష్మణ్, జిల్లా ఎన్.ఎస్.ఎస్ కన్వీనర్ డాక్టర్ వేముల కామేశ్వరరావు, ఇడి కాలేజీ ప్రిన్సిపాల్ పి.పద్మ, మేరా యువభారత్ ఖమ్మం జిల్లా ఎకౌంట్స్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.భాను చందర్, కన్వీనర్ పి.భిక్షపతి, కో-కన్వీనర్ బి.గోపికృష్ణ, బి.ప్రభాకర్ రెడ్డి, జాగృతి యూత్ అసోసియేషన్ సయ్యద్ షారుక్ ఇమ్రాన్, మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిర్సా ముండా ఆశాల సాధనకు కృషి చేయాలి



మెట్రో న్యూస్,ఏన్కూర్, నవంబర్ 15: గిరిజనుల ఆరాధ్య దైవమైన బిర్సా ముండా ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిఎస్ నాగేశ్వరావు కోరారు. మండల పరిధిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూల పోచారం పాఠశాలలో శనివారం బిర్సా ముండా150వ జయంతిని ఘనంగా నిర్వహించారు. బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బిర్సా ముండా ఒక గొప్ప ఆదివాసి గిరిజన నేత అని, స్వాతంత్ర్య సమరయోధుడు, ధర్మబోధకి ప్రతీకగా నిలిచారన్నారు. బ్రిటిష్, జమీందారుల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహాపురుషుడు అన్నారు. హక్కులు, సంప్రదాయాల పరిరక్షణకు ఐక్యంగా ఉండాలని, విద్య, ఆధ్యాత్మికత, ఆరోగ్యం గురించి ప్రబోధించిన గొప్ప నాయకుడని,అడవిని, ఆదివాసుల్ని, దోపిడీ చేస్తున్న బ్రిటీష్ పాలనా దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. సామాజిక మార్పు పట్ల అవగాహన పెంచే ఆయన గిరిజన ప్రజల కోసం ఒక ఆధ్యాత్మిక నాయకుడిగా ఎదిగాడని, ఆయనను చాలా మంది ధర్తీ ఆభా (భూమాత కొడుకు) అని పిలిచేవారు అన్నారు. బిర్సా ముండాను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులని కోరారు. విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ బి.రవి, ఉపాధ్యాయులు బి.శోభన్, బి.రవి, కె.శ్యామల, వి.రమేష్, బి.సింగ్యా, ఏ సుస్మీత,డి.వెంకటరమణ, జె.నాగేశ్వరరావు,ఎం. చంద్రరావు, టి.హరియా నాయక్,డి.ఉష శ్రీ, సౌందర్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 18న నాయి బ్రాహ్మణుల వనమహోత్సవం

□ నాయి బ్రాహ్మణ కుల బంధువులారా..
వేలాదిగా తరలిరండి
□ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి
□ ఆత్మీయత, అనురాగాలకు వేదికగా నాయి బ్రాహ్మణల కార్తీకమాస వనసమారాధన
□ ఆధ్యాత్మిక, ఆహ్లాదం, ఐక్యమత్యమే లక్ష్యంగా కుటుంబ సమేతంగా తరలిరావాలి
□ ఉద్యోగ సంఘ నాయకులు దేవరకొండ సైదులు

ఖమ్మంమెట్రో న్యూస్ సెప్టెంబర్ 15: ఆత్మీయత, అనురాగాలకు వేదికగా ఈనెల 18న మంగళవారం ఖమ్మం నగరం గొల్లగూడెం రోడ్డులో గల చెరుకూరి వారి మామిడితోటలో నాయి బ్రాహ్మణుల కార్తీకమాస వనసమారాధన కార్యక్రమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణులు కుటుంబ సమేతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి, ఉద్యోగ సంఘ నాయకులు దేవరకొండ సైదులు నాయి, మాజి మార్కెట్ వైస్ చైర్మన్ కొలిపాక బాబురావు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆధ్యాత్మికత, ఆహ్లాదం, ఐక్యమత్యమే లక్ష్యంగా నవంబర్ 18న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మణులందరూ ఒక కుటుంబంగా ఒక దగ్గరకు రావడం గొప్ప ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి అన్నారు. ఇది భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సంవత్సరం మొదలుకొని ప్రతి సంవత్సరం జరిగే వనమహోత్సవాలు నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి వేదిక అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ వనమహోత్సవంలో పిల్లలు, మహిళలు, యువత పాటలు, ఆటలు, కేరింతలతో మంగళవారం సరదాగా గడిచిపోయి వచ్చే ఐదు వేల మంది నాయి బ్రాహ్మణులకు శాశ్వతంగా గుర్తుండాలన్నారు. నాయి బ్రాహ్మణులు ప్రతి ఒక్కరూ ఇది నా కుటుంబ వనమహోత్సవం అనుకొని ప్రతి ఒక్కరిని తరలించేందుకు, మన బలం, మన ఐక్యతను చాటి చెప్పాలన్నారు.

## 18న నాయి బ్రాహ్మణుల వనమహోత్సవం

-నాయి బ్రాహ్మణ కుల బంధువులారా..
వేలాదిగా తరలిరండి
- నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి
- ఆత్మీయత, అనురాగాలకు వేదికగా నాయి బ్రాహ్మణల కార్తీకమాస వనసమారాధన
- ఆధ్యాత్మిక, ఆహ్లాదం, ఐక్యమత్యమే లక్ష్యంగా కుటుంబ సమేతంగా తరలిరావాలి
- ఉద్యోగ సంఘ నాయకులు దేవరకొండ సైదులు




ఖమ్మంమెట్రో న్యూస్ సెప్టెంబర్ 15: ఆత్మీయత, అనురాగాలకు వేదికగా ఈనెల 18న మంగళవారం ఖమ్మం నగరం గొల్లగూడెం రోడ్డులో గల చెరుకూరి వారి మామిడితోటలో నాయి బ్రాహ్మణుల కార్తీకమాస వనసమారాధన కార్యక్రమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణులు కుటుంబ సమేతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి, ఉద్యోగ సంఘ నాయకులు దేవరకొండ సైదులు నాయి, మాజి మార్కెట్ వైస్ చైర్మన్ కొలిపాక బాబురావు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆధ్యాత్మికత, ఆహ్లాదం, ఐక్యమత్యమే లక్ష్యంగా నవంబర్ 18న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మణులందరూ ఒక కుటుంబంగా ఒక దగ్గరకు రావడం గొప్ప ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి అన్నారు. ఇది భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సంవత్సరం మొదలుకొని ప్రతి సంవత్సరం జరిగే వనమహోత్సవాలు నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి వేదిక అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ వనమహోత్సవంలో పిల్లలు, మహిళలు, యువత పాటలు, ఆటలు, కేరింతలతో మంగళవారం సరదాగా గడిచిపోయి వచ్చే ఐదు వేల మంది నాయి బ్రాహ్మణులకు శాశ్వతంగా గుర్తుండాలన్నారు. నాయి బ్రాహ్మణులు ప్రతి ఒక్కరూ ఇది నా కుటుంబ వనమహోత్సవం అనుకొని ప్రతి ఒక్కరిని తరలించేందుకు, మన బలం, మన ఐక్యతను చాటి చెప్పాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఉద్యోగ సంఘ నాయకులు జిడుగు వెంకటరామకృష్ణ, జిల్లా నాయకులు నంద్యాల నరసింహారావు, రావులపాటి శ్రీనివాస్, సంఘం గౌరవ సలహాదారులు సూత్రాల శ్రీనివాసరావు నాయి, దోమకొండ నాగేశ్వరరావు నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు తుపాకుల కృష్ణ నాయి, శ్రీరాముల సైదులు నాయి, శ్రీపతి రామనాథం నాయి, కొలిపాక రాఘవేంద్రరావు నాయి, సహాయ కార్యదర్శి సురభి సందీప్ నాయి, కోశాధికారి అద్దంకి పాపారావు నాయి, ప్రచార కార్యదర్శి చిట్యాల సైదాబాబు నాయి, స్టీరింగ్ కమిటీ సభ్యులు గరిడేపల్లి నవీన్ నాయి, సభ్యులు మాదారపు భిక్షం నాయి తదితరులు పాల్గొన్నారు.

మెట్రో
జిల్లాలు
మెదక్
సిద్దిపేట
సంగారెడ్డి
9
ఉమ్మడి మెదక్
హైదరాబాద్ ఆదివారం నవంబర్ 16 2025

# వృద్ధులు మన సమాజం యొక్క అమూల్యమైన సంపద

**-జిల్లా అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్**
**-మహిళా శిశు వయోవృద్ధులు దివ్యాంగుల, ట్రాన్స్ జెండర్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం**




మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో:మహిళా శిశు వయోవృద్ధులు దివ్యాంగుల ట్రాన్స్ జెండర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో భాగంగా సంగారెడ్డి జిల్లా సీనియర్ సిటిజెన్స్ వాగ్దాన్ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... వృద్ధులు మన సమాజం యొక్క అమూల్యమైన సంపద. వారి అనుభవం, జీవన జ్ఞానం భవితరాలకు దారి చూపే మార్గదర్శకం. స్థిరమైన ప్రగతికి సీనియర్ సిటిజెన్స్ యొక్క ఆలోచనా పటిమ, అనుభవం బలమైన ఆధారంగా నిలుస్తాయని, సమాజ అభివృద్ధికి తోడ్పడతాయని అన్నారు. భారతదేశంలో వృద్ధుల జనాభా శాతం నిరంతరం పెరుగుతున్నప్పటికీ, వారు ఎదుర్కొంటున్న కుటుంబ, ఆస్తి, ఆరోగ్య సంబంధిత సమస్యలు కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆధునిక సమాజ మార్పులకు అనుగుణంగా కుటుంబ వ్యవస్థలు మారిపోవడం వల్ల వృద్ధులపై నిర్లక్ష్యం, ఒంటరితనం పెరుగుతున్నాయన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకురావడం, పెన్షన్ పథకాలు, ఆస్తి హక్కుల రక్షణ, వృద్ధాశ్రమాల ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. కొంతమంది ఎన్జీవోలు కూడా వృద్ధుల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం ప్రశంసనీయం అని అన్నారు. తల్లిదండ్రుల, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని సూచించారు. వృద్ధుల సంరక్షణలో ఎక్కడైనా సమస్యలు ఉంటే మహిళా, శిశు సంక్షేమ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి కే. లలిత కుమారి మాట్లాడుతూ... తల్లిదండ్రులను మానసికంగా లేదా శారీరకంగా వేధించే ఘటనలు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 14567కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి కౌన్సిలింగ్ ద్వారా సమస్య పరిష్కారం దిశగా శాఖ చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య అధికారి డాక్టర్ వసంత రావు, డాక్టర్, నాగ నిర్మల, ప్రోగ్రాం ఆఫీసర్ మదర్ అండ్ చైల్డ్ కేర్ డాక్టర్ శశాంక్, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఇమ్యునైజేషన్ అండ్ వ్యాక్సిన్, యూత్ అండ్ స్పోర్ట్స్ వెల్ఫేర్ ఆఫీసర్ కాసిం బేగ్, డిఆర్డిఓ పెన్షన్ విభాగం షహవర్ బేగం, బాలల సంరక్షణ అధికారి రత్నం, వయోవృద్ధులు దివ్యాంగులు శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్, మహిళా సాధికారత సమన్వయకర్త పల్లవి కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమెరా సహిష్ట, తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



మెట్రో న్యూస్ రాయికోడ్:మండలంలోని పిపడ్ పల్లి గ్రామంలో శనివారం మంత్రిదామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ ఈ కార్యక్రమంలో రాయికోడ్ ఏయంసి వినయ్ కుమార్, నల్లంపల్లి సొసైటీ చైర్మన్ నాగిశెట్టి పాటిల్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.నర్సింలు,మండల కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ అధ్యక్షుడు ఎ.ప్రభాకర్,మాజీ యంపిటిసిలు మహంకాళి,కృష్ణ,నాయకులు సుభాష్ పాటిల్, బసంతి, ర్ ప్ క్, రాజు కురుమ,విరేశం,హైమద్,బసులింగప్ప లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కొల్లూరు సర్వీస్ రోడ్డు సమస్యను పరిష్కరించండి.



(మెట్రో న్యూస్) రామచంద్రపురం:పటాన్చెరు నియోజవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నెంబర్ 2 వద్దగల సర్వీస్ రోడ్డు సమస్యను పరిష్కరించాలని నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ డిమాండ్ చేశారు. నిరంతరం లక్షలాది మంది ఉద్యోగులు ప్రజలు ఈ రోడ్డు గుండా ప్రయాణిస్తారని అక్కడ సర్వీస్ రోడ్డు మరియు రైల్వేఒవర్ బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మార్గం గుండా ప్రయాణించే సమయంలో రద్దీ ఎక్కువగా ఉన్నా ఏదైన కారణంచేత వాహనాలు చెడిపోయిన పెద్ద ఎత్తున ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడి ఉద్యోగులు అవస్థలు పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు స్పంధించి సర్వీస్ రోడ్డు పనులను త్వరగా పూర్తిచేయించాలని మెట్టుశ్రీధర్ కోరారు.

## మహిళలకు అక్షరాస్యతగా తీర్చిదిద్దాలి..





మెట్రో న్యూస్ హత్నూర నిరక్షరాసులైన మహిళలకు అక్షరాస్యతగా తీర్చిదిద్దాలని హెచ్.డి.ఏపీఎం. వెంకటేష్ అన్నారు. హత్నూర మండల కేంద్రంలో మండల సమైక్య ఆధ్వర్యంలో ఉల్లాస్ మరియు టాస్ పై చదువు రాని మహిళలకు అక్షరాస్య నేర్పించుటకు శనివారం వి ఓ ఏ. ఓబీలను శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెచ్.డి.ఏపీఎం. వెంకటేష్ హాజరైన మాట్లాడుతూ గ్రామాల్లోని గ్రామ మహిళా సంఘాల్లో ఉన్న మహిళలకు చదువు వచ్చే విధంగా వారికి నేర్పించాలని ఆయన అన్నారు. మహిళల సభ్యులు చదువు వచ్చి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివో.ఓబిలు.వి ఓ ఏ.లు. సీసీలు. ఏపీఎం రాజశేఖర్ సీఆర్పీలు. మరియు ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ వెంకటరెడ్డి ఉన్నారు.

# ఆదివాసీ సమాజానికి మార్గదర్శి బిర్సా ముండా

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెట్రో న్యూస్ మెదక్ ప్రతినిధి భగవాన్ బిర్సా ముండా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు ఆయన 150వ జయంతిని స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో శనివారం ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్ నగేష్ లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలు వేసి, జ్యోతి వెలిగించి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ

భారత దేశాలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు బిర్సా ముండా త్యాగాలను, ఆదర్శాలను గుర్తుచేశారు.

ఆయన జీవితమే ఆదివాసీ హక్కుల సాధనకు, స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తి దాయకం అన్నారు.బిర్సా ముండా పోరాటం భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుల్లో ఒక వినూత్న ఘట్టంగా చరిత్రలో నిలిచిపొతరన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిసిఓ ఎల్లయ్య ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నీలిమ, విద్యార్థులు, సిబ్బంది దళితులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్



మెట్రో న్యూస్ /జిన్నారం : మున్సిపల్ పరిధిలోని హిమమ్ నాగారం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను నూతనంగా నిర్మించుకున్న లబ్ధిదారుల గృహాలను తాసిల్దార్ దేవదాస్ మున్సిపల్ కమిషనర్ తిరుపతి హౌసింగ్ అధికారి వసుధ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి రేవంత్ సర్కారు పేదల సొంతింటి కలను నెరవేర్చారని లబ్ధిదారులు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై హనుమంతు మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ అమ్మకు అక్షరమాల కార్యక్రమంపై శిక్షణ



మెట్రో న్యూస్ రాయికోడ్:డ్వాక్రా సంఘాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్ననిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చేపట్టిన ఉల్లాస్అమ్మకు అక్షరమాల కార్యక్రమం విజయవంతం కొరకు శుక్రవారం సంగారెడ్డి రాయికోడ్ మండలంలోని ఐకేపీ భవనంలో మండల వివోఏలు,వివోలు,ఓబీ లకు రాష్ట్ర సీనియర్ సీఆర్పీ లచే ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సీనియర్ సీఆర్పీ కృష్ణవేణి మాట్లాడుతూ మన సంఘాల ద్వారా నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దలని ఈ బాధ్యత ప్రతి గ్రామంలోనివివోఏలు,వివోలు,ఓబీలు తీసుకోవాలని అలాగే ఏపీఎం,సీసీలు వారికి సలహాలు సూచనలు ఇస్తూ ఉల్లాస్అమ్మకు అక్షరమాల కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం బాలకృష్ణ,సీసీలు విద్యరాణి,యాదగిరి,శ్రీనివాస్ రెడ్డి,పద్మ ,శివయ్య,ఎస్ఎన్ అంజయ్య,అకౌంటెంట్ శ్రీదేవి పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఉత్సాహంగా వనభోజన కార్యక్రమం

**-ముఖ్యఅతిథిగా హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు చింతా సాయినాథ్**



మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో:సంగారెడ్డి పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వనభోజన కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తనయుడు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు చింతా సాయినాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పద్మశాలి బంధువులు, సంఘ పెద్దలను చింతా సాయినాథ్ ఆప్యాయంగా పలకరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు, పెద్దలకు, యువతకు ధన్యవాదాలు తెలుపుతూ.. సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేయాలని అయన సూచించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘ ప్రతినిధులు చింతా సాయినాథ్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆటలు పాటలతో కార్యక్రమం వనభోజన వేడుక సందడిగా ముగిసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్ర రావు, సోమ చంద్రశేఖర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు పండరి, అధ్యక్షులు హరిహర కిషన్, ప్రధాన కార్యదర్శి అశోక్, పట్టణ అధ్యక్షులు కృష్ణ, సత్యనారాయణ, మంజుల, నాగలక్ష్మి, నాయకులు యాదగిరి, సోమ రమేష్, పుండరీకం, సాయిప్రసాద్, శ్రీశైలం, గడ్డం శ్రీశైలం, శ్రీనివాస్, బలరాం, జనార్ధన్, రాజేంద్ర ప్రసాద్, శ్రీధర్, లక్ష్మణ్, మాణిక్ ప్రభు, గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నిక విజయంతో సంబరాలు చేసుకున్నా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



మెట్రో న్యూస్ రాయికోడ్:జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం సంగారెడ్డి జిల్లా,మండల కేంద్రమైన రాయికోడ్ లో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు బాణసంచా కాలుస్తూ,మిఠాయిలు తినిపించుకుంటు విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో శ్రీ వీరభద్రేశ్వరస్వామి ఆలయ స్వామి చైర్మన్ ప్రభాకర్ కుల్కర్ణి,మండల పార్టీ అధ్యక్షుడు బి.నర్సింలు, మాజీ సర్పంచ్లు కేదార్ నాథ్ పాటిల్,సతీష్ సౌకారీ,నాయకులు బసంతి, ప్రభాకర్,లస్మన్న,రాజు, వేంకటేశం,శంఖర్,దుర్గష్ తదితరులు పాల్గొన్నారు

# శాంతి భద్రతల పరిరక్షణలో వివిధ ప్రాంతాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ -జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్





మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో:జిల్లా ప్రజల శాంతి భద్రతలే ప్రథమ కర్తవ్యమని, జిల్లా వ్యాప్తంగా ప్రజా శాంతికి భంగం కలిగించే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా కమ్యూనిటీ కాంటాక్ట్, నాకాబందీ వంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. ఇందులో భాగంగానే జిల్లా ఎస్పీ ఆదేశానుసారం పటాన్ చెర్వు పోలీస్ స్టేషన్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీ, రామేశ్వరం బండా గ్రామంలో ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు చెందిన వలసదారులు అధిక సంఖ్యలో నివాసం ఉంటున్నారని, వివిధ రాష్ట్రాల, జిల్లాలకు చెందిన వ్యక్తులు నివసించడం వలన నేరస్తులు తలదాచుకొనే అవకాశం ఉంటుందని, ఈ ప్రదేశంలో దొంగిలించిన ఆస్తులు, అనుమానాస్పద వస్తువులు నిల్వ చేయడానికి అవకాశం ఉంటుందని, పటాన్ చెర్వు డిఎస్పీ ప్రభాకర్ ఆధ్వర్యంలో సుమారు 220 మంది పోలీసులతో మొత్తం కాలనీని 4 భాగాలు అవుటర్ కార్డన్లు, హోల్డింగ్ పాయింట్, కట్-ఆఫ్ పాయింట్లు, శోధనా బృందాలుగా విభజించి ఉదయం 4.30 గంటలకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ సర్చ్ లో 205 మంది అనుమానితులను పాపిలాన్ డివైజ్ ద్వారా పరీక్షించి, అందులో 4 - వ్యక్తులు గతంలో నేర చరిత్రని వ్యక్తులను గుర్తించడం జరిగిందన్నారు. 62 మోటార్ సైకిళ్లు, 17 ఆటోలు, ఒక కారు అనుమానాస్పదంగా స్వాధీనం చేసుకొని, 15 వాహనాలకు జరిమానా విధిస్తూ, 17 వాహనాల పెండింగ్ చలాన్లు క్లియర్ చేయించడం జరిగిందన్నారు. జహీరాబాద్ ఇతర రాష్ట్రాలతో సరిహద్దును కలిగి ఉండటం వలన వివిధ రకాల నేరస్తులు తలదాచుకొనే అవకాశం ఉంటుందని, ఈ ప్రదేశంలో దొంగిలించిన ఆస్తులు, అనుమానాస్పద వస్తువులు నిల్వ చేయడానికి అవకాశం ఉంటుందన్న ఉద్దేశ్యంతో జిల్లా అదనపు ఎస్పీ రఘునందన్ ఆధ్వర్యంలో జహీరాబాద్ డిఎస్పీ సైదానాయక్, ఇన్స్పెక్టర్స్, సబ్-ఇన్స్పెక్టర్స్, సిబ్బంది మొత్తం 150 మందితో జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో ఈ రోజు ఉదయం 5 గంటలకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి, సరైన పత్రాలు లేని అనుమానాస్పద వాహనాలు 32 బైకులు, 14 ఆటోలు, 2 కార్స్ ను స్వాధీన పరచడం జరిగిందన్నారు. ఈ కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రామ్ లో భాగంగా ప్రజలకు సైబర్ క్రైమ్, ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల నేరాల గురించి అవగాహన కల్పించారు. జిల్లా ప్రజలు మీ ప్రాంతాలలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులను గాని, అనుమానాస్పద వస్తువులను గమనించిన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్లో సమాచారం అందించవలసిందిగా జిల్లా ఎస్పీ సూచించారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం ₹ 2,71,533



మెట్రో న్యూస్ బెజ్జంకి: శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం హుండీలు శనివారం ఓపెన్ చేయగా ఆదాయం రెండు లక్షల 71 వేల 533 రూపాయల వచ్చినట్లు ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి కొమ్మెర శ్రీధర్ రెడ్డి, చైర్మన్ జెల్లా ప్రభాకర్, ధర్మకర్తలు గుబిరె చంద్రం ,ధోనే శ్యామ్ బర్ల రాజయ్య,బెజుగం ప్రసాద్, పూజారి మధుసూదనాచారి , శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఏపీ పాలసీలు అద్భుతం... సీఎం చంద్రబాబును ప్రశంసించిన రేమాండ్స్

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతి పథంలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా జరుగుతున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు పలు కీలక ప్రకటనలు చేశారు. రాష్ట్రంలో ప్రముఖ పారిశ్రామిక టౌన్‌షిప్‌గా ఉన్న శ్రీసిటీకి అదనంగా 6 వేల ఎకరాల భూమిని కేటాయించనున్నట్టు వెల్లడించారు. శ్రీసిటీని రాష్ట్ర అభివృద్ధికి ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. సదస్సు రెండో రోజైన శనివారం సీఎం చంద్రబాబు పలు కార్యక్రమాల్లో పాల్గొని, రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిపై తన దార్శనికతను ఆవిష్కరించారు.సీఐఐ సదస్సు నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు, రేమాండ్స్ గ్రూప్‌కు చెందిన 3 ప్రాజెక్టులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, శ్రీసిటీలో ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించిన 5 కంపెనీలను లాంఛనంగా ప్రారంభించారు. శ్రీసిటీలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన పలు సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం తరపున అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకున్నారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "భారతదేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక టౌన్‌షిప్ శ్రీసిటీ. డైకెన్, ఇసుజు, క్యాడ్బరీ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఇక్కడి నుంచే తమ ఉత్పత్తులను ప్రపంచానికి అందిస్తున్నాయి. మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు శ్రీసిటీకి రావాలి. ఇప్పటికే బెల్జియం, జపాన్, యూకే, జర్మనీ, ఆస్ట్రేలియా వంటి దేశాలకు చెందిన హెల్త్‌కేర్, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, మెడికల్ పరికరాల కంపెనీల నుంచి రూ.8.87 లక్షల కోట్ల పెట్టుబడులకు అనుమతులు ఇచ్చాం" అని తెలిపారు.గత రెండు రోజులుగా జరిగిన సదస్సులో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, మొత్తంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని చంద్రబాబు వివరించారు.

"త్వరలోనే శ్రీసిటీకి మరో 6 వేల ఎకరాల భూమిని అందుబాటులోకి తెస్తాం. రాబోయే రోజుల్లో 50కి పైగా దేశాలకు చెందిన కంపెనీలు శ్రీసిటీ నుంచి పనిచేస్తాయి. తద్వారా 1.50 లక్షల మందికి ఉద్యోగాలు లభించి, శ్రీసిటీ ఒక అభివృద్ధి మోడల్‌గా మారుతుంది. దీని సమీపంలోనే ఒక




ఎయిర్‌స్ట్రిప్ నిర్మించే ఆలోచన కూడా ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం శ్రీసిటీ తరహా మోడల్స్ రాష్ట్రంలో మరిన్ని రావాలి. దేశంలోనే తొలిసారిగా పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఏపీ ప్రభుత్వం ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేస్తోంది. 2028 నాటికి శ్రీసిటీని దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక ప్రాజెక్టుగా మారుస్తాం" అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు.

రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. "2014-19 మధ్య కాలంలోనే కియా కార్ల ఫ్యాక్టరీని సీమకు తెచ్చాం. ఇప్పుడు అదే ప్రాంతంలో డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ వంటివి ఏర్పాటు చేస్తున్నాం. ఏరోస్పేస్, డిఫెన్స్ కారిడార్లు కూడా రాబోతున్నాయి. అనంతపురం జిల్లాకు రేమాండ్స్ సంస్థ రావడం శుభపరిణామం. కియా సమీపంలోనే రేమాండ్స్ ఆటో కాంపోనెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న లక్ష్యాన్ని వచ్చే 3-4 ఏళ్లలోనే చేరుకుంటాం. రేమాండ్స్ సంస్థ 2027 నాటికి తమ ప్రాజెక్టులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చింది. విమానాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో రేమాండ్స్ ఉత్పత్తులు తయారు చేయడం అభినందనీయం" అని అన్నారు.

రేమాండ్స్ గ్రూప్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంస్థ ప్రతినిధి గౌతమ్ మైనీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాలను ప్రశంసించారు. "ఏపీలో పరిశ్రమలకు అనుమతులు చాలా వేగంగా లభిస్తున్నాయి. ఇక్కడి పారిశ్రామిక విధానాలు ఎంతో అనుకూలంగా ఉన్నాయి. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా మేము ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లోకి అడుగుపెట్టాం. ఈ రంగాల్లో మా గ్రూప్ మరింత బలోపేతం అవుతుంది" అని ఆయన వివరించారు.రేమాండ్స్ గ్రూప్ రాష్ట్రంలో మొత్తం రూ.1,201 కోట్ల పెట్టుబడితో మూడు ప్రాజెక్టులను అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయనుంది. రాప్తాడులో రూ.497 కోట్లతో సిల్వర్ స్పార్క్ అపారెల్ పార్క్, గుడిపల్లిలో రూ.441 కోట్లతో ఆటో కాంపోనెంట్ ప్లాంట్, టెకులోడు వద్ద రూ.262 కోట్లతో ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్లను నెలకొల్పనుంది. వీటి ద్వారా ప్రత్యక్షంగా 6,500 మందికి ఉద్యోగాలు రానున్నాయి. మరోవైపు, శ్రీసిటీలో ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా రంగాల్లో 12 ప్రాజెక్టుల ఏర్పాటుకు రూ.2,320 కోట్ల విలువైన ఎంఓయూలు కుదిరాయి. ఈ పెట్టుబడుల ద్వారా మరో 12,365 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సీఎస్ కె.విజయానంద్, శ్రీసిటీ ఎండీ రవి సానారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విశాఖ సదస్సులో మన చిన్న కమ్మ కల్యాణ్ గారు కనిపించడంలేదంటబ్బా!: అంబటి రాంబాబు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య) భాగస్వామ్య సదస్సును ప్రస్తావిస్తూ ఆయనపై సోషల్ మీడియా వేదికగా సెటైర్లు వేశారు. తన అధికారిక ఎక్స్ ఖాతాలో అంబటి రాంబాబు నేడు ఓ పోస్ట్ పెట్టారు. "విశాఖపట్నంలో ఆర్భాటంగా జరిగిన సమ్మిట్‌లో మన చిన్న కమ్మ కల్యాణ్ గారు కనిపించలేదేంటబ్బా! అని ఆయన ప్రశ్నించారు. ఈ ట్వీట్‌కు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో పాటు పవన్ కల్యాణ్‌ను కూడా ఆయన ట్యాగ్ చేశారు. ప్రస్తుతం అంబటి చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## అభివృద్ధి చేసింది ఎవరు? అధోగతి పాలుచేస్తున్నది ఎవరు? మీరే గమనించండి: యాంకర్ శ్యామల

రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో తమ అధినేత జగన్మోహన్ రెడ్డి విశాఖను బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్‌తో పోటీపడే నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారని గుర్తుచేశారు. కానీ కూటమి నేతలు అధోగతి పాలుచేస్తున్నారని వ్యాఖ్యానించారు."బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ తో పోటీపడే విధంగా విశాఖ నగరాన్ని అభివృద్ధి చేస్తానని జగన్ గారు చెప్పారు. పిల్లలకు మనం ఇచ్చే నిజమైన ఆస్తి విద్య మాత్రమే... అని భావించి, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. విద్య , వైద్యం పేద మధ్యతరగతి ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేశారు.కట్ చేస్తే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఒకవైపు కల్తీ మద్యాన్ని విస్తరించి, విద్య, వైద్యాన్ని పేద మధ్యతరగతి ప్రజలకు దూరం చేశారు. దీనికి తోడుగా విశాఖ బీచ్ లో భార్యాభర్తలు రెండు పెగ్గులు వేసుకునే సౌకర్యాన్ని కల్పించి , గోవాతో పోటీ పడే విధంగా విశాఖ బీచ్ ఉండాలని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు అంటున్నారు! రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది ఎవరు? అధోగతి పాలు చేస్తున్నది ఎవరు? మీరే గమనించండి!" అంటూ శ్యామల సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## ముఠాల మూలాలు తేల్చండి.. విశాఖ గోమాంసం ఘటనపై పవన్ కల్యాణ్ సీరియస్

**విశాఖ గోమాంసం నిల్వలపై డిప్యూటీ సీఎం పవన్ సీరియస్**
**ముఠాల మూలాలను వెంటనే తేల్చాలని పోలీసులకు ఆదేశం**
**నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిక**
**పోలీస్ కమిషనర్‌తో స్వయంగా మాట్లాడి వివరాలు సేకరణ**
**కోల్డ్ స్టోరేజీలో 1.89 లక్షల కిలోల గో మాంసం స్వాధీనం**



విశాఖ నగరంలో భారీ ఎత్తున అక్రమ గోమాంసం నిల్వలు బయటపడిన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. ఈ దందా వెనుక ఉన్న ముఠాల మూలాలను తక్షణమే వెలికితీయాలని విశాఖ పోలీసులను ఆయన ఆదేశించారు. ఈ వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఉన్నా ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఘటన వెలుగులోకి రాగానే ఆయన నేరుగా విశాఖ పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డీఆర్ఐ అధికారులు మిత్రా కోల్డ్ స్టోరేజీలో జరిపిన దాడుల్లో 1.89 లక్షల కిలోల గోమాంసాన్ని స్వాధీనం చేసుకుని, కేసును పోలీసులకు అప్పగించినట్లు కమిషనర్ పవన్ కల్యాణ్‌కు వివరించారు. కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు. ఈ మాంసాన్ని ఎక్కడి నుంచి సేకరించారు, ఎక్కడికి తరలించాలని చూశారు, అనుమతుల్లో ఎలాంటి ఉల్లంఘనలు జరిగాయనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని కమిషనర్ పేర్కొన్నారు. దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.అక్రమ గోవధ, గోమాంసం విక్రయాలు, ఎగుమతులను ఏ రూపంలోనూ సహించేది లేదని పవన్ తేల్చిచెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం గోవధ నిషేధంపై ఎంత పటిష్టంగా పనిచేస్తుందో ఈ ఘటనే నిదర్శనమని అన్నారు. గతంలో తన దృష్టికి రాగానే పిఠాపురంలోని జంతు వధశాలను మూసివేయించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## విశాఖ సీఐఐ సదస్సు అతిథుల కోసం నోరూరించే వంటకాలు... ఫుడ్ మెనూ ఇదే!

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు కేవలం పారిశ్రామిక ఒప్పందాలకే కాకుండా, అద్భుతమైన ఆతిథ్యానికి కూడా వేదికగా నిలిచింది. ఆంధ్రా యూనివర్సిటీ ప్రాంగణంలో జరుగుతున్న ఈ సదస్సుకు హాజరైన దేశ, విదేశాలకు చెందిన సుమారు 3,000 మంది ప్రతినిధులు ఏపీ ప్రభుత్వ ఆతిథ్యంపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ముఖ్యంగా, ఆంధ్ర సంప్రదాయ వంటకాలతో ఏర్పాటు చేసిన విందు ఈ సదస్సుకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నోరూరించే వెజ్, నాన్‌వెజ్ వంటకాలను రుచి చూసిన అతిథులు, ఏపీ రుచులకు మంత్రముగ్ధులయ్యారు.రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, తెలుగు వారి సంస్కృతిని, సంప్రదాయాలను, ముఖ్యంగా ఇక్కడి వంటకాల గొప్పతనాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ విందును ఏర్పాటు చేసింది. తొలిరోజు, రెండోరోజు వేర్వేరు మెనూలతో అతిథులను ఆకట్టుకుంది. మొత్తం 20కి పైగా రకాలతో కూడిన వంటకాలను వడ్డించారు. విశాలమైన మూడు హాళ్లలో ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లను జిల్లా సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ స్వయంగా పర్యవేక్షించారు. అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు టీ, కాఫీలను అందుబాటులో ఉంచారు.

ప్రత్యేక ఆకర్షణగా 'ఆంధ్ర డెజర్ట్ కౌంటర్'

ఈ విందులో 'ఆంధ్ర డెజర్ట్ కౌంటర్' అతిథులను విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో అచ్చ తెలుగు సంప్రదాయ పిండివంటలైన అరిసెలు, తీపి కాకినాడ కాజా, నోట్లో వేస్తే కరిగిపోయే పూతరేకులను ఉంచారు. విదేశీ ప్రతినిధులు ఈ స్వీట్లను ఎంతో ఇష్టంగా ఆరగించారు.

తొలిరోజు విందు మెనూ ఇదే

శుక్రవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విందులో వడ్డించిన వంటకాల జాబితా ఇక్కడ ఉంది.

నాన్ వెజ్: గుంటూరు కోడి వేపుడు, బొమ్మిడాయిల పులుసు, రొయ్యల మసాలా, హైదరాబాద్ మటన్ దమ్ బిర్యానీ, చికెన్ పలావ్, గ్రిల్డ్ ఫిష్.

వెజ్: ఉలవచారు, పన్నీర్ బటర్ మసాలా, మష్రూం క్యాప్సికం కర్రీ, ఆలూ గార్లిక్ ఫ్రై, క్యాబేజీ మటర్ ఫ్రై, వెజ్ పలావ్, మెంతికూర-కార్న్ రైస్, టొమాటో పప్పు, బీట్‌రూట్ రసం, మజ్జిగ పులుసు, రోటీ, కుల్చా, వెజిటబుల్ థాయ్ బాసిల్ నూడుల్స్.

ఇతరాలు: గోభీ ఆవకాయ, నెయ్యి, వడియాలు, ద్రాక్ష పండ్ల పచ్చడి, చల్ల మిర్చి.

స్వీట్స్: కాలా జామున్, జున్ను, కట్ ఫ్రూట్స్, ఐస్ క్రీం, పేస్ట్రీలు.

రెండో రోజు మెనూ విశేషాలు

శనివారం కూడా అతిథుల కోసం భారీ మెనూను సిద్ధం చేశారు.

నాన్ వెజ్: గోంగూర రొయ్యల కూర, చేప ఫ్రై, మటన్ పలావ్, ఆంధ్రా చికెన్ కర్రీ, ఎగ్ మసాలా.

వెజ్: వెజ్ బిర్యానీ, క్యారెట్ బీన్స్ కొబ్బరి ఫ్రై, కరివేపాకు రైస్, కడాయ్ పన్నీర్, వంకాయ మెంతి కారం,

## వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎండీ జెరెమీ జుర్గెన్స్ తో మంత్రి లోకేశ్ భేటీ

**ఏపీని గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం**
**పునరుత్పాదక ఇంధన రంగంలో 115 బిలియన్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం**
**పెరుగుతున్న సైబర్ దాడుల నేపథ్యంలో రాష్ట్రంలోనే నిపుణులను తయారు చేస్తామని వెల్లడి**
**కీలక రంగాల్లో డబ్ల్యూఈఎఫ్ సహకారం అందించాలని కోరిన లోకేశ్**
**ఏపీ ప్రభుత్వానికి తోడ్పాటు అందిస్తామని జెరెమీ జుర్గెన్స్ హామీ**




ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ, సైబర్‌సెక్యూరిటీ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నామని, ఈ లక్ష్య సాధనలో ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరం - డబ్ల్యూఈఎఫ్) సహకారం అందించాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. విశాఖపట్నంలో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సెంటర్ ఫర్ ఫ్రాంటియర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జుర్గెన్స్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను, భవిష్యత్ ప్రణాళికలను ఆయన వివరించారు.

మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "2070 నాటికి కర్బన ఉద్గార రహిత దేశంగా మారాలన్న భారత ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ చిత్తశుద్ధితో పనిచేస్తోంది. 2040 నాటికి దేశంలో విద్యుత్ అవసరాలు రెట్టింపు కానున్న నేపథ్యంలో, పునరుత్పాదక ఇంధన వనరులపై ఆధారపడటం అత్యవసరం. మేము మార్పు కోసం వేచి చూడటం లేదు, మార్పును ముందుండి నడిపిస్తున్నాం. రాష్ట్రాన్ని ప్రపంచ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలన్నదే మా సంకల్పం" అని స్పష్టం చేశారు. ఈ క్రమంలో పునరుత్పాదక ఇంధన రంగంలో 115 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దేశ గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యంలో 30 శాతం వాటాను ఏపీ నుంచే అందించాలని ధ్యేయంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇవి కేవలం గణాంకాలు కావని, రాష్ట్ర విద్యుత్ భద్రతకు, ఆర్థిక ప్రగతికి, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆయన వివరించారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్‌సెక్యూరిటీ జాతీయ భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి లోకేశ్ అన్నారు. "అక్టోబర్ 2023 నుంచి సెప్టెంబర్ 2024 మధ్య కాలంలోనే భారతదేశంలో 369 మిలియన్లకు పైగా సైబర్ దాడులు నమోదయ్యాయి. 2033 నాటికి ప్రపంచవ్యాప్తంగా సైబర్ దాడుల వల్ల కలిగే నష్టం 1 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ఇది అత్యంత ఆందోళనకరమైన విషయం. ఈ దాడులు కీలక మౌలిక సదుపాయాలకు, ఆర్థిక వ్యవస్థకు పెను ముప్పుగా మారతాయి" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ వేగంగా ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న తరుణంలో పరిశ్రమలు, రవాణా, విద్యుత్ వంటి కీలక రంగాలకు పటిష్టమైన సైబర్ భద్రత కల్పించడం అత్యంత ప్రాధాన్యతాంశమని లోకేశ్ పేర్కొన్నారు. "ఈ సవాలును అధిగమించడానికి మాకు ఒక గొప్ప అవకాశం ఉంది. రాష్ట్రంలోని విద్యార్థుల్లో 70 శాతం మంది సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ (%ూజువీ%) కోర్సుల్లోనే ఉన్నారు. ఈ మానవ వనరులను సద్వినియోగం చేసుకొని, స్వదేశీ సైబర్‌సెక్యూరిటీ నిపుణులను తయారుచేస్తాం. తద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న 40 లక్షల సైబర్ నిపుణుల కొరతను తీర్చడంలో మా వంతు పాత్ర పోషిస్తాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.చమురు, విద్యుత్, సప్లయ్ చెయిన్ వంటి కీలక రంగాల్లో సైబర్‌సెక్యూరిటీ మూల్యాంకన నమూనాలను అమలు చేయడంలో సహకరించాలని, ముఖ్యంగా డబ్ల్యూఈఎఫ్ అభివృద్ధి చేసిన 'స్ట్రాటజిక్ సైబర్‌సెక్యూరిటీ టాలెంట్ ఫ్రేమ్‌వర్క్'ను ప్రయోగాత్మకంగా అమలు చేసి, నిపుణులైన మానవ వనరులను ప్రోత్సహించాలని కోరారు.

## ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించడం నా అదృష్టం: పురందేశ్వరి

**రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధికి త్వరలో టెండర్లు పిలుస్తామని ప్రకటన**
**మొంథా తుపాను నష్టంపై కేంద్ర ప్రభుత్వంతో చర్చించానని వెల్లడి**
**గోదావరి పుష్కరాల నిర్వహణపై అధికారులతో సమావేశం**

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగించడం తన అదృష్టంగా భావిస్తున్నానని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఇటీవల కామన్వెల్త్ మహిళా సదస్సులో ఐదు రోజుల పాటు పాల్గొని తిరిగి వచ్చిన ఆమె ఈరోజు రాజమండ్రిలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పురందేశ్వరి పలు జాతీయ, స్థానిక అంశాలపై స్పందించారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం ద్వారా ప్రజలు స్పష్టమైన సందేశం ఇచ్చారని వ్యాఖ్యానించారు.స్థానిక అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ, రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు త్వరలోనే టెండర్లు పిలుస్తామని పురందేశ్వరి హామీ ఇచ్చారు. తన కృషి ఫలితంగా కొవ్వూరులో రెండు రైళ్లు, అనపర్తిలో జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం కల్పించగలిగామని తెలిపారు. పొగాకు రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, మొంథా తుపాను వల్ల కలిగిన నష్టంపై కూడా కేంద్రంతో చర్చించానని ఆమె పేర్కొన్నారు.అనంతరం గోదావరి పుష్కరాల నిర్వహణపై అధికారులతో పురందేశ్వరి సమీక్ష సమావేశం నిర్వహించారు. పుష్కర పనులకు సంబంధించిన అంచనాలను తక్షణమే రూపొందించాలని అధికారులను ఆదేశించారు. శాఖాపరమైన విధానాలపై వారికి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.



# ఫోక్‌సింగర్ నుంచి రాజకీయ రణక్షేత్రంలోకి..

- బిహార్ ఎమ్మెల్యేగా తెరపైకి వచ్చిన మైథిలీ ఠాకూర్
- ఆర్జేడీ దిగ్గజనేత వినోద్ మిశ్రాపై విజయం
- అలీనగర్ నియోజకవర్గం ఏర్పడిన తర్వాత తొలిసారి బీజేపీ విజయపతాకం ఎగరేసిన అభ్యర్థిగా చరిత్ర ..



బిహార్ రాజకీయ రణక్షేత్రంలో ఒక్కసారిగా తెరపైకివచ్చిన పేరు మైథిలీ ఠాకూర్. అలీనగర్ నియోజకవర్గంలో ఆర్జేడీ దిగ్గజ నేత వినోద్ మిశ్రాపై విజయం సాధించి తొలిసారి అసెంబ్లీకి అడుగు పెట్టనున్నారు. సుమారు 11 వేల ఓట్ల తేడాతో ప్రత్యర్థిని ఓడించిన ఆమె.. 2008లో అలీనగర్ నియోజకవర్గం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారి బీజేపీ విజయ పతాకం ఎగరేసిన అభ్యర్థిగా చరిత్ర సృష్టించింది. బిహార్ అసెంబ్లీలోకి ఎన్నికైన అతి పిన్న వయస్కురాలిగా మైథిలీ మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. సోషల్ మీడియాలో ఆధ్యాత్మిక, జానపద గీతాలతో సంచలనాన్ని సృష్టించిన మైథిలీ, దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకుంది. ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ కలిపి 1.1 కోట్ల ఫాలోవర్లు, ఫేస్‌బుక్‌లో 1.4 కోట్ల అభిమానులు ఈ సంఖ్యలు ఆమె ప్రజాదరణకు నిదర్శనం. 2024లో శబరి కథ ఆధారంగా పాడిన పాటను ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ప్రశంసించడం ఆమె గుర్తింపును మరింత కీర్తించింది. కేంద్రం తొలిసారిగా ప్రకటించిన జాతీయ స్థాయి క్రియేటర్ల అవార్డుల్లో 'కల్చరల్ అంబాసిడర్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం అందుకోవడం ఆమె కెరీర్‌కు ప్రత్యేక మైలురాయిగా దోహదపడింది. 2000 జూలై 25న మధుబని జిల్లా బేనిపట్టిలో జన్మించిన మైథిలీ సంగీత కుటుంబం నుంచి వచ్చారు. తండ్రి రమేశ్ ఠాకూర్ శాస్త్రీయ సంగీతకారుడు, గాయకుడు, గురువు. చిన్ననాటి నుంచే శాస్త్రీయ సంగీతం నేర్చుకున్న ఆమెతో పాటు సోదరులు అయాచీ, రిషబ్ కూడా సంగీతమే అభ్యసించారు. ఇండియన్ ఐడియల్‌లో పాల్గొని గుర్తింపు పొందిన మైథిలీ, ఆ తర్వాత 'ఐ జీనియస్ యంగ్ సింగింగ్ స్టార్'లో విజేతగా నిలిచింది. 'రైజింగ్ సింగర్' పోటీలో రన్నరప్‌గా నిలిచి దేశవ్యాప్తంగా సంగీతాభిమానుల దృష్టిని ఆకర్షించింది. సంగీత సాధన కోసం కుటుంబం 17 సార్లు ఇళ్లు మారిన సంగతిని ఆమె తల్లి భారతీ గుర్తుచేసుకున్నారు. 2017లో సొంత ఇల్లు, 2020లో అపార్ట్‌మెంట్ ఇలా కష్టాల నుంచి క్రమంగా ఎదిగిన ఈ కుటుంబం 2023లో మరొక గౌరవం అందుకుంది. ఎన్నికల కమిషన్ మైథిలీని మధుబని జిల్లాకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక చేసింది. తరువాతి ఏడాదే ప్రధాని చేతులమీదుగా ప్రతిష్టాత్మక అవార్డు అందుకొని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఇప్పుడు రాజకీయ నేతగా ప్రజా సేవకు అంకితమైంది ఫోక్ సింగర్ మైథిలీ ఠాకూర్ .



-జంపాల శ్రీనివాస్

# పిల్లల కోసం ప్లాన్ చేస్తున్నారా..?



సరైన సన్నద్ధత లేకుండా పిల్లలను కనడానికి రెడీ అవుతున్న దంపతులకు అలర్ట్. పిల్లలు పుట్టాలని ప్లాన్ చేస్తున్న భార్యాభర్తలు ముందుగా కౌన్సిలింగ్ తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. దీనిని ప్రీ కన్సెప్షన్ కౌన్సిలింగ్ అంటారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు ఎంత సున్నితంగా, సమగ్రంగా వ్యవహరిస్తారో ముందే అంచనా వేసుకుని మానసికంగా సిద్ధపడాలి. పిల్లల వృద్ధి కోసం వారి వయసుకు తగిన పాఠాలు, సామాజిక నైపుణ్యాలు, బుద్ధిమంతమైన పద్ధతులు ఎలాంటి కౌన్సిలింగ్ ద్వారా తేలుస్తారు. "పిల్లలను కనేముందు తల్లిదండ్రుల మనోభావాలను, కుటుంబ పరిస్థితులను, భవిష్యత్తులో ఎదుర్కోవలసిన సమస్యలను విశ్లేషించడం చాలా ముఖ్యం. ఇది పిల్లల పట్ల సమాజానికీ, కుటుంబానికి కూడా సానుకూల ఫలితాలు ఇస్తుంది." అని విశ్లేషకుల అభిప్రాయం. ముందుగా తల్లిదండ్రులిద్దరికీ ఉన్న ఆరోగ్య సమస్యలు కూడా చెక్ చేయించుకోవాలి. బీపీ, మధుమేహం, థైరాయిడ్ వంటివి ఉంటే ముందే చికిత్స చేయించుకోవాలి. ప్రెగ్నెన్సీ, పేరెంటింగ్ విషయాలపై మంచి అవగాహన కోసం నిపుణులను సంప్రదించాలి.

# ఆహారపు అలవాట్ల వల్లే గీతలు.. మడతలు

కొందరు చేసే పొరపాట్ల వల్ల తమ వయసు కన్నా పెద్దవారిలా కనిపిస్తారు. అలాగే కొందరు తీసుకునే జాగ్రత్తల వల్ల తమ వయసు కన్నా చిన్నవారిగా కనిపిస్తూ ఉంటారు. వీటన్నింటికీ కారణం మనం రోజూ తీసుకునే ఆహారపు అలవాట్లేనంటున్నారు వైద్య నిపుణులు. కొన్ని ఆహారాలు తీసుకోవడం వల్ల చర్మంపై గీతలు, ముడతలు, పొడిబారిన చర్మం, నిర్జీవమైన చర్మం వంటి సమస్యలు ఏర్పడతాయి. అందుకే చిన్నతనంలోనే ఏజింగ్ లక్షణాలు కనిపిస్తాయి. వీటికోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

పాల ఉత్పత్తులు ఆరోగ్యానికి మంచిదని భావిస్తాం. కానీ కొవ్వుతో నిండిన పాల ఉత్పత్తులు చీజ్, ఐస్ క్రీమ్ వంటి వాటివల్ల చర్మం పై కొవ్వు ఏర్పడి మొటిమలు ఏర్పడతాయి. వాటివల్ల గుల్లలు పడి చర్మం పాడవుతుంది. జ్యూస్, మిల్క్ షేక్స్, స్వీట్స్ వంటి చక్కెర పదార్థాలు ఎక్కువగా తింటే హార్మోన్లు బ్యాలెన్స్ గా లేకపోవడం, చర్మం ముడుతలు ఏర్పడడం వంటి లక్షణాలు ఏర్పడతాయి.

అందుకోసం వీటిని ఇంట్లోనే తయారు చేసుకోవడం మంచిది. ఫ్రై పదార్థాలు, వేపుళ్లు, చిప్స్, జంక్ ఫుడ్స్ వల్ల కూడా బరువు పెరగడం, పొట్ట వంటి ఏజింగ్ లక్షణాలు తొందరగా వస్తాయి. అందుకే వాటికి దూరంగా ఉండడం మంచిది. ప్యాకేజ్డ్ ఫుడ్స్ తీసుకోవాల్సి వస్తే వాటిలో సోడియం తక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఉప్పు పాళ్లు ఎక్కువయితే కళ్ల కింద వాపు, ఉబ్బడం వంటి సమస్యలు ఏర్పడతాయి. ఇలాంటి ఆహారాలకు దూరంగా ఉండి, సరైన పోషకాహారం తీసుకుంటూ, నీరు బాగా త్రాగుతుంటే చర్మం ఆరోగ్యంగా ఉండి, యవ్వనంగా కనిపిస్తుంది.



# దక్షిణాఫ్రికా జట్టుకు పెద్ద షాక్!

### - ప్రధాన పేసర్ కగిసో రబడకు గాయం
### -తొలి టెస్టుకు దూరం

భారత్ పర్యటనలో అడుగుపెట్టిన వెంటనే దక్షిణాఫ్రికా జట్టుకు పెద్ద షాక్ తగిలింది. జట్టు ప్రధాన పేసర్ కగిసో రబడ గాయంతో మొదటి టెస్టుకు దూరమయ్యాడు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ప్రారంభమైన ఈ సిరీస్‌లో రబడ లేకపోవడం సఫారీ బౌలింగ్ శక్తికి పెద్ద దెబ్బగా మారింది. ట్రైనింగ్ సెషన్‌లో పక్కటెముకల వద్ద గాయపడిన రబడ ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడు. రెండో టెస్టుకు కూడా అతని లభ్యతపై అనుమానాలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. టీమ్ మేనేజర్ వివరాల ప్రకారం... మంగళవారం జరిగిన శిక్షణ సమయంలో రబడ అస్వస్థతకు గురయ్యాడు. తరువాతి రోజున స్కానింగ్ పరీక్షలు చేయగా గాయం స్పష్టంగా తేలింది. గురువారం నిర్వహించిన ఫిట్‌నెస్ టెస్టులో కూడా రబడ పూర్తిగా సౌకర్యంగా లేకపోవడంతో అతన్ని తొలి టెస్టు జట్టులోంచి తప్పించుకున్నారు. "రెండో టెస్టుకు అతడు కోలుకుంటాడని ఆశిస్తున్నాం. మా జట్టుకు అతడు కీలక బలం" అని మేనేజర్ తెలిపాడు.





# వైభవ్ సూర్యవంశీ మెరుపులు

- 42 బంతులు... 11 ఫోర్లు.. 15 సిక్సర్లు
- 144 పరుగుల విధ్వంసకర శతకం
- భారత్ ఘన విజయం

ఆసియా క్రికెట్ మండలి నిర్వహిస్తున్న పురుషుల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్-2025 టోర్నమెంట్‌లో భారత్-'ఎ' జట్టు శుభారంభం చేసింది. దోహా వేదికగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత జట్టు ఏకపక్షంగా ఆధిపత్యం చెలాయించి 148 పరుగుల తేడాతో ఘన విజయం నమోదు చేసింది. భారీ స్కోరు చేసి, తర్వాత బౌలింగ్‌లో ప్రత్యర్థి బ్యాటర్లను ఔట్‌క్లాస్ చేస్తూ భారత్ చిత్తు చేసింది. వెస్ట్ ఎండ్ పార్క్ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో కేవలం నాలుగు వికెట్లు కోల్పోయి 297 పరుగుల భారీ స్కోరు చేసింది. ఈ భారీ పరుగుల దండయాత్రలో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ మెరుపులు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఆయన 42 బంతుల్లో 11 ఫోర్లు, 15 సిక్సర్లతో 144 పరుగుల విధ్వంసకర శతకం సాధించాడు. నాలుగో నంబరులో వచ్చిన కెప్టెన్ జితేశ్ శర్మ కూడా 32 బంతుల్లో 83 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. నమన్ ధీర్ 34 పరుగులతో సహకరించగా, ఇతర బ్యాటర్లు చిన్నమొత్తాలకే పరిమితమయ్యారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన యూఏఈ తొలి నుంచే ఒత్తిడికి గురైంది. భారత బౌలర్లు సృష్టించిన దాడిని తట్టుకోలేక ఓపెనర్లు త్వరగానే పెవిలియన్ చేరారు. కెప్టెన్ అలిషాన్ షరాఫు, అహ్మద్ తారిక్ వంటి కీలక బ్యాటర్లు విఫలమయ్యారు. అయితే నాలుగో నంబర్ బ్యాటర్ సొహైబ్ ఖాన్ మాత్రం ఒంటరిగా పోరాడాడు. ఆయన 41 బంతుల్లో 63 పరుగులు చేసి జట్టును నిలబెట్టే ప్రయత్నం చేసినా, వృథా అయ్యింది. మిగతా బ్యాటర్లు పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. నిర్ణీత 20 ఓవర్లు ముగిసే సరికి యూఏఈ ఏడు వికెట్లు కోల్పోయి 149 పరుగులకే పరిమితమైంది. దీంతో భారత్-'ఎ' జట్టు 148 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. భారత బౌలర్లలో గుర్జప్నీత్ సింగ్ మూడు వికెట్లు తీసి రాణించాడు. హర్ష్ దూబే రెండు, రమణ్ దీప్ సింగ్ మరియు యశ్ ఠాకూర్ చెరో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో అద్భుతమైన శతకం చేసిన వైభవ్ సూర్యవంశీకి 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది. రాబోయే ఆదివారం భారత్-పాకిస్తాన్ జట్లు తలపడనున్న నేపథ్యంలో అభిమానుల్లో ఉత్కంఠ పెరిగింది.




వైభవ్ సూర్యవంశీ మెరుపులు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఆయన 42 బంతుల్లో 11 ఫోర్లు, 15 సిక్సర్లతో 144 పరుగుల విధ్వంసకర శతకం సాధించాడు. నాలుగో నంబరులో వచ్చిన కెప్టెన్ జితేశ్ శర్మ కూడా 32 బంతుల్లో 83 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. నమన్ ధీర్ 34 పరుగులతో సహకరించగా, ఇతర బ్యాటర్లు చిన్నమొత్తాలకే పరిమితమయ్యారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన యూఏఈ తొలి నుంచే ఒత్తిడికి గురైంది. భారత బౌలర్లు సృష్టించిన దాడిని తట్టుకోలేక ఓపెనర్లు త్వరగానే పెవిలియన్ చేరారు. కెప్టెన్ అలిషాన్ షరాఫు, అహ్మద్ తారిక్ వంటి కీలక బ్యాటర్లు విఫలమయ్యారు. అయితే నాలుగో నంబర్ బ్యాటర్ సొహైబ్ ఖాన్ మాత్రం ఒంటరిగా పోరాడాడు.

-ఎం.డి. సలీమ్




# 'మాస్టర్ సంకల్ప్' ట్రైలర్

పలు ప్రతిష్టాత్మక అవార్డ్ లు పొందిన చిల్డ్రన్ ఫిలింస్ రూపొందించి దర్శక నిర్మాతగా తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు డా. భీమగాని సుధాకర్ గౌడ్. ఆయన శ్రీ లక్ష్మి ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్, సంతోష్ ఫిలింస్ బ్యానర్స్ పై ఆదిత్య, క్రియేటివ్ జీనియస్, విక్కీస్ డ్రీమ్, డాక్టర్ గౌతమ్, అభినవ్ వంటి బాలల చిత్రాలను ప్రేక్షకులకు అందించారు. తమ ప్రొడక్షన్ లో ఆరవ చిత్రంగా మాస్టర్ సంకల్ప్ ను మన ముందుకు తీసుకొస్తున్నారు. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ఈ రోజు హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ప్రముఖ నటులు శివాజీ రాజా మాస్టర్ సంకల్ప్ చిత్ర ట్రైలర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దర్శక నిర్మాత డా. భీమగాని సుధాకర్ గౌడ్, శ్రీ మిత్ర చౌదరి, పెంచల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. నటుడు శివాజీ రాజా మాట్లాడుతూ – పిల్లలు బాగుంటేనే సమాజం బాగుంటుంది. బాలల కోసం నిస్వార్థంగా సినిమాలు రూపొందిస్తున్న డా. భీమగాని సుధాకర్ గౌడ్ అభినందనీయులు. వ్యాపారమయమైన ఇండస్ట్రీలో పిల్లల కోసం సినిమాలు చేస్తున్న ఆయన గొప్ప మనసును మనమంతా ప్రశంసించాలి. మాస్టర్ సంకల్ప్ ట్రైలర్ ను నా చేతుల మీదుగా రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. ట్రైలర్ చాలా బాగుంది. పిల్లల్లో మానసిక రుగ్మతలను ఎలా పోగొట్టాలి అనే అంశాన్ని ఈ చిత్రంలో ఎంతో ఆసక్తికరంగా, మనసును కదిలించేలా సుధాకర్ గౌడ్ గారు తెరక్కించారు అన్నారు. శ్రీ మిత్ర చౌదరి మాట్లాడుతూ.. ఫిలింమేకర్ గా సుధాకర్ గౌడ్ గారు కమర్షియల్ సినిమాలు చేసి డబ్బులు సంపాదించుకోవచ్చు. కానీ ఆయన ఒక విద్యావేత్తగా బాలలను దగ్గరగా చూసిన అనుభవంతో వారు అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, మంచి పౌరులుగా ఎదగాలని సినిమాల ద్వారా తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే ఆయన చేసిన చిల్డ్రన్ ఫిలింస్ ఒక్కోటి ఒక్కో ఆణిముత్యంలా ప్రేక్షకుల మెప్పుతో పాటు ప్రతిష్టాత్మక అవార్డ్స్ పొందాయి. ఈ మాస్టర్ సంకల్ప్ సినిమా కూడా సుధాకర్ గౌడ్ గారికి మంచి పేరు తీసుకురావాలి. ఈ సినిమా చేయడం వెనక ఆయన ఉద్దేశం నెరవేరాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు.



# 'సంతాన ప్రాప్తిరస్తు' విజయోత్సవం

విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటించిన 'సంతాన ప్రాప్తిరస్తు' అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ పొందుతోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని సెంటర్స్ నుంచి ఈ సినిమాకు సూపర్ హిట్ టాక్ వస్తోంది. ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మించారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి రూపొందించారు. 'సంతాన ప్రాప్తిరస్తు' బాక్సాఫీస్ సక్సెస్ అందుకున్న నేపథ్యంలో ఈ మూవీ టీమ్ ప్రెస్ మీట్ ద్వారా తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ .. మా 'సంతాన ప్రాప్తిరస్తు' సినిమా




మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అంటూ ప్రేక్షకుల ఆదరణ లభిస్తోంది. ఒక ఎంటర్ టైనింగ్ మూవీ కోసం ప్రేక్షకులు ఎంతగా ఎదురుచూస్తున్నారో మా సినిమా సక్సెస్ తో అర్థమైంది. ఆయ్, లిటిల్ హార్ట్స్ తర్వాత అలాంటి హోల్ సమ్ ఎంటర్ టైనర్ మా మూవీ అని అంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఏరియాల నుంచి మంచి టాక్ ఉంది. నైజాంతో పాటు విజయవాడ, విశాఖ, రాజమండ్రి, ఒంగోలు..ఇలా ప్రతి ఏరియా నుంచి డిస్ట్రిబ్యూటర్స్ ఫోన్స్ చేసి సినిమా బాగుందని చెబుతున్నారు. క్రిటిక్స్ నుంచి రివ్యూస్ చాలా పాజిటివ్ గా వచ్చాయి. ప్రతి రివ్యూలో నటీనటుల గురించి, టెక్నీషియన్స్ పనితనం గురించి ప్రశంసిస్తూ చెబుతున్నారు. విక్రాంత్, చాందినీ చౌదరి కెమిస్ట్రీ బాగుందని, మురళీధర్ గౌడ్, తరుణ్ భాస్కర్, అభినవ్ గోమటం, తాగుబోతు రమేష్..ఇలా మెయిన్ కాస్ట్ అంతా తమ నటనతో ఆకట్టుకుంటున్నారు.

## 'కాంత'కి వచ్చిన రెస్పాన్స్

# ఆనందాన్ని ఇచ్చింది

**రానా దగ్గుబాటి**

దుల్కర్ సల్మాన్ లేటెస్ట్ రెట్రో బ్లాక్ బస్టర్ 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించారు. రానా, సముద్రఖని కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. దుల్కర్ సల్మాన్ 'వేఫేర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్', రానా దగ్గుబాటి 'స్పిరిట్ మీడియా' సంయుక్తంగా నిర్మించారు. నవంబర్ 14 విడుదలైన ఈ సినిమా అన్ని చోట్ల అద్భుతమైన రెస్పాన్స్ తో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

ప్రెస్‌మీట్‌లో రానా దగ్గుబాటి మాట్లాడుతూ.. 'కాంత' సినిమాకి ఆడియన్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్నిచ్చింది. ముఖ్యంగా పెర్ఫార్మెన్స్ లకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. దుల్కర్ గారి కెరీర్ ఫైనెస్ట్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. మ్యూజిక్, విజువల్స్ టెక్నికల్ వాల్యూస్ గురించి చాలా మంచి ప్రశంసలు వస్తున్నాయి. టాప్ క్లాస్ ప్రొడక్షన్ వాల్యూ వున్న సినిమా ఇది. మీ అందరి సపోర్ట్ కి థాంక్యూ. చాలా అద్భుతమైన ఫీడ్బ్యాక్ వస్తుంది. జోనర్ బెండింగ్ సినిమా గా వచ్చిన ఫస్ట్ ఫిలిమ్ కాంత . ఆడియన్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ అద్భుతంగా ఉంది. మద్రాస్ నేపథ్యంలో జరిగే కథ కావడం, ఎలాంటి అంచనా లేకుండా చూడటంతో మద్రాస్ ఆడియన్స్ ఇంకా అద్భుతంగా కనెక్ట్ అయ్యారు. అనంతరం విలేకరులు అడిగిన ప్రశ్నలకు రానా, భాగ్యశ్రీ సమాధానాలు ఇచ్చారు.



**రానా గారు ఈ సినిమాని మీరు దుల్కర్ గారు నిర్మించడానికి కారణం?**

–నాకు కొలాబరేషన్ అంటే చాలా ఇష్టం. ఇద్దరు ఆర్టిస్టులు రెండు కంపెనీలు ఒకచోట కలిసినప్పుడు అన్ని డిఫరెంట్ గా ఉంటాయి. ఇండిపెండెంట్ ఆర్ట్ సినిమా నాకు దుల్కర్ గారికి ఇద్దరికి ఇష్టం. ఈ సినిమా చేసినందుకు చాలా గర్వంగా ఉంది.ఖ చాలా గ్యాప్ తర్వాత నేను స్క్రీన్ మీద కనిపించాను. నా క్యారెక్టర్ కూడా చాలా మంచి అప్లాజ్ వచ్చింది. దుల్కర్ అమేజింగ్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. బేసిగ్గా హీరో అంటే ఇన్ సెక్యూర్ అవ్వకూడదు అనే ఫీలింగ్ ఉంటుంది. కానీ దుల్కర్ ఆ ఎమోషన్ ని చాలా అద్భుతంగా ప్రదర్శించారు. భాగ్యశ్రీ క్యారెక్టర్ కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తనకి బిగ్ కంగ్రాజులేషన్స్.

**రానా గారు ఈ సినిమా సెట్స్ దాని కోసం ఎలాంటి రీసెట్ చేశారు?**

–చాలా వరకు రిఫరెన్సులు వాహిని స్టూడియోస్ ఏవీఎం స్టూడియోస్ నుంచి తీసుకున్నాం. ఆ టైంలో సెట్లు ఎలా చేసేవారు అనేది ప్రతిదీ డీటైలింగ్ గా డిజైన్ చేయడం జరిగింది. అలాగే డైరెక్టర్ సెల్వ ప్రతి విషయంలో చాలా పర్టికులర్ గా ఉంటారు. దాని ప్రతి ఫ్రేమ్ ని ఒక పెయింటింగ్ లా చూపించాడు.

**ఇది బయోపిక్ కాదు అన్నారు.. మరి ఎంజీఆర్, ఎంఆర్ రాజా లాంటి ప్రముఖ నటుల్ని ఎందుకు చూపించారు?**

–ఇది ఆ టైం కి సంబంధించిన కథ. దానికి రిలవెంట్ గా ఉంటుందని అలా చూపించడం జరిగింది. 50, 60 దశకాల్లో నుంచి తీసుకున్న సినిమాల రిఫరెన్స్ లు ఇందులో చూపించడం జరిగింది.

**భాగ్యశ్రీ గారు... ఇది మీ ఫస్ట్ తమిళ్ సినిమా కదా.. ఆ భాషలో పెర్ఫార్మ్ చేయడం ఎలా అనిపించింది?**

–ముందుగా ఈ సినిమా అవకాశం రావడం అనేది అదృష్టంగా భావిస్తున్నాను. మంచి అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా 100% ఇవ్వాలి. డైరెక్టర్ సెల్వ గారి సపోర్ట్ తో ప్రతి లైన్ ని క్షుణ్ణంగా నేర్చుకున్నాను. ద బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నించాను. నా పర్ఫార్మెన్స్ ఆడియన్స్ కి నచ్చడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా కోసం ఆరు నెలలు చెన్నైలోనే ఉన్నాను. ఈ సినిమా కోసం సావిత్రి గారు శ్రీదేవి గారు చేసిన చాలా సినిమాలు చూశాను. అలాగే నాకు చిన్నప్పటి నుంచి సినిమాలు అంటే ఇష్టం. అందులోనూ పాత సినిమాలు ఇంకా ఇష్టం. అవన్నీ కూడా దీనికి ఉపయోగపడ్డాయి. తమిళ్ , తెలుగులో రెస్పాన్స్ చాలా అద్భుతంగా ఉంది. ఇంత మంచి రెస్పాన్స్ ని నేను ఊహించలేదు

**రానా గారు ఇందులో మీ క్యారెక్టర్ కోసం ఏదైనా రిఫరెన్స్ ఉందా?**

–లేదండి. డైరెక్టర్ సెల్వ కి ఒక పర్టికులర్ విజన్ ఉంది. ఆ క్యారెక్టర్ ఎలా బిహేవ్ చేయాలి? తను ముందే అనుకున్నాడు. నాకు అక్కడ ఉన్న ఏ పాత్ర మీద ఎలాంటి రెస్పెక్ట్ ఉండదు. ఈ అలాగే ఉండాలని తన ముందే ఫిక్స్ అయ్యాడు.

**మీరు రొటీన్ కమర్షియల్ సినిమాలు చేయకపోవడానికి కారణం?**

–నేను మొదటి నుంచి ఒక విభిన్నమైన దారిని ఎంచుకున్నాను. నేను చూడని సినిమా ఇవ్వాలనే ఉంటుంది. అది నాకు చాలా ఎక్సైటింగ్ గా అనిపిస్తుంది

**భాగ్యశ్రీ గారు వరుసగా రెండు వారాల్లో మీరు వచ్చి రెండు సినిమాలు వస్తున్నాయి ఎలా అనిపిస్తుంది?**

–చాలా హ్యాపీ. 'కాంత' రెస్పాన్స్ చాలా ఆనందం ఇచ్చింది. రెండు డిఫరెంట్ సినిమాలు. ఈ రెండిటి నేపథ్యం సినిమా అయినప్పటికీ కథపరంగా దేనికవి ప్రత్యేకమైన సినిమాలు.

**-కందుల శ్రీనివాస్**

# సనాతన హిందూ ధర్మ శక్తి పరాక్రమం 'అఖండ2'లో చూస్తారు

**నందమూరి బాలకృష్ణ**




గాడ్ ఆఫ్ ది మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్.థమన్ సంగీతం అందించారు. ఫస్ట్ సింగిల్ –ది తాండవం ప్రోమోకు అద్భుతమైన స్పందన వచ్చింది. ముంబైలోని జుహూ పీవీఆర్ మాల్‌లో జరిగిన ఈవెంట్ లో పూర్తి పాటను లాంచ్ చేశారు. బాలయ్యకు హై-వోల్టేజ్ సౌండ్‌ట్రాక్‌ల అదించే ఎస్.థమన్ 'అఖండ 2' కోసం మరోసారి డివైన్ ఫుల్ సాంగ్ ఇచ్చారు. ఈ పాటలో బాలకృష్ణ అఘోర అవతారంలో, అఘోర మంత్రాలతో దద్దరిల్లుతున్న భారీ ఆలయ ప్రాంగణంలో శివ తాండవం చేయడం గూస్ బంప్స్ తెప్పించింది. ప్రతి ఫ్రేమ్‌లోని డివైన్ ఇంటెన్సిటీ థమన్ ట్రేడ్‌మార్క్ పెర్కషన్-స్కోర్‌తో అదిరిపోయింది. శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ పవర్ ఫుల్ వోకల్స్ పాటకు డివైన్ వైబ్ ని యాడ్ చేశాయి. లిరిసిస్ట్ కళ్యాణ్ చక్రవర్తి శివుని మహోన్నత శక్తిని పదాల్లో అద్భుతంగా మలిచారు. వినగానే గూస్‌బంప్స్ తెప్పించేలా ఈ పాట ఈ ఏడాది అత్యంత ప్రభావవంతమైన డివోషనల్ సాంగ్ గా నిలిచింది. ఈ చిత్రంలో సంయుక్త ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ఓ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి అఖండ 2: తాండవం డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. హిందూ సనాతన ధర్మం శక్తి పరాక్రమం అఖండ2లో సినిమాలో చూస్తారు. ధర్మంగా బ్రతకండి సత్యం మాట్లాడండి అన్యాయానికి తలవంచకండి..ఇది అఖండ తాండవం. బోయపాటి గారితో మూడు సినిమాలు చేశాం. సింహ లెజెండ్ అఖండ.. మూడు హ్యాట్రిక్స్. ఇది నాలుగో సినిమా. బోయపాటి గారు నేను ఒకటే వేవ్ లెంత్ లో వర్క్ చేస్తాం.

# 'జెట్లీ' ఫస్ట్‌లుక్

టాలీవుడ్ ఫేవరేట్ ద్వయం సత్య, దర్శకుడు రితేష్ రానా 'జెట్లీ'తో అలరించబోతున్నారు. తాజాగా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. ఇప్పటికే ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. సత్య ఒక విమానం పైన కూర్చుని వుండగా "I am done with comedy" అనే లైన్ అభిమానులకు నవ్విస్తుంది. ఇది రితేష్ రానా మార్క్ ఇంటర్టైన్మెంట్ ని సూచిస్తోంది. క్లాప్ ఎంటర్టైన్మెంట్



చిరంజీవి (చెర్రీ) , హేమలత పెద్దమల్లు నిర్మిస్తున్న జెట్లీని మైత్రి మూవీ మేకర్స్ సమర్పిస్తున్నారు. భారీ బ్యానర్లు చేతులు కలపడంతో ఇది స్కై-లెవెల్ ఎంటర్టైనర్ రాబోతుందనే విషయం స్పష్టమవుతోంది. యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న 'జెట్లీ' లో థ్రిల్స్, ట్విస్టులు, హై-వోల్టేజ్ హ్యూమర్ అన్నీ రితేష్ రాణా స్టైల్లో ప్యాక్ అయి రాబోతున్నాయి. సత్య తన కెరీర్‌లో క్రేజీ, అన్‌ప్రిడిక్టబుల్ అవతార్ లో కనిపించబోతున్నారు.




Published, Printed, Edited and Owned by **DEVARAKONDA KALIDAS** Printed at DK Publications, 2-3-691/1/A, CPL Main Road, Amberpet, Hyderabad and Published at D.No.1-9-628/4, J.P.Residency, Vidyangar, Hyderabad - 44, **Editor: D.Kalidas, RNI.NO.68319/98, Post Regd.No. HSE/953/2014-16** Phone: 99126 14007, 040-27421007

# పాలమూరు పట్టణం నివాస ప్రాంతాల్లో పిస్తా హౌస్ ఎదురుగా మరో వైన్ షాపుల ఏర్పాటు.

### ఏనుగొండలో వైన్స్ ముందు రోడ్డుమీద మద్యం సేవిస్తున్న మద్యం ప్రియులు. ఎక్కడపడితే అక్కడ మద్యం అమ్మకాలు... మీన వేషాలు లెక్కిస్తున్న అధికారులు



బైపాస్ రోడ్డు, పిస్తా హౌస్ ఎదురుగా, జాతీయ రహదారి ముందు మరో వైన్స్ ఏర్పాటు

మెట్రో న్యూస్ మహబూబ్నగర్( బ్యూరో)గతంలో గుట్టుగా తాగే మద్యం ప్రస్తుతం రోడ్డు కెక్కింది, మెట్టుగడ్డ, ఏనుగొండ, జాతీయ రహదారికి అనుకొని ఉన్న వైన్ షాపుల పక్కన ఖాళీ స్థలాలు ,పిట్టగోడలు అక్కడ ఇక్కడ తేడా లేకుండా గ్లాసులు బాటిళ్లు పెట్టేందుకు కొంచెం స్థలం కల్పిస్తే చాలు .. ఆ ప్రాంతం ఒక మినీ బార్ గా మారింది, ఒకపక్క దశలవారీగా మద్య నిషేధం ప్రభుత్వ ప్రకటనలను అపహాస్యం చేస్తూ మందుబాబులు బహిరంగ మద్యపానంతో రాత్రిపూట రోడ్లమీద కూర్చొని తాగేస్తున్నారు, ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం సమీపంలోనే పిస్తా హౌస్ ఎదురుగా మాజీ ఎమ్మెల్యే సోదరుడు మరో వైన్ షాపును నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్నారు, ఒక వైన్ షాప్ ఏర్పాటు చేయాలంటే ఆ శాఖ అధికారులు నిబంధనల ప్రకారం రోడ్ సేడ్ బ్యాక్ కు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసుకొని వైన్స్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది, ఇవేవీ నిబంధనలు పాటించకుండా మాజీ ఎమ్మెల్యే అండదండలతో. రాజకీయ నాయకుడు పిస్తా హౌస్ ఎదురుగా మరో వైన్ షాప్ ఏర్పాటు చేస్తున్నారు, జాతీయ రహదారికి కనీసం 500 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలన్న నిబంధనలు కూడా ఆ శాఖ అధికారులు గాలికి వదిలేశారు, సమీపంలో పాఠశాలలు, గృహ నిర్మాణాలలో కుటుంబాలు ఉన్న, దేవాలయాలు, పక్కనే ఎస్వీఎస్ హాస్పిటల్ ఉన్న అనుమతులు ఇవ్వకూడదని ఎక్సైజ్ శాఖ నిబంధనలు ఉన్న... మరో వైన్ షాప్ ఏర్పాటు చేయడం వెనుక ఎక్సైజ్ శాఖ అధికారుల మత లబు ఏంటో..? అర్థం కాని పరిస్థితి నెలకొంది, ఎతేర్చగా బహిరంగ మద్యపానం వల్ల మహిళలు ఇబ్బందులకు గురవుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వస్తున్నాయి, ప్రభుత్వ మద్యం దుకాణాల్లో కొనుగోలు చేసిన మద్యాన్ని కొందరు ఆ సమీపంలోనే రోడ్డు దుకాణాలు కల్వర్టుల వద్ద తాగేస్తున్నారు, ఇండ్ల ముందు మద్యం సేవించిన వారు ధూమపానం వాంతులు మూత్ర విసర్జన చేయడంతో దుర్గంధ వాసన వస్తుందని కాలనీవాసులు వాపోతున్నారు పిస్తావు సమీపంలో ఎక్కడపడితే అక్కడ మందు సేవించడంతో మందుబాబులను ప్రశ్నించిన జనాన్ని మాటలతో గొడవ పడుతున్నారు,ఈ ప్రాంతాల్లో మహిళలు పిల్లలు



పాలమూరు పాత బస్టాండ్ సమీపంలో మద్యం సేవిస్తున్న మద్యం ప్రియులు

భయాందోళన వ్యక్తం చేస్తున్నారు అయినా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకునే నాథుడే లేదని స్పష్టమవుతుంది అధికారుల నిర్లక్ష్యంతో మందుబాబులు మరింత రెచ్చిపోతూ అటుగా వచ్చే వారిపై దౌర్జన్యాలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి, బార్లలో తాగాలంటే పెద్ద మొత్తంలో బిల్లు చెల్లించాల్సి వస్తుందని దీంతో వైన్ షాపుల్లో మద్యం బాటిల్ కొనుక్కొని బహిరంగ ప్రదేశాల్లో ఆరుబయట మద్యం సేవిస్తున్నారు ,**బెల్టు షాపులకు మద్యం సరఫరా... కొన్ని కంపెనీల ఆఫర్..?**

గతంలో మద్యం వ్యాపారులు తమ వ్యాపారాన్ని పెంచుకునేందుకు మద్యాన్ని బెల్ట్ షాపులకు సరఫరా చేసేవారు ప్రస్తుతం ప్రభుత్వమే ఎక్సైజ్ అధికారులను నెలనెల టార్గెట్ గా విభజించి బెల్ట్ షాపుల ద్వారా నిర్వాహకులకు అధిక ధరలకు అదనంగా మద్య విక్రయాలు చేసి కమిషన్లు దండుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి నిర్ణీత వేళల్లో వైన్స్ తెరిపించి ఉంటాయి , ఆ తర్వాత బెల్ట్ షాపుల్లో మధ్యాన్ని ఎక్కువ ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు ఎక్కడంటే అక్కడ తాగి తోగుతూ ఉన్నవారిని చూస్తే ఏ స్థాయిలో బెల్టు దుకాణాలు ఉన్నాయో.? తెలుసుకోవచ్చు. పాలమూరు చుట్టుముట్టు ఉన్న గ్రామాల్లో అనాధికారిక బెల్టు షాపులు ఏర్పాటు చేస్తున్నారు, పాలమూరు సమీపంలోని కోయిలకొండ క్రాస్ రోడ్, ధర్మపురి సమీపంలో, నూతన కలెక్టరేట్ భవనం సమీపంలో, పాలకొండ బైపాస్ రోడ్డు పైన అక్రమ ధాబాలు వెలిశాయి,

**ఎక్సైజ్ అధికారులు ఏమన్నారంటే...?**

మద్యం సేవించేవారు ఎక్కడ వైన్ షాప్ అందుబాటులో ఎక్కడ వైన్ షాప్ ఉన్న కొనుగోలు చేయడం వారి హక్కు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా దేవాలయాలు, బడులు, జాతీయ రహదారులపై వైన్స్ ఏర్పాటు చేయకూడదని నిబంధనలు ఉన్నాయి , అతిక్రమించి వైన్స్ ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరస్వామి వెల్లడించారు

## పదరా మండలంలో ఘనంగా బిజెపి విజయోత్సవ సంబరాలు.



మెట్రో న్యూస్ అచ్చంపేట (నవంబర్ 15):అచ్చంపేట నియోజకవర్గం పదర మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన బీహార్ ఎన్నికల ఫలితాలలో బిజెపి పార్టీ ఘన విజయం సాధించడంతో పదర మండల అధ్యక్షులు రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో పదర మండల కేంద్రంలో ఘనంగా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి స్వీట్లు తినిపించుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభంజనం నడుస్తుందని ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని అన్ని రాష్ట్రాలలో బిజెపి ఘన విజయంతో ముందుకు దూసుకు వెళ్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గోలి శ్రీనివాసులు,మాజీ మండల అధ్యక్షుడు కొయ్యాల మల్లేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి కాట్రాజ్ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ప్రతాప్, సైదులు, పర్వతాలు, రమేష్, ప్రశాంత్, పాల్గొన్నారు.

## జిల్లా నూతన మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కి సన్మానం

### మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల మండల అధ్యక్షుడు గూళ్ళ హరికృష్ణ ముదిరాజ్

నాగర్ కర్నూల్ ఆర్:సి (మెట్రో న్యూస్:నవంబర్ 15) జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల సముదాయంలో మత్స్య శాఖ కార్యాలయంలో శనివారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా మత్స్య శాఖ నూతన అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ గా బాధ్యతలు చేపట్టిన నరసింహారావుని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల మండల అధ్యక్షుడు గూళ్ళ హరికృష్ణ ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు తెప్ప రుద్రయ్య, నాగర్ కర్నూల్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బచ్చలి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు ఆఫీస యాదయ్య, డైరెక్టర్ తవిటి నరసింహ ,తెప్ప శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పల్లెటూరి కుర్రాళ్ళు రూపొందించిన షార్ట్ ఫిలిం రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి

### అభినందించిన రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి



జోగులాంబ గద్వాల, నవంబర్ 15(మెట్రో న్యూస్) : జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన పల్లెటూరు కుర్రాళ్ళు రూపొందించిన షార్ట్ ఫిలింకు రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించింది. రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, ఎస్పి శ్రీనివాసరావు షార్ట్ ఫిలిం రూపొందించిన యువకులను అభినందించారు.రాష్ట్రస్థాయి షార్ట్ ఫిలిం పోటీల్లో ద్వితీయ బహుమతి గెలుచుకున్న పల్లెటూరి కుర్రాళ్లు గద్వాల జిల్లాకు గర్వకారణంగా నిలిచారని పలువురు అభినందించారు.జోగులాంబ గద్వాల్ జిల్లాకు చెందిన పల్లెటూరి కుర్రాళ్ళు రూపొందించిన షార్ట్ ఫిల్మ్, పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా 21 అక్టోబర్ 2025న నిర్వహించిన రాష్ట్రస్థాయి షార్ట్ ఫిలిం పోటీలో రెండవ బహుమతిని సాధించింది.హెల్మెట్ లేకుండా ట్రిబుల్ రైడింగ్ చేస్తూ వెళ్లే యువకుల నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాన్ని షార్ట్ ఫిలింలో వివరంగా చూపించారు.రెకమండేషన్లు కాదు రోడ్డు భద్రతా నియమాలే మీ ప్రాణాలను కాపాడతాయని చక్కని సందేశాన్ని అందించారు.ఈ లఘు చిత్రం రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు పొందింది.నిన్న (14 నవంబర్ 2025) హైదరాబాద్ ఎల్బీనగర్ స్టేడియంలో జరిగిన అవార్డు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా పల్లెటూరి కుర్రాళ్లు బహుమతిని అందుకున్నారు.ఇట్టి విషయమై జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాసరావు ఈ విజయంలో ప్రధాన పాత్ర పోషించిన టీమ్ సభ్యులు ఖదీర్, దేవేందర్, హరిప్రసాద్, రాజు, పరశురా%శీ% లను అభినందించారు.ఈ విజయంతో జోగులాంబ గద్వాల్ జిల్లా రాష్ట్రంలో మరోసారి తన ప్రతిష్టను నిలబెట్టుకుందని చెప్పవచ్చు.

## చేనేతకు చేయూతనివ్వండి, హస్తకళలను ప్రోత్సహించండి-మేళ మేనేజర్ రంగస్వామి



నాగర్ కర్నూల్ ఆర్సి (మెట్రో న్యూస్ నవంబర్ 15) గ్రామీణ వీవర్స్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో, స్థానిక జిల్లా కేంద్రంలోని లహరి గార్డెన్స్ లో "చేనేత హస్తకళ మేళ ప్రదర్శన మరియు అమ్మకాలు" జరుపుతున్నట్లు మేళ మేనేజర్ రంగస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23వ తారీకు వరకు నిర్వహించే ఈ మేళాలో పోచంపల్లి, మంగళగిరి, చీరాల, ఉప్పాడ, నారాయణపేట, గద్వాల్, మాధవరం పట్టుచీరలు. డ్రెస్ మెటీరియల్స్, కలంకారి, బెంగాలీ కాటన్ చీరలు. లుంగీలు, టాప్స్, నైటీలు, డోర్ మాట్స్, దుప్పట్లు,ఖాది వస్త్రాలు, దివానీ సెట్స్, మొదలైన చేనేత వస్త్రాలు లభిస్తాయి అన్నారు. హస్తకళ్ళతో కూడిన కొండపల్లి, ఏటికొప్పాక చెక్క బొమ్మలు. హైదరాబాద్ మంచి ముత్యాలు, సారంగాపూర్ వుడెన్ వేర్, బ్లాక్ మెటల్ అండ్ వైట్ మెటల్. వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెలరీస్. వెండి ఇత్తడి పూజ సామాన్లు. జూట్, లెదర్ బ్యాగులు. జైపూర్ బ్యాంగిల్స్, కిచెన్ వేర్ వస్తువులు మొదలైనవి నేరుగా కళాకారులచే సరసమైన ధరలకు అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అమ్మకాలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు

## శ్రీశ్రీశ్రీ పరమహంస స్వాముల వారి ఆరాధన ఉత్సవాలు



అలంపూర్, నవంబర్ 15 (మెట్రో న్యూస్) : శ్రీశ్రీశ్రీ పరమహంస నిత్యానంద స్వాములవారి 66వ ఆరాధన మహోత్సవాలు ఈనెల 20న నిర్వహిస్తున్నట్లు ఆరాధన ఉత్సవాల నిర్వహణ చైర్మన్ ఇ.రమణ గుప్త, ఆశ్రమ నిర్వాహకులు బి.కురుమూర్తి, స్వామివారి భక్తులు, భజన కళాకారులు బి.రాజు, టీచర్ మద్దిలేటి, క్యాతం నరసింహ, ఆటో నరసింహ, శ్రీనివాసులు, గోవర్ధన్, బి.రామకృష్ణ, చిన్న స్వామి, ఎం నారాయణ, శివన్న గ్రామస్తులు శనివారం తెలిపారు.1959 నవంబర్ 30వ తేదీ శ్రీశ్రీశ్రీ పరమహంస నిత్యానంద స్వాములవారు జీవ సమాధి అయినట్లు గుర్తు చేశారు.ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు స్వామివారి సమాధి దర్శనం, అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటలకు శ్రీ గురుదేవుల పాదుకా పూజ సామూహికంగా నిర్వహించబడుతుందన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి ఒంటిగంట వరకు ఉపన్యాసములు, మధ్యాహ్నం ఒంటిగంటకు తీర్థ ప్రసాదములు, అన్న ప్రసాద వితరణ జరుగుతుందని వారు తెలిపారు. 19వ తేదీ రాత్రి 9:00 నుండి అఖండ భజన కార్యక్రమాలు కొనసాగుతాయి అన్నారు. భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# ప్రమాదానికి గురైన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు.

### విద్యార్థులకు జిల్లా యంత్రాంగంపూర్తిస్థాయిలో అండగా ఉంటాం.

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.



నాగర్ కర్నూల్ బ్యూరో:ం-(మెట్రో న్యూస్:నవంబర్ 15)ప్రమాదానికి గురైన సాతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని,వైద్య సేవలపై నిరంతరం వైద్యులతో పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఆస్పత్రిలో పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రమాదానికి గురై సర్జరీ అనంతరం చికిత్స పొందుతున్న నందు చరణ్, తేజ విద్యార్థులను డీఈఓ రమేష్ కుమార్, డిఎంహెచ్ఓ రవి నాయకులతో కలిసి నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం పరామర్శించి వారికి ధైర్యం కల్పించారు.ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థుల కలెక్టర్ సూచించారు. ప్రమాద వివరాలను విద్యార్థులతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠ్యపుస్తకాలు తీసుకురావడానికి ఎవరు పంపారు,ఎవరెవరు వచ్చారు అనే సమాచారాన్ని కలెక్టర్ నేరుగా విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు.

ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ విద్యార్థులకుసూచించారు.

జిల్లా ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి విషయాలను తెలుసుకున్నారు.చికిత్స అనంతరం డిస్చార్జ్ అయిన తర్వాత విద్యార్థులకు ప్రత్యేక బోధనలను అందించాలని డిఈఓ రమేష్ కుమార్ ను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని జిల్లా వైద్యాధికారిని కలెక్టర్ ఆదేశించారు.హైదరాబాద్లో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శివ అనే విద్యార్థి ఆరోగ్య పరిస్థితులపై కలెక్టర్ ఆరా తీశారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు పరివేక్షించాలని డిఈఓ, డిఎంహెచ్ఓ ను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, డిఎంహెచ్ఓ రవి నాయక్, జిల్లా ఆసుపత్రి వైద్యులు రోహిత్ ఇతర వైద్యులు ఉన్నారు.

# హెూంగార్డుల ఆరోగ్యం ఆర్థిక భద్రత కోసం ఆరోగ్య భీమా

### ఆరోగ్య రక్షణలో కొత్త అధ్యాయం

### హెూంగార్డులకు భీమా అవగాహన

### చిన్న అనారోగ్య సమస్యలు కూడా పెద్ద భారంగా మారకుండా భీమా అవసరం

### హెూంగార్డుల సంక్షేమంపై ప్రత్యేక సమీక్షా సమావేశం

### జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్




మెట్రో న్యూస్ వనపర్తి మెట్రో న్యూస్ వనపర్తియాక్సిస్ బ్యాంక్‌తో ఆరోగ్య బీమా అవగాహన కార్యక్రమంలో భాగంగాజిల్లా పోలీసుకార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, హెూంగార్డుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య బీమా పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ హెల్త్ ఇన్సూరెన్స్ పథకాల గురించి వివరంగా చెప్పగా, పోలీసు కుటుంబాల ఆరోగ్య భద్రతను బలోపేతం చేసే మార్గాలపై ఎస్పీ ప్రతిపాదనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు వ్యవస్థలో అత్యంత ముఖ్య భూమిక పోషించే హెూంగార్డులు ఆరోగ్యంగా, ఆర్థికంగా భద్రంగా ఉండటం మా మొదటి బాధ్యత. సేవలో నిమగ్నమయ్యే సమయంలో ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చినా, ఆరోగ్య భీమా మీకు రక్షణ కవచంలా నిలుస్తుంది. చిన్న సమస్యలు పెద్ద భారం కాకుండా ముందుగానే భీమా తీసుకోవడం ద్వారా కుటుంబాల భవిష్యత్తు పదిలమవుతుంది. మీ ఆరోగ్యం %-% మీ కుటుంబ ఆనందం. అందరికీ పూర్తి అవగాహనతో, నిర్భయంగా ఆరోగ్య భీమా తీసుకొని భద్రతను పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, బ్యాంక్ అధికారులు, హెూంగార్డ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ సందర్శించిన కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ బ్యూరో:(మెట్రో న్యూస్:నవంబర్ 15)కలెక్టరేట్ సిబ్బంది, కలెక్టరేట్ కు సందర్శనకు వచ్చే సందర్శకులకు రుచికరమైన, పరిశుభ్రత పాటించి నాణ్యమైన భోజనాన్ని అందించి,వారి మన్ననలు పొంది వ్యాపారాన్ని మరింతగా అభివృద్ధి పరుచుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులకు సూచించారు జిల్లా సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు క్యాంటీన్లో సమోసా,కాఫీ ని కలెక్టర్ స్వీకరించి,రుచి చూశారు.క్యాంటీన్ పరిసరాలను భోజనం కూరగాయల నాణ్యత ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించారు.కాంటీన్ ఎలా నడుస్తుందని,ఎంత మంది వస్తున్నారని క్యాంటీన్ నిర్వాహకులు అర్చన ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు క్యాంటీన్ అభివృద్ధికి ఇంకా ఏమిఅయినా అవసరాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు కలెక్టరేట్ లో జరిగే ప్రతి కార్యక్రమానికి మీ క్యాంటీన్ నుండే టీ,స్నాక్స్ సరఫరా చేస్తున్నారు కదా అని అడిగారు.బయటి హెూటల్స్ కంటే రుచికరంగా భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు.ప్రతిరోజు రుచికరంగా,శుచికర వాతావరణంలో వంటలను వండి క్యాంటీన్ కి వచ్చే వారికి రుచిగా ఆస్వాదించేలా ఆహార పదార్థాలను అందించి, సిబ్బంది, కలెక్టరేట్ సందర్శకుల మన్ననలు పొంది క్యాంటీన్ వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.సోమవారం నుండి చికెన్ బిర్యాని చికెన్ కర్రీ ఇతర రుచికరమైన వంటలు అందుబాటులోకి తెస్తున్నట్లు క్యాంటీన్ నిర్వహకురాలు అర్చన కలెక్టర్కు వివరించారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్,డిఆర్డిఏ డిపిఎం కృష్ణ, ఏపీఎం చారి తదితరులు ఉన్నారు.

మెట్రో
జిల్లాలు
సూర్యాపేట
నల్గొండ
యాదాద్రి భువనగిరి
6
ఉమ్మడి నల్గొండ
హైదరాబాద్ ఆదివారం నవంబర్ 16 2025

# పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలి.

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్గొండ బ్యూరో, మెట్రో న్యూస్ పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై శనివారం ఆమె గృహనిర్మాణ శాఖ పీడి,ఆర్డీవోలు, తహసిల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో దాదాపుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయ్యాయని ,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా పంపిణీ చేయాలని అన్నారు .ఇందులో భాగంగా బుధవారం నాటికి లబ్ధిదారుల జాబితాలను రూపొందించాలని, లబ్ధిదారులు ఎక్కువగా ఉన్నచోట శుక్రవారం లాటరీ ద్వారా ఎంపిక చేయాలని, ఎంపికైన లబ్ధిదారులకు. ఇండ్లను పంపిణీ చేసేందుకుగాను శనివారం నాటికి ప్రొసీడింగ్స్ సిద్ధం చేయాలని, సంబంధిత శాసనసభ్యుల సమ్మతితో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా మంత్రుల ద్వారా లబ్ధిదారులకి ఇండ్లను పంపిణీ చేసే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో ఎలాంటి ఆరోపణలకు తావివ్వకుండా, జీవోలోని నియమ, నిబంధనల ప్రకారం ప్రక్రియ మొత్తం నిర్వహించాలని, ప్రత్యేకించి లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసే కార్యక్రమం మొత్తం వీడియోగ్రఫీ చేయించాలని అన్నారు. గృహ నిర్మాణ శాఖ పీడీ తోపాటు, ఆర్డీవోలు లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా మండలాల వారిగా పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, తయారు చేయాల్సిన ప్రొసీడింగ్స్, తదితర అంశాలపై మాట్లాడారు. కొన్ని ఇళ్లకు ఇదివరకే ప్రభుత్వం చెల్లింపులు చేయడం జరిగిందని, లబ్ధిదారులకు కేటాయించిన తర్వాత తక్కిన బ్యాలెన్స్ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాలోపే నేరుగా జమ చేయడం జరుగుతుందని ,ఈ విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేయాలని ఆమె గృహ నిర్మాణ శాఖ పి డి రాజ్ కుమార్ ను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరిని భాగస్వామ్యం చేయాలని ఆమె ఆదేశించారు. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, తహసిల్దార్లు, తదితరులు మాట్లాడారు.

## ఈనెల 19న ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

**ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న**



మెట్రో న్యూస్, (నవంబర్ 15)సూర్యాపేట:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత కృష్ణ గోదావరి నది జలాల అనుసంధానకర్త ఎం సిపిఐ యూ పోలిట్ బ్యూరో సభ్యులు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మాజీ ఎంపీ ఎస్సార్ ఎస్పీ కాలువకు సూర్యాపేట జిల్లాకు పేరు పెట్టాలని కోరుతూ ఈనెల 19 న ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాని జయప్రదం చేయాలని ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరి కుప్పల వెంకన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆనాడు అసెంబ్లీ పార్లమెంటులో భీమిరెడ్డి తన కంచు కంఠాన్ని వినిపించి ప్రజలకు సాగునీరు త్రాగునీరు అందించాలని అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి అటు కేంద్ర ప్రభుత్వంతో ఇటు రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి కాల్వ కోసం 1996 మార్చి ఆరో తారీకు మిర్యాలగూడ పార్లమెంట్ సభ్యులుగా స్వయంగా దగ్గర ఉండి చంద్రబాబు నాయుడుతో శంకుస్థాపన చేయించిన చరిత్ర భీమిరెడ్డి దని గుర్తు చేశారు. ఎస్సారెస్పీకాలువ కోసం ఆరాటపడి పోరాటం చేసి గోదావరి నీళ్లు చూసి మరణిస్తానని శబ్దం చేసిన పోరాట వీరుడు 2008 మే 9వ తేదీ మరణించారని. సూర్యాపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 16న జరిగిన వారి సంతాప సభలో మంత్రులు దామోదర్ రెడ్డి జానా రెడ్డి గారు వారి నోటి మాటలతో శ్రీరాంసాగర్ కాలువకు భీమిరెడ్డి పేరు పెడతామని ప్రకటించిన విషయం ప్రజలకు పాత్రికేయులకు తెలుసని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతాన్ని గుర్తించకుండా తొందరపడి నిర్ణయం తీసుకుందని వెంటనే దాన్ని రద్దు చేసి భీమిరెడ్డి పేరు నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహణ కమిటీ సమావేశం



మెట్రో న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:నూతన%శీ%గా ఎన్నిక కాబోయే సూర్యాపేట ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల సమావేశం సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం జరిగింది. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి,కోశాధికారుల ఎన్నికలపై కమిటీ సభ్యులు అనేక తీర్మానాలు చేసినట్లు ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.క్లబ్ కమిటీ నిర్వహణ విధి విధానాలు త్వరలోనే వెల్లడించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో క్లబ్ నిర్వహణ కమిటీ సభ్యులు తోట నర్సయ్య,బొజ్జ ఎడ్వర్డ్,బుక్క రాంబాబు,గుణగంటి సురేష్ గౌడ్ , ఊటుకూరి రవీందర్ పాల్గొన్నారు.

## మత్స్యకారుల మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి



మెట్రో న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 21న రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న వేడుకలను విజయవంతం చేయాలని రూపొందించిన పోస్టర్ ను శనివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఈదుల యాదగిరి, రాష్ట్ర నాయకులు ఆకుల లవకుశ, సొసైటీ పట్టణ చైర్మన్ సారగండ్ల కోటయ్య, నాయకులు సారగండ్ల వెంకటమ్మ, కోల నిరంజన్, మోర జానకి రాములు, సందనబోయిన నాగరాజు, బైరు వెంకన్న, సాధనాల బచ్చయ్య, ఢిల్లీ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తోపుచర్ల లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం

**మిషన్ వాస్తల్య పథకంపై విద్యార్థులకు అవగాహన**




మాడ్గులపల్లి, మెట్రో న్యూస్ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూర్ సెక్టర్ పరిధిలోని తోపుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ ఆదేశానుసారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు మిషన్ వాస్తల్య పథకంపైఅవగాహనకల్పించారు.లీగల్ ఆఫీసర్ వెంకన్న కిశోర బాల బాలికలకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు బాల్య వివాహం చేస్తే అందుకు విధించే శిక్షలు జరిమానాలు గురించి తెలియజేయడం జరిగింది. పిల్లలకు అక్రమ దత్తత ,శిశు విక్రయాలు, భ్రూణహత్యలవల్ల కలిగే శిక్షల గురించి పిల్లలకు అవసరయ్యే హెల్ప్ లైన్ లు 1098 ,100 విద్యార్థులకు తెలియ జేయడం జరిగింది .గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పర్సనల్ హైజిన్ , పోషకాహారం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లు జె.నాగమణి, జి.లక్ష్మి , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి,ఉపాధ్యాయులు, జి రమేష్, మహమ్మద్ జాఫర్ , డి.సాయికుమార్, డి స్వాతి, వి.శ్రీనివాసులు, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ , ఐసిపిసి రమణి,ఆశ్రిత ఎన్ జి ఓ కవిత ,అంగన్వాడీ టీచర్లు చంద్రకళ,లలిత, తిరుపతమ్మ, లతో పాటు బాల బాలికలు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో... ఇంజక్షన్ వికరించి 17 మంది చిన్నారులకు అస్వస్థత.

**సంఘటనపై కమిటీ నివేదిక ఆధారంగా కఠిన చర్యలు.**

**జాయింట్ కలెక్టర్ అమిత్ నారాయణ**



నల్గొండ బ్యూరో, మెట్రో న్యూస్. నాగార్జునసాగర్ లోని కమలా నెహ్రూ ఏరియా హాస్పిటల్ లో శుక్రవారం రాత్రి 17 మంది చిన్నారులకు వైద్యం వికటించిన సంఘటనలో విషయం తెలుసుకున్న నల్గొండ జాయింట్ కలెక్టర్ అమిత్ నారాయణ మాలెం పాటి హుటా హుటిన సాగర్ చేరుకొని ఆసుపత్రిలో వైద్యం వికటించి చికిత్స పొందుతున్న చిన్నారులను జిల్లా వైద్యాధికారి మత్రు నాయక్ తో కలిసి పరామర్శించి వివరాలను తెలుసుకున్నారు. ఆస్పత్రిలో చిన్నారులకు అందజేస్తున్న చికిత్స విధానాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ భాను ప్రసాద్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇంజక్షన్ వికటించి 12 మంది చిన్నారులు అస్వస్థతకు గురయ్యారని ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉందని పేర్కొన్నారు. ఈ సంఘటనపై కమిటీని వేశామని, కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని ఆయన అన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్నదానం



మెట్రో న్యూస్,(నవంబర్ 15)నేరేడుచర్ల: పట్టణంలో అయ్యప్ప దేవాలయంలో శనివారం అయ్యప్ప మాల స్వాములకు సరికొప్పుల నాగేశ్వరరావు ధర్మపత్ని విజయలక్ష్మి కుమారుడు భవేశ్ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వాములకు అన్నదాన వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొణతం కృష్ణారెడ్డి,గురుస్వామి చిట్యాల శ్రీనివాస్,అయ్యప్ప స్వాములు వెంకటరమణారెడ్డి,మన్నెం దుర్గారావు,మంగలిగిరి కిషోర్,తిరుపతిరావు,మచ్చ శ్రీనివాస్,గుంజ సురేష్,మహేష్,మంగళగిరి సాయి,రాకేష్,గోపి, రవి,భరత్, సుఖేందర్, రాము గౌడ్,ఉప్పల లక్ష్మారెడ్డి,దేవులపల్లి శంకరాచారి తదితరులు పాల్గొన్నారు

## పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద దెబ్బతిన్న పనులన్నింటిని పునరుద్ధరించేందుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**



నల్గొండ బ్యూరో, మెట్రో న్యూస్ గత నెల కురిసిన భారీ వర్షాల కారణంగా పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (చెరువు) కింద దెబ్బతిన్న పనులన్నింటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఆమె ఇంజనీరింగ్, రెవిన్యూ అధికారులతో కలిసి కొండమల్లేపల్లి మండలం, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పాత చెరువు) ను పరిశీలించారు. ఒకటవ వీయర్ నుండి 5 వ వీయర్ వరకు కాలినడకన పర్యటిస్తూ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద వర్షాలకు తెగిపోయిన కాలువలు ,దెబ్బ తిన్న ,రహదారి,బాట, కట్ట పరిస్థితిని పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండి పేర్వాల రిజర్వాయర్ నిండి పొంగి ప్రవహించి ప్రమాద స్థాయికి చేరుకోగా దానికి అనుకొని ఉన్న రెండు తాండాలు హీర్యా తండా, సింగ్యా తండా ప్రజలను ముందు జాగ్రత్తగా ఖాళీ చేయించిన విషయం తెలిసిందే. పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద దెబ్బ తిన్న పనుల పునరుద్ధరణకు జిల్లా యంత్రాంగం ఎఫ్ డి ఆర్ కింద ప్రతిపాదనలు పంపించడం జరిగింది.అయితే భారీ వర్షానికి తెగిపోయిన, దెబ్బ తిన్న కాలువలు,కట్టతో పాటు, కట్టమీద నుండి హీర్యా తండా, సింగ్యా తండా,అలాగే మరో రెండు తాండాలైన గుడి తండా, కారోబార్ తాండలు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ స్థిరీకరణ,సామర్థ్యం , ఎత్తు పెంచితే మునకకు గురయ్యే విస్తీర్ణం,గ్రామాలు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పెండ్లిపాకల రిజర్వాయర్ కింద దెబ్బతిన్న కాలువలు, కట్ట,రహదారి పనులన్నింటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే పెండ్లి పాకాల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా ప్రస్తుత పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(పాత) నీటి నిలువ సామర్థ్యం 251.5 ఎఫ్ఆర్ఎల్ ఉండగా,హీర్య తండా, గుడి తండా, పత్యా తండాలు పూర్తి రిజర్వాయర్ సామర్థ్యానికి బయట ఉన్నప్పటికీ ప్రస్తుత కట్ట సామర్థ్యాన్ని పెంచి నీటి నిలువ సామర్థ్యం పెంచితే ఇవన్నీ మునకకు గురయ్యే అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం పెండ్లిపాకల రిజర్వాయర్( చెరువు)సామర్థ్యం 0.54 టీఎంసీల మేర ఉండగా, దీనిని 2.2 టీఎంసీలకు పెంచినట్లయితే ఈ నాలుగు తండాలు మునకకు గురయ్యే అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎత్తు పెంచి నీటి నిలువ సామర్థ్యం పెంచేందుకుగాను, 1204 కోట్ల రూపాయలకు పరిపాలన అనుమతులు మంజూరు చేసిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగా 2771 ఎకరాలు భూసేకరణ అవసరం కాగా, ఇప్పటివరకు 1917 ఎకరాలు పూర్తి చేయడం జరిగింది. 854 ఎకరాలకు అవార్డు పాస్ అయినప్పటికీ చెల్లింపులు చేయవలసి ఉంది.ఈ రిజర్వాయర్ పూర్తయితే గ్రావిటీ ద్వారా నల్గొండ జిల్లాలోని ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అవకాశం కలుగుతుంది.రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, ఇరిగేషన్ ఎస్ ఈ భద్రు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెహ్రూ, నాయక్ ,డి ఈ రాములు, ఏఈఈ భాస్కర్ రావు, శ్రవణ్, సతీష్, తదితరులు ఉన్నారు.

## తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే

**జిల్లా సంక్షేమ అధికారి కె, నరసింహారావు**



మెట్రో న్యూస్, సూర్యాపేట జిల్లా ప్రతినిధి: తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే అని జిల్లా సంక్షేమ అధికారి కె, నరసింహారావు అన్నారు.అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కు నుంచి మినీ ట్యాంక్ బండ్ వరకు వయోవృద్ధుల ర్యాలీ ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. నిర్వహించారు. ఈ ర్యాలీ ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఆదేశానుసారం గా వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి సంక్షేమం కోసం పాటు పడుతున్నామని తెలిపారు.తల్లి దండ్రుల బాధ్యత పిల్లలదే అని వారిని జాగ్రత్తగా చూసుకోవాలని లేనిచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.గాంధీ పార్కు నుంచి ర్యాలీగా వయోవృద్ధులు నినాదాలు ఇచ్చుకుంటూ మినీ ట్యాంక్ బండ్ వరకు పాల్గొన్నారు. ట్యాంక్ బండ్ వద్ద వయో వృద్ధుల అవగాహనా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో వయో వృద్ధుల కమిటీ మెంబెర్స్ వయో వృద్ధుల అసోసియేషన్ అధ్యక్షులు ,సభ్యులు ఎస్ డి, హమీద్ ఖాన్,కృష్ణా రెడ్డి,రామకృష్ణ రెడ్డి ,కాకి మల్లారెడ్డి, సిడిపివో లు ,సుబ్బలక్ష్మి,కిరణ్మయి, శ్రీజ,సూపర్ వైజర్ లు ,వినోద్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు

## టిఆర్పీ సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులను సన్మానించిన తీన్మార్ మల్లన్న వట్టే జానయ్య యాదవ్



మెట్రో న్యూస్,(నవంబర్ 15)సూర్యాపేట: తెలంగాణ రాజ్యాధికార పార్టీ సూర్యపేట జిల్లా అధ్యక్షుడిగా మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి గా మీర్ అక్బర్ ఇటీవల నూతనంగా ఎన్నికైన సందర్భంగా టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ లో శనివారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను మర్యాదపూర్వకంగా కలవడంతో నూతన కమిటీని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన తీన్మార్ మల్లన్న, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్పీని బలోపేతం చేసేలా జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజనులు తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరి శంకర్ గౌడ్, జిల్లా నాయకులు ఆవుల అంజయ్య యాదవ్, యాదవ్ బొల్లె సైదులు, తగుళ్ల జనార్ధన్, తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

మాడ్గులపల్లి, మెట్రో న్యూస్.మాడ్గులపల్లి మండలకేంద్రంలో అంగన్వాడి- 2 లో శనివారం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వంశీధర్ పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు

అనంతరం అంగన్వాడి కేంద్రంలోని రికార్డులను పరిశీలించి అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న సౌకర్యాలను అడిగితెలుసుకున్నారు. అంగన్వాడి సూపర్వైజర్ మాట్లాడుతూ మండలంలోని జడ్చర్ల గ్రామంలోని వాడి కేంద్రాలను సందర్శించి చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆయాలు చిన్నారులు పాల్గొన్నారు.

# నాణ్యమైన చేప పిల్లలతో మత్స్య కార్మికులలకు మరింత మెరుగైన ఉపాధి

**-ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడి**

**-కలెక్టర్ తో కలిసి అశోక్ సాగర్ లో చేప పిల్లల విడుదల**





నిజామాబాద్, నవంబర్ 15 ( మెట్రోన్యూస్) మత్స్య కార్మిక కుటుంబాల ఉపాధిని మెరుగుపర్చి, వారిని ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు గాను నాణ్యమైన చేప పిల్లల పెంపకంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించామని ప్రభుత్వ సలహాదారు, బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. మత్స్య అభివృద్ధి పథకం కింద 2025 - 2026 సంవత్సరానికి గాను వంద శాతం సబ్సిడీపై చెరువులు, రిజర్వాయర్లలో చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం ఎడపల్లి మండలం జానకంపేట్ లోని అశోక్ సాగర్ చెరువులో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి చేప పిల్లలను లాంఛనంగా వదిలారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యుల సమక్షంలో చేప పిల్లల రకాలను, సైజును, నాణ్యతను పరిశీలించి, బరువును తూకం వేస్తూ, ఒక్కోటిగా వాటి సంఖ్యను క్షుణ్ణంగా లెక్కించిన మీదట చెరువులో వదిలారు. జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్ లో 4.54 కోట్ల చేప పిల్లలను పెంపకం నిమిత్తం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే అశోక్ సాగర్ చెరువులో బొచ్చ, రోహు, బంగారు తీగ జాతికి చెందిన 1,14,600 చేప పిల్లలు వదలడం జరిగిందని వివరించారు. ప్రతి చోట చెరువులు, ఇతర జలాశయాలలో చేప పిల్లలను వదిలే ముందు మత్స్య కార్మిక సంఘాల సభ్యులు తప్పనిసరిగా వాటి నాణ్యతను పరిశీలించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగానే చేప పిల్లలు కేటాయించబడినాయా? లేదా? అన్నది జాగ్రత్తగా నిర్ధారించుకోవాలని సూచించారు. ఎక్కడైనా తేడా జరిగినా, క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఉన్నా, వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. చెరువులలో వదులుతున్న ప్రతి చేప పిల్ల బతికేలా నాణ్యమైన చేప విత్తనాలను ఉత్పత్తి చేయిస్తున్నామని అన్నారు. నాణ్యమైన చేప పిల్లలను పెంచినట్లయితే మత్స్యకారుల ఉపాధి అవకాశాలు బాగుంటాయనే ఉద్దేశ్యంతో అన్ని దశలలోనూ పకడ్బందీ పర్యవేక్షణ జరిపిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మత్స్యశాఖ సహాయ సంచాలకులు ఆంజనేయ స్వామి, మత్స్య కార్మిక సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయండి

**-ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి**

**-కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష**

**-ఆర్.ఓ.బీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని వెల్లడి**



నిజామాబాద్, నవంబర్ 15 ( మెట్రోన్యూస్)జిల్లాలోని వివిధ ప్రాంతాలలో కొనసాగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం ఆయన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఆర్.ఓ.బీ పనుల పురోగతి, ధాన్యం కొనుగోళ్ళు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. నిజామాబాద్ రూరల్ మండలం మాధవనగర్, మాక్లూర్ మండలం అడవిమామిడిపల్లి, నిజామాబాద్ అర్బన్ పరిధిలోని అర్సపల్లి ఆర్ ఓ బీల నిర్మాణ పనులపై చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్.ఓ.బీల నిర్మాణాల కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నిధులను సైతం విడుదల చేసిందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. మాధవనగర్ ఆర్.ఓ.బీకి రూ. 3.15 కోట్లు, అర్సపల్లి ఆర్.ఓ.బీ పనుల కోసం రూ. 7.46 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు రవాణా పరంగా మరింత సౌలభ్యం కలిగేలా పనులను సకాలంలో పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని, పనులను సకాలంలో పూర్తి చేయకుండా అలసత్వం ప్రదర్శించే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. నిర్దేశిత గడువును ఏర్పర్చుకుని యుద్ధప్రాతిపదికన పనులను చేపట్టి పూర్తి చేయించేలా చొరవ చూపాలని అధికారులకు హితవు పలికారు. అడివిమామిడిపల్లి వద్ద బీ.టీ రోడ్డు తదితర పనులను పూర్తి చేసి, డిసెంబర్ 15 నాటికి వంతెనను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. కాగా జిల్లాలో గోదావరి పరీవాహక ప్రాంత రైతులు ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వరి పైరు నీటి మునిగి పంట దెబ్బతిన్నందున బాధిత రైతులను ఆదుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. రంగు మారిన, దెబ్బతిన్న ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చూడాలన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోళ్ళు జరిగాయని, ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు ధాన్యం సేకరణ పూర్తయ్యిందని, మరో 2.5 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం దిగుబడులు కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశాలు ఉన్నాయని అంచనా వేశామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా, వారికి నష్టం వాటిల్లకుండా కొనుగోళ్ళ ప్రక్రియను సాఫీగా జరిగేలా చూడాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లోనే కాకుండ ప్రతి రోజు కేసులు పరిష్కరించుకోవచ్చు

**ఎడిజె చంద్రశేఖర్ రావు**



మిర్యాలగూడ, మెట్రో న్యూస్. మూడు నెలలకోసారి జరిగే జాతీయ లోక్ అదాలత్ కాక ప్రతి రోజు కోర్టుల్లో లోక్ అదాలత్ లు నిర్వహిస్తారని సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి కెవి.చంద్రశేఖర్ రావు అన్నారు. శనివారం స్థానిక కోర్టు సముదాయ ఆవరణలో ప్రత్యేక లోక్ అదాలత్ ను ప్రారంభించి మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న లోక్ అదాలత్ లో కక్షిదారులు, ఫిర్యాదుదారులు పరస్పరం చర్చించి రాజీమార్గంలో దీర్ఘకాలిక పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలని కోరారు. మోటార్ వెహికల్ యాక్ట్ కింద ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి రూ. 5లక్షలు క్లెయిమ్ చేస్తూ కేసు వేశారని రాజమార్గంలో రూ.2.35లక్షలు పొందారని ఆయనను ఆదర్శంగా తీసుకుని పరిష్కార దిశగా వెళ్లాలని, మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా పరిష్కరించుసుకోవాలని ఆయన కోరారు. అదనపు జిల్లా కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల్లో ఎడిజె చంద్రశేఖర్ రావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, రెండో జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్ లు సివిల్ 2, క్రిమినల్ 20, డిడి, పెట్టి కేసులు 528 పరిష్కరించారు. అదాలత్ లో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు దీపారాణి, సుధాకర్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నేతి సత్యనారాయణ, ఎ.భూపతిరెడ్డి, ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, రూరల్ ఇన్స్పెక్టర్ పిఎన్డి. ప్రసాద్, ఎస్ఐ ఏం. లక్ష్మయ్య, వాడపల్లి ఎస్ఐ సతీశ్ రెడ్డి, న్యాయవాదులు వేలాద్రి, సిహెచ్.రఘురామారావు, ఎండి.ఇబ్రహీం, రాయారపు భాస్కర్ నాయుడు, కొంక వెంకన్న, నాగరాజు, పి.కిరణ్,జె. ఎల్లయ్య, ఎ.లచ్చిరాం, బివి.రవి పాల్గొన్నారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు -రెండవ రోజు పుస్తక ప్రదర్శన





నిజామాబాద్, నవంబర్ 15( మెట్రోన్యూస్)ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయము, చంద్రశేఖర కాలనీ వారి ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు పుస్తక ప్రదర్శన జరుగింది.ఈ ప్రదర్శనలో వివిధ రకాల పుస్తకాలు ప్రదర్శనలో ఉన్నాయి.పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని గ్రంథాలయాధికారి పి.బుగ్గారెడ్డి సూచించారు. పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, రచయితలు పాల్గొన్నారు.గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన, కవి సమ్మేళనం, రచయితల పరిచయం, చిత్రలేఖనం, వ్యాసరచన, పోటీలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో సహాయ గ్రంథపాలకులు పట్టేం.మధు పాఠకులు పాల్గొన్నారు.

## ఎల్లయ్య చెరువును పరిశీలించిన చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు





మెట్రో న్యూస్ బాన్సువాడ 15బాన్సువాడ పట్టణంలోని ఎల్లయ్య చెరువు కబ్జాకు గురవుతుందని స్థానిక సాగునీటి, రెవిన్యూ, సబ్ కలెక్టర్ అధికారులకు బిజెపి నాయకులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు ఎల్లయ్య చెరువు మరియు కాలువలు కుంటలు కబ్జాలకు గురవుతున్నాయని దానిపై బాన్సువాడ బిజెపి నాయకులు, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్యాలయంలో ఫిర్యాదు చేయడానికి వెళ్లగా మంత్రి అందుబాటులో లేకపోవడంతో ఆయన సహాయకునికి ఫిర్యాదు చేయడంతో వెంటనే సంబంధిత శాఖ అధికారులకు ఇట్టి విషయమై సమగ్రంగా విచారణ చేయాలని ఆదేశించారన్నారు.. వెంటనే స్పందించిన అధికారులు ఈరోజు బాన్సువాడ పట్టణానికి విచ్చేసిన జిల్లా చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు పట్టణంలోని ఎల్లయ్య చెరువు పరిశీలనకు విచ్చేసి ఎల్లయ్య చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు తుప్తి ప్రసాద్శంకర్ గౌడ్ ఎల్లయ్య చెరువు 49 ఎకరాల విస్తీర్ణ చెరువును పలువురు కబ్జా గురి అయిందని, కాలువలు చెరువులు కబ్జాలకు గురైనని కబ్జాలకు పాటుపడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చీఫ్ ఇంజనీరు దృష్టికి తీసుకురాగా, ఎల్లయ్య చెరువుపై సమగ్రంగా సర్వే చేపట్టి చెరువును కాపాడేందుకు కృషి చేస్తామన్నారు.కాలువలు కబ్జాలు చేసినవారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు తుప్తి శివప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు అనిల్ పాశం భాస్కర్ రెడ్డి, వెంకట్ ఇరిగేషన్ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



నిజామాబాద్ , నవంబర్ 15( మెట్రోన్యూస్)ఇటీవల ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన ప్రోద్దుటూరి సుదర్శన్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటిపల్లి రవిందర్ రెడ్డి, బంగారు సాయిరెడ్డి లు సన్మానించారు.శనివారం జిల్లా కేంద్రంలోని సుదర్శన్ రెడ్డి స్వగృహం లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి, బంగారు సాయిరెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సుదర్శన్ రెడ్డిని కీలకమైన ప్రభుత్వ సలహాదారులుగా నియమించడం సంతోషం కలిగించిందన్నారు. క్యాబినెట్ ర్యాంక్ స్థాయి పదవితో జిల్లా అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని ఆకాంక్షించారు.

మెట్రో ఈవినింగ్
జిల్లాలు
ములుగు, జయశంకర్, జనగామ, మహబూబాబాద్
9
ఉమ్మడి వరంగల్
హైదరాబాద్ ఆదివారం నవంబర్ 16 2025

# చెరువుల ప్రాముఖ్యతను గుర్తించండి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ



హనుమకొండ జిల్లా బ్యూరో చీఫ్ మెట్రో ఈవినింగ్ న్యూస్ నవంబర్ (15 )హనుమకొండ జిల్లాలోని చెరువులు, కుంటల ప్రాముఖ్యతను గుర్తించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సాగునీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఫారెస్ట్ అధికారి లావణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో తడి నేలలు (వెట్ ల్యాండ్స్ )ను గుర్తించి వాటి పరిరక్షణకు త్వరగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం కోసం బుధవారం నాటికి నివేదికను సాగునీటిపారుదల అధికారులు అందజేయాలన్నారు. జియో శాటిలైట్ ఇమేజెస్ ద్వారా జిల్లాలో 267 చెరువులు, కుంటలు గుర్తించబడ్డాయని అన్నారు. జాబితాలో ఉన్న మేరకు 267 చెరువులు, కుంటలను స్థానిక పంచాయతీ కార్యదర్శితో పాటు సాగునీటిపారుదల శాఖ అధికారులు సందర్శించి వివరాల నివేదికను సమర్పించాలన్నారు. ప్రాధాన్యత క్రమంలో వంద ఎకరాల విస్తీర్ణం కలిగిన జిల్లాలోని 11 చెరువులను సాగునీటి పారుదల శాఖ డీఈ లు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత ఫార్మట్ లో సమగ్ర వివరాలను అందజేయాలన్నారు. చెరువులు, కుంటలు ఉన్న భూములు ఎలాంటివి, నీటి సామర్థ్యం ఎంత, అక్కడి ప్రత్యేకతలు, తదితర అంశాలను తెలియజేస్తూ నివేదికను అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి లావణ్య సర్వే కు సంబంధించిన అంశాల గురించి అధికారులకు వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, సాగునీటిపారుదల డిఈ రామ్మోహన్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గుంతలతో నిండిన రోడ్లను త్వరగా పూర్తి చేయాలి

**బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.ఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన మరియు మహా ధర్నా**

మెట్రో న్యూస్ నర్సంపేట ప్రతినిధి నవంబర్ 15 శనివారం నర్సంపేట నియోజకవర్గం, నర్సంపేట పట్టణం ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మాదన్నపేట రోడ్డు నుండి అనేక గ్రామీణ, రహదారులు పాడైపోయి, గుంతలు ఏర్పడి, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని నిరసన ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. అధికారులు వెంటనే స్పందించి రోడ్ల మరమ్మతులు చేపట్టి నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.

ప్రధాన సమస్యలు:గుంతలమయం: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లపై కంకర తేలి, గుంతలు ఏర్పడ్డాయి.ప్రమాదాలు: గుంతలతో ఉన్న రోడ్లపై తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి, ప్రయాణ ఇబ్బందులు: రోడ్డు బురదమయంగా మారడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.నిధులున్నా పనులు లేవు: రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరై పనులు ముందుకు సాగడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అమృత్



పథకం కింద 32 కోట్లు నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి వచ్చిన నిధులు మరియు రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్లు కేటాయించి క్లీన్ సిటీగా ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తే 52 కోట్ల అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు వారం పది రోజుల్లో మీరు ఈ రోడ్డును తాత్కాలిక మరమ్మత్ చేయని యెడల బిజెపి ఆధ్వర్యంలో మా సొంత డబ్బులతో తాత్కాలిక మరమ్మతు చేపట్టడం జరుగుతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కు సవాల్ విసరడం జరిగింది.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,నర్సంపేట మండల అధ్యక్షులు తమునుల అంబేద్కర్,జిల్లా కౌన్సిల్ మెంబర్స్ ,ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు,పట్టణ మరియు రూరల్ ప్రధాన కార్యదర్శులు,వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు

# వయోవృద్ధులను గౌరవిద్దాం :జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





మెట్రో ఈవినింగ్ వరంగల్ ప్రతినిధి...వరంగల్: 15 నవంబర్ 2025వయోవృద్ధులను గౌరవిద్దాం - వారి అనుభవాల్ని స్వీకరిద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వరకు వయోవృద్ధుల వాకతాన్ (ర్యాలీ) నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా పాల్గొని, జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఈనెల 12 నుండి 19వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రాచీన కాలం నుండి భారత దేశ సంస్కృతిలో వయోవృద్ధులను గౌరవించడం మన సంస్కృతి అని,వారి పట్ల ప్రతి ఒక్కరూ మర్యాదగా ఉండేవారని తెలిపారు.



ప్రస్తుత సమాజంలో కూడా అలాగే వయోవృద్ధులను గౌరవించి వారిపట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. సమాజంలో వయోవృద్ధుల ప్రాముఖ్యత చాలా గొప్పదని, వారు దిశా నిర్దేశకులని తెలిపారు. అలాగే ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మన కుటుంబంలో ఉన్న వయోవృద్ధులను అనగా గ్రాండ్ పేరెంట్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారితో మర్యాదగా ఉండాలని, వారి అనుభవం పిల్లలకు చాలా స్ఫూర్తినిస్తుందని అన్నారు. ప్రస్తుతము వయోవృద్ధుల సమస్యలు మరియు పిల్లలు కొడుకులు కోడళ్ళు సరిగ్గా చూసుకోవట్లేదని, వారిని ఇబ్బందులకు గురి చేస్తూ కొట్టడం తిట్టడం ఆస్తులు లాక్కోవడం ఇలాంటి సమస్యలు మా దృష్టికి చాలా వస్తున్నాయని. వారి పట్ల ప్రత్యేక దృష్టి పెట్టామని, తల్లిదండ్రుల పోషణ మరియు సంక్షేమ చట్టం ప్రకారం బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటూ వారికి భరోసా కల్పిస్తున్నామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు తెలిపారు.

జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి.రాజమణి మాట్లాడుతూ, వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామని, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కొడుకులు కోడళ్ళు, కూతుళ్లకి కౌన్సెలింగ్ నిర్వహిస్తూ వారి బాధ్యతల్ని గుర్తింప చేస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లా మొత్తంగా వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టము మరియు టోల్ ఫ్రీ నెంబర్ 14567 గురించి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి రాజమణి గారు, డి ఎం %ల% హెచ్ ఓ సాంబశివరావు గారు, డీఈవో రంగయ్య నాయుడు, సి డి పి ఓ లు విద్య మధురిమ, డెబోరా సూపర్వైజర్లు, డిసిపిఓ ఉమా , సఖి అడ్మిన్ శ్రీలత జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది %ళీ-ా% , జిల్లా వయోవృద్ధుల కమిటీ మెంబర్స్ మల్లారెడ్డి, రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపల్ వీర ఉపేందర్ గారు, టీచర్స్, సిబ్బంది మరియు దాదాపు 150 మంది విద్యార్థులు, జిల్లాలోని పలు ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు, వయోవృద్ధుల అసోసియేషన్ మెంబర్స్, వయోవృద్ధులు మొత్తం 250 మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

**ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బసవేణి శ్రీనివాస్ కుటుంబమును మంత్రి పొన్నం ఆదుకోవాలి నియోజకవర్గ బి ఎస్ పి పార్టీ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్**



భీమదేవరపల్లి నవంబర్ 15, (మెట్రో న్యూస్): హుస్నాబాద్ జిల్లాభీమదేవరపల్లి మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన బసవేణి శ్రీనివాస్ ఇటీవల టిప్పర్ వాహనం ఢీకొట్టడం వల్ల మంగళపల్లి స్టేజి వద్ద మరణించడం జరిగింది. పేద కుటుంబానికి చెందిన ఆయన మరణంతో వారి కుటుంబం వీధిన పడింది. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వఇంజనీరింగ్ కాలేజ్ నిర్మాణంలో భాగంగా బైరాన్ చెరువు వద్ద ఉన్న గుట్ట మట్టి తవ్వకంలో భాగంగా అట్టి మట్టిని నేషనల్ హైవే ప్రభుత్వ పనికి సదర్ కాంట్రాక్టర్ తీసుకువెళ్లే క్రమంలో ఇట్టి ప్రమాదం జరిగింది. ఇట్టి ప్రమాదంకు సంబంధించి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, నేషనల్ హైవే కాంట్రాక్టర్ పూర్తి బాధ్యత వహించి వారి కుటుంబంలో అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం, 50 లక్షల రూపాయలు తక్షణ పరిహారం కింద ఇవ్వాలని బి.ఎస్.పి పార్టీ పక్షాన కోరడం జరుగుతుంది. మృతుని కుటుంబానికి న్యాయం చేయకపోతే బి.ఎస్.పి పార్టీ పక్షాన న్యాయం జరిగే వరకు కొట్లాడుతామని హెచ్చరించడం జరుగుతుంది. టిప్పర్ వాహనాల డ్రైవర్ల నిర్లక్ష్య ము, నిద్ర లేకుండా ఎక్కువగా కాంట్రాక్టర్ పని చేయించడం వల్లే ఈ ప్రమాదాలకు కారణంగా తెలుస్తుంది ప్రతి కుటుంబానికి తొందరగా న్యాయం జరిగే విధంగా మంత్రి పొన్నం ప్రభాకర్ చర్య తీసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, సీని యరు నాయకులు హనుమంతు, మృతుని కుటుంబ సభ్యులు ఉన్నారు.

**వరంగల్ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్ తారిఖ్ అన్సారిని శనివారం జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా , డీసీపీ అంకిత్ కుమార్ కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.**







మెట్రో ఈవినింగ్ వరంగల్ ప్రతినిధి...ఈ సందర్భంగా జిల్లాలో మైనారిటీల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల పురోగతి, ప్రయోజనాలు, అలాగే భవిష్యత్ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. మైనారిటీ విద్య, ఉపాధి సదుపాయాలు, నిధుల వినియోగం, పారదర్శక అమలు వంటి అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు.జిల్లాలో అమలవుతున్న పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్స్ , సి.ఎం. ఓవర్ సీస్ పథకాలు తీరు, మైనారిటీ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూట్ లలో అమలు అవుతున్న కామన్ మెనూ డైట్ , ఇతర వసతులు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కుట్టు మిషన్ల లబ్ధిదారుల ఎంపిక, గ్రాండ్ ఎయిడ్ కింద అభివృద్ధి పనులు అభివృద్ధి పనులను సమగ్రవంతంగా అమలు చేయడంపై కలెక్టర్ డా., సత్య శారదను ఆయన అభి%శ%దించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మైనారిటీ సంక్షేమ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడంలో కీలకంగా నిలుస్తుందని కమిషన్ ఛైర్మన్ తెలిపారు. మైనారిటీల అభివృద్ధికి వారి హక్కుల పరిరక్షణ, తన శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశములో తెలంగాణా మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా పాలన ప్రభుత్వంలో విద్యకు ప్రాముఖ్యత.. ఎమ్మెల్యే జీఎంఆర్**

మెట్రో న్యూస్ దేవరకద్ర కౌకుంట్ల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కూల్ షూస్ , టై, బెల్ట్ లు పంపిణీ చేసి, అనంతరం పాఠశాలలో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు, అనంతరం ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖ ను గాలికి వదిలేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దనే ఉంచుకుని, విద్యపై అధిక దృష్టిని కేంద్రీకరించి, విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నారని తెలిపారు.గత ఎన్నికల్లో నేను ఇచ్చినహామీమేరకునియోజకవర్గంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, పలు పాఠశాలలను సందర్శించి మౌలిక వసతుల ఏర్పాటుతోపాటు కాలినడకన వెళ్లే విద్యార్థులకు సైకిళ్లు ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా 6 నుండి 10 వరకు తరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ షూస్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు, విద్యాపరంగా ఎలాంటి సహకారానైన అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానని జీఎంఆర్ తెలియజేశారు.